

సంవత్సరాదిసంచి
30-3-60
25న.పై.



జా ల రి

ఫొటో: సోమయాజులు.

మా హృదయపూర్వక ఉగాది అభినందనలు

అందమైన వెంట్రుకలు పొందుటకై పోషణకు తోడు, సరియైన కేశతైలము కూడా వాడుట అవసరము.

అందమైన వెంట్రుకలు నిగనిగలాడుచుండగా కాంతివంతమైన ముఖమునకు మరింత శోభ నిచ్చును.

ఒత్తుగా వెంట్రుకలను పెంచుటకు 'కేశవర్ధని' శ్రేష్ఠమైనది. గడచిన 20 యేండ్లుగా ఇది పేరు ప్రఖ్యాతులు పొందియున్నది. నేటికి, దినదినము ప్రజాదరణతో వృద్ధిపొందుచున్నది.

ఈ ఉగాది శుభసమయమున మీరు కేశవర్ధని వాడుటకు ప్రారంభించండి. మీరు ఒక చక్కనిపని చేసినవారై, నిండు తృప్తి తప్పక పొందగలరు.





కేశవర్ధని

కేశవర్ధని ప్రాడక్ట్స్
క్రాస్‌కట్ రోడ్, కోయంబత్తూరు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 29

30-3-60
బుధవారం

శార్వరి చైత్ర శుద్ధ తదియ

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ఉత్తరాలు

జూదంలో మీ తెలివి

ఆంధ్ర సచిత్ర వార పత్రిక అందుకోగానే అట్ట మీదనే గల "జూదంలో మీ తెలివి తేటలు" అనే శీర్షిక నన్ను ఆకర్షించినది. వెంటనే ఆ వ్యాసం పూర్తిగా చదివి, నాకు వచ్చిన సమాధానములకు మార్కులు చూసుకుని వేసి చూడగా 180 మార్కులు వచ్చినవి. మీరు అన్నట్లు రూలెంటి జూదములకు పోకని ప్రమాణం చేస్తున్నాను.

ఈ ప్రశ్నావళి మావంటి వారికి ఎంతో ఉపకరించినది. కొంత జూదాన్ని మాన్పించి కొంత సద భ్యాసము అలవరచుటలో సందేహం లేదు. దీనిని వ్రాసినవారికి ధన్యవాదములు.

పి. ఎస్. మల్లికార్జునయ్యా,
పొన్నూరు.

* *

నాకు సరిగ్గా 180 మార్కులు వచ్చినవి. కాని 12 వ దానికి మాత్రం నేను మార్కులు వేసుకో లేదు. అందులోని దేనియు కూడ నాకు సరిపోలేదు. అట్లా మార్కులు వేసి కొన్నా కూడ 150 కి దాటవు కదా! కాబట్టి నేను '90-150' వర్గానికి చెందుతానన్న మాట. చాల సంతోషం.

ఆనందసాగర్,
కె. రామభద్రపురం.

* *

నా స్కోరు 180 మార్కులు వచ్చాయి. "మీ మనస్సు తెండాలాంటిది" అన్న వాక్యం నా విషయంలో ముమ్మాటికి నిజం. ఈ శీర్షిక చూస్తూంటే నాకెంతో వేడుకగా ఉంది అంటే నమ్మండి. ఆ మనస్తత్వ వేత్త ఎవరో తెలిసికోవాలని చాల కుతూహలపడు తున్నాను. వారికి నా అభినందనములు ఈ శీర్షిక ద్వారా అందజేస్తున్నాను.

టి. సుబ్రహ్మణ్యం,
వర్ణాపురం.

తెలుగు వెలుగులు

ఎన్నాళ్ళ నుంచో యెదురు చూస్తున్న శ్రీ నాగయ్యగారిని గురించిన 'తెలుగు వెలుగులు' శీర్షిక లోని వ్యాసం కొంచెం ఆలస్యంగానే అయినా యిప్పుడు వచ్చింది. నిజం చెప్పాలంటే శ్రీ నాగయ్య గారిని గురించి యింకా ముందుగానే రాసి ఉండాల్సింది. ఏమైతేనేం. వారిని గురించి రాసిన మాటలు చాలా చక్కగా ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న చాలా కొద్దిమంది గొప్ప నటులలో లెక్కించదగిన వారు శ్రీ నాగయ్యగారు. ఆయన తమ పాత్రలద్వారా ఆంధ్రులు అందరి హృదయాలలోనూ ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్నారు. పత్రిక సంపాదకులకు ధన్య

(63-వ పేజీ చూడండి)

రాజధాని కబుర్లు — ప్రవీణ్

"ఆయుర్వైద్యార్థుల" అగచాట్లు

స్త్రీకి సర్వోపగతుండు. ఇందుగలడందు లేడని సందేహము వలదు ఎందెందు వెదకి చూచిన అందందే గలడు. వినావు తయ్యా, దానవాగ్రణీ!— అన్నాడు కుర్రాడు ప్రహ్లాదుడు. అంతే, వింటేనా హిరణ్యకశిపుడు? భక్తుడి మాటలు నిజమని నిరూపించడానికి స్తంభాన్ని పీపు చిట్లగొట్టి, బయటకు రావల్సివచ్చింది భగవంతుడు.

ఇరవయ్యో శతాబ్దంలో సైతం పెరుగుతున్న ఓ అరక్షిత అక్కగ సాగుతూ, అరగుమీద నీ బిడ్డ ... మేనత్త కొడుకును పిలిచి గాలిలోకి ఎగరవేస్తాడు. గిర. కేల మీద పడి ... సిద్ధమే అనజారుడు! గాలిలోకి ఎగిరి నిలబడాలి కాని, క్రింద పడాలని ఆజ్ఞాపించాడు సాగుతూ. అది సాధ్యం కాదని. సాగుతూ బాధపడుతున్నాడు. 'బాబ కొట్టాడు చూడు అన్నాడు పరుగెత్తుకొచ్చిన ... ' 'ఉంటపిల్లాణ్ణి కొడావు ట్రాక్ష, అంటూ బాబ పీపు చిట్లగొట్టాడు తాతయ్య.

ఇది నిజంగా జరిగింది. నిరాకారుడు నిర్వికారుడు, నిర్గుణుడు అయిన భగవంతుడు ఒకటో రకం నిర్వాహకుడు కూడా. భగవంతుడికి శతాబ్దాలతో నిమిత్తం లేదు. కాని- భగవంతుడి మాత్రమే ఇవ్వగలిగిన వరాన్ని సాగుతున్నట్లు, ఆయుర్వేద విద్యార్థుల్ని చెయ్యమంటే వాళ్ళు మాత్రం ఏ మహిమ పెట్టుకు చెయ్యగలరు? వాళ్ళకి ఉన్న శరీరం ఒక్కటేగదా?

ఇక్కడా అక్కడా ఉండాలట!

హైదరాబాదులోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల విద్యార్థులు ఈ వాక్యాలు రాసేపగటికి పది రోజులుగా జాలుగా సమ్మె చేస్తున్నారు. పరీక్షలకు హాజరుకామని అధికారులకు తెలిపారు. రేపో ఎల్లుండో ఒక విద్యార్థి ఆమరణ నిరాహార దీక్షకి పూనుకుంటున్నాడు.

విద్యార్థులు సమ్మెలకు దిగడం, ఆందోళనలు ప్రారంభించడం ప్రోత్సహించదగిన విషయం కాదు. విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవడం పోతుంటే ఒక సమస్యగా తయారైంది. ఇట్టి పరిస్థితుల్లో, సమ్మెలకు బెదరి విద్యార్థులకు లొంగిపోవడంలో విజ్ఞత లేదు. కాని - విద్యనార్జించి వచ్చేవారికి కనీసపు సౌకర్యాలను కల్పించే బాధ్యత అధికారులది. ఆ బాధ్యతని నిర్వహించకుండా విద్యార్థులను విమర్శిస్తే, ఆడలేనమ్మ మద్దెల ఓడన్న సామెత గుర్తొస్తుంది.

ఆయుర్వేద విద్యార్థులకు శిక్షణ గరిపేప్పుడు అల్లోపతీ విధానాను గూర్చి కూడా చెప్పాలా? లేక - కేవలం ఆయుర్వేదాన్నే కల్తీ లేకుండా బోధించాలా?— అన్నది ఒక సమస్య. అల్లోపతీవారు ఆయుర్వేదాన్ని దగ్గరకు రానివ్వరు. అంటు



"ఉగాది పండుగకి - క్రొత్త ఉడుపులు!"

—చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ

రాజధాని కబుర్లు


ఆయుర్వేద వైద్యులు కలగలుపు పనికి రాదంటారు. ఇంతో అంతో కొంత అంతా తెలిసినవారు - ఇదో డ్రాము అదో ఔన్సు కలిపి రంగరించి ఇవ్వడమే మేలంటారు!

సమస్యను పరిష్కరించ వలసింది ప్రవీణులు - ఈ 'ప్రవీణులు' కాదు. ఎవరి సాయం తీసుకున్నా ప్రవీణులు, అది స్పష్టంగా ఉండాలి. విద్యార్థుల భవిష్యత్తును, వారిని మాత్రకై భవిష్యత్తులో సమీపించే 'యాత్రికుల' భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలి. గురుకులాల స్థాపన విషయంలో ఆయుర్వేదిక బోర్డు సమావేశంలో జరిగిన చర్చల వివరాలు ఒకసారి నేను పరిశీలించడం జరిగింది. తమ మనసేదో తామే నిర్ణయించుకోలేని అధికారుల చేతుల్లో విద్యార్థుల నుంచడం భావ్యం కాదు. వైద్య, ప్రజారోగ్య శాఖల మంత్రి ఒకసారి బోర్డు సమావేశాల నివేదిక తెప్పించి చదవడం మంచిది.

ఆయుర్వేద కళాశాల ఏవిధంగా నడుస్తూందో ఒకసారి పరిశీలించండి. అల్లోపతీ మందుల్ని కొన్నింటిని వాడమని విద్యార్థులకు అధ్యాపకులు బోధిస్తున్నారట. ఆ మందులేవో - ఆ మందుల్లో ఏముంటాయో తెలిపే 'మెటీరియా మెడికా' వంటివి బోధనా ప్రణాళికలో లేవు. దంతవైద్యానికి సంబంధించిన పాఠాలు చెప్పే అధ్యాపకుడు సంవత్సరంలో దాదాపు నలభై 'క్లాసులు' తీసుకోవాలి. మార్చి నెల మధ్యకు ఆయనకు మూడు క్లాసులు తీసుకోడానికి తీరిక కలిగింది. రెండు వందల మంది విద్యార్థులు స్వయంగా చేయవలసిన శవపరీక్షకు ఏడు మృతకళేబరాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. పరిశోధనకి ఉన్న మైక్రోస్కోపులు నాలుగు: అందులో పనిచేసేవి రెండు. ఇవి విద్యార్థుల ఆరోపణలలో అప్రధానమైన రెండు ఆరోపణలు.

మరో ఆరోపణ గమనించండి:

కళాశాలలో తుది సంవత్సరం విద్యార్థులను నాలుగు భాగాలుగా విభజిస్తారు. ప్రతి మాసం ఒక దళం కల్లకుంటలో ఉన్న ఐసొలేషన్ ఆసుపత్రిలో సరిగా పదకొండు గంటల వరకు ఉండాలి. సరిగా పదకొండు గంటలకే చార్మినార్ దగ్గరున్న కళాశాలలో తరగతులకు హాజరు కావాలి. మరో దళం జాంబాగిలో ఉన్న ఆసుపత్రిలో పన్నెండు గంటల వరకు ఉండాలి. పన్నెండు గంటలకే కళాశాలలో హాజరు కావాలి.



శార్వరి సంవత్సర పంచాంగశ్రవణం

ఈ విద్యార్థులెవరు? కాలికి పసరు రాసుకుని మాయమై తిరిగి కావలసినచోట ప్రత్యక్షమయ్యే ప్రవరాఖ్యులు కారే! అల్లాదీన్ దీపాలు వారికి లేవే! రెక్కల గుర్రాలు వారికి అలవు కావే! కళాశాలకు బస్సంటూ [illegible]? ఇది కళాశాలయేనా? వారు వైద్యార్థులేనా?

ప్రభుత్వం డిసెంబరు 24 న ఒక కమిటీ నియమించింది అది ఇంతవరకూ సమావేశం కాలేదట.

కారె [పిపిజి] రాజులు! వారికి అధికారముల్ కలుగవే! అవి ఏవీ! ఉపయోగింపన్ జాలరే!

పక్షరహిత ప్రజాస్వామ్యం

'గో' అంటూ ముందుకు పోవడమే కాని 'రా' అంటే వెనక్కిరాని దీక్షాపరతంత్రుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు. 'రాజీ' అనేది తన డిక్షనరీలో లేకుండా చేసుకున్న వ్యక్తి గోరాజీ.

గోరాజీ క్రిందటివారం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రవేశించబోయే ముందే ప్రకటించారు. రక్షకభటశాఖ ముందే ఆయనను నిర్బంధంలోకి తీసుకొని ఆనాటి సాయంత్రం విడుదల చేసింది.


శ్రీ గోపరాజు పక్షరహిత ప్రజాస్వామ్యాన్ని ప్రచారంలోనికి తీసుకొనివచ్చే యత్నంలో, అనుచరులు వెంటరాగా, జనవరి 26 వ తేదీన విజయవాడనుంచి హైదరాబాదు బయలుదేరారు కాలినడకన. పదకొండు రాజకీయపక్షాల జెండాలు మూటగా కట్టి, జెండాలేని జెండా కర్ర చేత్తో పట్టుకొని నడిచారు. ఫిబ్రవరి చివరివారంలో హైదరాబాదు చేరారు. మార్చి ఎనిమిదవ తేదీన శాసనసభలో ప్రవేశిస్తామని సభ్యులకు రాజకీయ పక్షాలను రద్దుచేయవలసిన ఆవశ్యకతను గూర్చి చెప్పబోతామని ముందే సభాపతికి రాజకీయవర్గాల నాయకులకు లేఖలు వ్రాశారు.

ఎనిమిదవ తేదీ ఉదయం బషీర్ బాగ్ వద్ద నిర్బంధంలోకి తీసుకోబడి సాయంత్రానికి విడుదల చేయబడ్డారు.

సర్వోదయ నాయకులు శ్రీ గోరా ముందే వినోబాభావేకి, జైప్రకాశ్ నారాయణ్‌కి ఈ ఉద్యమాన్ని గూర్చి లేఖలు వ్రాశారట. వారూ వారిన్నీ సమాధానాలు వ్రాశారట.

గోరాజీ ఆదర్శాలతో ఏకీభవించే వారికి కూడా, వారి పద్ధతులను అంగీకరించడం కష్టమౌతూంది. సర్వమానవ సమానత్వం ఆదర్శప్రాయమైన సిద్ధాంతమని సర్వత్రా అంగీకారయోగ్యం. వ్యక్తులందరూ సమానులే. అందరి అభిప్రాయాలకు విలువ ఉండాలి. కాని - అభిప్రాయ వైవిధ్యం ఉండాలిగదా? వ్యక్తులు వ్యక్తులుగా మెలగాలిగదా? జాతి విభేదాలు తగవని

(54 వ పేజీ చూడండి)



న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

న్యాయచట్టం త్రాసులో నానావతి కేసు

దేశ్‌ముఖ్ జీతం రగడ — ఆలీఖాన్ సమస్య రభస

...న్య నానావతి కేసు దేశమంతటా సంచలనం కలిగించింది. జూరీ తీర్పుకు వ్యతిరేకంగా బొంబాయి హైకోర్టు నానావతికి యావజ్జీవ శిక్ష విధించింది. అంతటితో రంగం న్యూఢిల్లీకి మారింది. నావికాదళాధ్యక్షుని విన్నపం మన్నించి ప్రధానమంత్రి, నానావతిని నావికాదళ నిర్బంధంలోనే ఉంచవలసిందని బొంబాయి ప్రభుత్వానికి సలహా ఇచ్చారు.

ఈ సంఘటన పార్లమెంటులోనూ, పార్లమెంటు బయటా ఒక చిన్న దుమారం లేవదీసింది.

హైకోర్టు తీర్పును నిలుపుచేస్తూ బొంబాయి గవర్నరు చేసిన నిర్ణయాన్ని చాలా ఢిల్లీ పేపర్లు విమర్శించాయి. బొంబాయి ప్రభుత్వానికి "సలహా" ఇవ్వవలసిన అగత్యం ప్రధాన మంత్రికి లేదని ఆ పత్రికలన్నీ వ్రాశాయి.

టైమ్స్ ఆఫ్ ఇండియా బొంబాయి గవర్నరు డిక్రీని తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వపు అధికారానికి ఇది ఆశ్చర్యకరమైన ఉదాహరణ అని, ఇలాంటిది బ్రిటన్‌లో గాని అమెరికాలో గాని జరగలేదని, ఈ చర్య మొత్తం న్యాయ నిర్వహణా విధానాన్నే అవమానిస్తోందని, అందరికీ సమానంగా వర్తించవలసిన న్యాయచట్టాన్ని త్రోసిరాజని, రక్షణ దళాలను ప్రత్యేక సౌకర్యాలున్న వేరే తరగతిగా, బుజ్జగించి లాలించవలసిన వర్గంగా చూస్తోందని ఆ పత్రిక వ్రాసింది

"గవర్నరు చర్య ఈ కాలంలో ప్రజాస్వామ్యము న్యాయచట్టము నిరర్థకం చేయటానికి వీలులేని సవాలుగా తయారైంది. అది కాదంటే, అధికారంలో ఉన్నవాళ్లు తమ అవసరాలకనుబట్టి న్యాయచట్టాన్ని ఉల్లంఘించటానికి వీలిచ్చే పరిస్థితులు ఏర్పడతాయి," అని కూడా ఆ పత్రిక వ్రాసింది.

స్టేట్స్‌మన్ ఇలా వ్రాసింది: "గడిచిన సోమవారం పార్లమెంటులో వెల్లడించిన ప్రకారం-తీసుకోబడిన ఈ చర్యను గమనిస్తే ఆందోళన కలగక మానదు... న్యాయాధిపతులు చర్చచేసి వెల్లడించిన తీర్పును, ఆ విషయం ఇంకా 'సబ్ జుడిస్'గా ఉండగానే, నిందితుడైన వాని ఉద్యోగానికి భంగకరంగా ఉందనే నెపంమీద ప్రభుత్వ యంత్రాంగం ద్వారా సలహా ఇచ్చి నిలుపు చేయించడం సమంజసమైతే, అలాంటి సలహా పార్లమెంటునుంచి శిక్ష తప్పించుకోడానికి పనికొచ్చే శాశ్వత మార్గంగా కూడా తయారు కావచ్చు."

హిందుస్థాన్ టైమ్స్: అప్పీలు చేయటానికి అనుమతి కోరుతూ పెట్టిన దరఖాస్తు సంగతి తేలేవరకు మాత్రమే తాత్కాలికంగా నిలుపు చేయవలెనని తాను సూచన చేశానని ప్రధానమంత్రి చెప్పినమాట సమర్థనీయంగా లేదు.... న్యాయ చట్టాన్ని ఏదో విధంగా ప్రక్కకు నెట్టివేయాలని ప్రభుత్వం చూపిన తొందర మరీ ఆందోళనకరంగా ఉంది."

హిందూస్తాన్ స్టాండర్డు: ఈ చర్యను తను సమర్థించుకుంటూ ప్రభుత్వం చేసిన ప్రకటన చూస్తే, సుప్రీంకోర్టు నానావతిని ఎలాగూ విడిచిపెడుతుందనే ధోరణిలో ప్రవర్తించినట్లు అనుమానం కలుగుతోంది. ఈ ధోరణిలో ప్రవర్తించింది ప్రభుత్వం కాక మరొకరైతే, వెంటనే కోర్టుధిక్కార నేరంగా పరిగణింపబడేది."



రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.

న్యూఢిల్లీ లేఖ

భారత రాజ్యాంగం మీద భారత ప్రధాని సంతకం చేసిన చరిత్రాత్మక దృశ్యం నాకింకా బాగా గుర్తున్నది. రాజ్యాంగాన్ని ఎల్ల వేళలా గౌరవిస్తానని అప్పుడాయన ప్రకటించారు. రాజ్యాంగంలోని ప్రధానసూత్రం భారత పౌరులందరూ చట్టం దృష్టిలో సమానులే ననేది. ఇప్పుడు కమ్యూనల్‌గా నాగాజాతికి ఒక ప్రత్యేక ప్రాధాన్యం కలిగించారు. ఇది భారత ప్రధాని హయాంమీద జరగటం మరీ శోచనీయంగా ఉంది.

* * *

శ్రీ దేశ్‌ముఖ్ జీతం

మాజీ ఆర్థిక మంత్రి, విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ ముఖంమీద దుమ్ము చల్లాలని వారణాసి ఆసామీ శ్రీ రఘునాథ్ సింగ్ ప్రయత్నిస్తున్నారు. శ్రీ దేశ్‌ముఖ్ సివిల్ ఉద్యోగి అయినా నెలకు మూడువేల రూ.ల పూర్తి జీతము, పింఛను తీసుకుంటున్నారని శ్రీ రఘునాథ్ సింగ్ వాదన. సాధారణంగా రిటైరయిన ఒక అధికారి మళ్ళీ ఉద్యోగంలోకి వచ్చినప్పుడు జీతం మాత్రమే తీసుకుంటాడు గాని, పింఛను తీసుకోడు.

ఈ విషయంమీద ఒక బొంబాయి-ఢిల్లీ పత్రికలో ఆర్. ఎస్. జి. అనే పేరుతో ఒకరు రెండు వ్యాసాలు వ్రాశారు.

నేను వాకబుచేసి తెలిసినదాన్నిబట్టి అసలుసంగతి ఇది: విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు చట్టప్రకారం నెలకు మూడువేల రూ.ల జీతం తీసుకోవచ్చు. ఈ పదవిని స్వీకరిస్తూ శ్రీ దేశ్‌ముఖ్ తాను పూర్తిజీతం తీసుకోననీ, జీతం బదులు నెలకొక రూపాయి మాత్రం తీసుకుంటాననీ అన్నారు. ఈ విధంగా ఆయన మూడేళ్ళపాటు చేశారు. అంటే ఏడాదికి 36 వేల చొప్పున మూడేళ్ళకు రూ. 1,08 000 దాని పైచిల్లర (మైనస్ రూ. 36) ఆయన తీసుకోకుండా వదిలేశారన్నమాట. చట్టప్రకారం, విద్యాశాఖ ప్రతి ఆర్థిక సంవత్సర ఆరంభంలోను – నెలకొకరూపాయి జీతం తీసుకుంటున్న వ్యక్తిని "వచ్చే ఏడుకూడా మీరింతే తీసుకుంటారా?" అని అడగాలి. క్రిందటేడు శ్రీ దేశ్‌ముఖ్ తాను పూర్తి జీతం, పింఛనుకూడా తీసుకుంటానని చెప్పారు. ఈ సంగతి ఆర్థికశాఖకు తెలియజేయబడింది. ఆ శాఖ ఆమోదించిన తరువాతనే శ్రీ దేశ్‌ముఖ్‌కు పూర్తి జీతమూ, పింఛనుకూడా ఇవ్వటం జరిగింది. శ్రీ రఘు

(16-వ పేజీ చూడండి)

శార్వరీ సుందరీ!

★ సురభి నరసింహము

స్వాగతమ్మిదె నీకు శార్వరీ సుందరీ!
వానంత సుమకాంతి హసిత బహువల్లరీ!

అరువదేడులనాడు పరికించి మా భూమి
అరుదెంచితివి నేడు వరలగా నవకాంతి
చైత్రలక్ష్మియు నీదు చైత్రయాత్రకుగీతి
కొమ్మ కొమ్మలమీద కోకిలల(బాడించె ॥స్వా॥

క్రొంజివురు పుంజాల రంజిల్లగా బ్రకృతి
క్రొంగ్రొత్త రాగాల రంగార పికగీతి!
మెల్లమెల్లగ వీవ మలయమారుతవీచి
శృంగార భంగిమల పొంగార సుమరోచి ॥స్వా॥

వేపపూవులచేదు, తీపి, మామిడి(గూడి
నవరుచుల కలిగింప నవరాగ మొలికింప
ఉత్సాహమున జనము ఉత్సవమ్ములతోడ
శ్రీరామలీలలను సంకీర్తనము సేయ ॥స్వా॥

పంచాంగ వివరమ్ము ప్రవచింప బుధవరులు
మంచి "శార్వరి" యంచు మురియంగ కర్షకులు
మించువేడ్కలతోడ ముదమంద నెల్లరును
సర్వసౌఖ్యమ్ములను సమకూర్చ సంప్రీతి ॥స్వా॥

అదనులో వర్షాలు పదునుగా కురియంగ
ఏఱులెల్లను నిండి పైరులన్నియు పండ
కొఱతలెల్లనుదీరి కూడంగ బహుసిరులు
పౌరులందఱు క్రొత్త సౌరులను విహరింప ॥స్వా॥

జగతి వెలసె నుగాది జిగిని మురిసె వనాళి!
కాలవాహినిలోన నలవోక నలరారి
హర్షదాయినివగుచు వర్షింప పలుసిరుల
ప్రీతితో నడయాడ ప్రణయరాగపథాల ॥స్వా॥



గులాబీ ముళ్లు



అమ్మాయీ, అబ్బాయీ మౌనం వహించారు. ఏ డిగ్రీలకు ఎంతెంత ఇస్తున్నారో కట్నాల ప్రణాళిక బూజు దులిపాడు అబ్బాయి తండ్రి "పైగా మా వాడు మూడేళ్ళనుండి రెండొందలు తెచ్చే ఉద్యోగి. రెండో మాట లేదు. కనీసం ఐదువేలు. అదైనా పిల్లవాడి ఖర్చులు. కానీ తగ్గేది లేదు."

ఐదువేల రూపాయల, కల్లు ముసుగుల తవాణాలమధ్య పెళ్ళి జరిగిపోయింది.

నూతన సంసారం ప్రారంభమైంది. రాజమండ్రికి బదిలీఅయింది—ఆనందం ఉద్యోగం.

* * *

సాయంవేళ భర్త ఆగమనానికై ఉత్సాహంతో ఎదురుచూచే కమల—పండిన దొండపండు మొహంతో _కంకణాల ముని సిలావక్పి—కుర్చీలో వాలిపోయిన భర్త రూపుమాసి—కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగేవి.

"అంతదూరం నడిచి వస్తున్నట్లున్నారు. అసలే వేసవి" కమల తనబాధను ఓ నాడు వ్యక్తం చేసింది.

"ఏం చేసేది కమలా! కార్లు వెళ్ళే దారి కవు. మైలున్నర దూరం తప్పుతుందా మరి"

భర్త ప్రవర్తన చూచి కమలకు మతి పోతుంది. చేస్తున్నది కొత్తసంసారం. మూడే రెండొందలు సంపాదన. డబ్బు లేదనటానికి వీల్లేదు. కట్నం సొమ్ము తండ్రితో తగవులాడి తీసుకొచ్చుకున్నారు. మరెందుకీ పేదవాని బ్రతుకు! ఎంతదర్జాగా గడపవలసింది. సంతోషం-సౌఖ్యం అన్నమాట లేదుగదా! విసుగుపడింది.

"ఎన్ని రోజులని? పోనీ ఇల్లయినా దగ్గరగా పుచ్చుకున్నారా. ఊరు చివర ఉన్నాం. ఆరోగ్యాన్ని పాగొట్టుకోవడం తప్పితే ఏముంది చెప్పండి! పోనీ ఓ సైకిలైనా కొనుక్కుంటే బాగుండిపోను."

చెవిటి ముందు శంఖంలా అయాయి ఆమె మాటలు. మళ్ళీనాడు కూడా కమల ఆ విషయాన్నే తిరిగి ప్రస్తావించింది.

కమల యింక వదిలేటు లేదని—"మరి... నాన్నకు తెలియజేయుదూ"! అని సాకు చెప్పి చూశాడు ఆనందం.

ఆనందం స్వతహా లుబ్ధుడు. డబ్బుఖర్చు పెట్టలేడు. అందుకే కొత్తగా రాజమండ్రి వచ్చినా దూరపుబంధువులు తక్కువ అద్దెకు యిస్తామంటే—ఆఫీసుకు మైలున్నర దవ్వు ఉన్నా లక్ష్యపెట్టక ఆ ఇంట్లో దిగాడు, సౌఖ్యం గురించి—సైకిలు కొనాలంటే... రెండొందల హారతి. అతనికది అయిష్టం. అందుకనే నెపం చెప్పి చూశాడు. కాని తను కొనుక్కోకపోతే—ఆమె ఏమనుకుంటుందో.. అదో భయం.

"ఇది మరీ బాగుందండీ! ఇంట్లో కొనుక్కునే పప్పూ-ఉప్పూ చెప్పాలా చెప్పా!

విడ్డూరం!" ఎలాగైనా తన సంసారాన్ని తను పొందుపరచుకోవాలనే దృఢవిశ్వాసంతో పంతం పట్టింది.

ఆనందం మరి వాదించలేదు. భార్య చెప్పిందానిలో నిజం లేకపోలేదు మరి! కాని-డబ్బు ఖర్చంటే మనసు చివుక్కుమంటుంది. తుదకు... స్వార్థం చూసుకునో-భార్యమాట తీసేయలేకనో ఔషధం సేవించిన మొహంతో సైకిలు తొక్కాడు.

"కమలా! నీ సలహా అమోఘం" అన్నాడు సైకిలు తొక్కే పదప తన ప్రాణం పోతునిపించిందని తోచగా...

"అవునండి! మీ సౌఖ్యాలు మీరూ చూసుకున్నారు." అదను దొరికిందికదా అని అంది కమల.

"అ శ్రే—"

"ఉదయం పదింటికి పోతారు. తిరిగి ఆరింటికి వస్తారు. ఆ మధ్య ఎండ మిది గంటలూ ఏం తోచదు....."

"దానికి నేనేం చేసేది! ఏ ఇంజనీరుగానో అనుకుల్సింగానివి. గుర్తుచేశా. పోనీ-కాలక్షేపానికి నీకూ ఓ ఉద్యోగం చూడమంటావా. సంపాదనలో సంపాదన" వ్యంగ్యంగా అన్నాడు ఆనందం.

"చాల్లెండి! సిగ్గులేదు. మేంకూడ తెస్తే-దోచుకుందామనే ఆశ."

"పోనీ పత్రికలో చదువుతుండు. కాలం గడుస్తుంది."

"అబ్బ! ఎంత గడసరులు. చూశారా! అప్పుడే ఎగురు పగ్గాలు వేస్తున్నారు. చూడండి... కాలక్షేపానికి...ఓ రేడియో... కొందురూ! అందుకు కొంత పోయినా మన కొకగూ కొవాలిగా! పైగా రెండొందలు సంపాదనపరునింట్లో రేడియో లేదంటే చూసినవాళ్లు నవ్వుతారు...ఏమండీ...ఏమంటారు!" మరి పెంగా నవ్వుతూ అంది కమల.

ఆనందం గుండె తకిమని ఆగినంత పనయింది.

"పండక్కి మీ నాన్న యిస్తానన్నాడుగా" ధైర్యంచేసి అన్నాడు.

"చాల్లెండి! మా నాన్న యిచ్చాడు-మనం పుచ్చుకున్నాం. ఏదో అన్నాడు. మీకూ అన్నారుగా-సెక్సస్ చేయిస్తానని. ఏదీ చేయించారా మరి. అంతే!"

ఆనందం మరి మాటాడలేదు.

వారం రోజులు వారిద్దరిమధ్యా తర్జన భర్జనలు జరిగాయి

రేడియో కొంటే సుమారు మూడొందలు ఖర్చు. తప్పేట్టులేదు. కమలపంతం నానాటికీ హెచ్చుతోంది. దానితో అతనిలో అంతర్యుద్ధం చెలరేగింది. ఇంది కొస్తా తియ్యకపోతే-విరవాత తెగువేమిటని ఓ దిగులు. కొనసుంటే మరో దిగులు. కొత్త పెండ్లాయె, చనువుకొంది. ఆ మిద్దెపైలో

తనలో భోగా పరిగణింపబడిపోతాయేమోనని. ఈ దిగుళ్లు మక్కువలేనివి ఒక్కతో ఒక్కరి చిక్కి గిలగుతూ-ఇలోచనల వేడితో యమయాతనపడుతూ-ఓ నిశ్చయానికొచ్చి-ఓ శుభసమయం చూసుకుని-తన ఖర్చుకు తిరుగులేని ధైర్యంతో (పండక్కి వెళ్ళినప్పుడు మామగారిదగ్గర వసూలు చేద్దామనే ఉద్దేశ్యం) రేడియోతోబాటు-ఫేనుకూడ కొనేశాడు ఆనందం!

కమల ఆశ్చర్యపోయింది, రేడియో కి జతగా ఫేనుచ్చిందని.

కమల ముసిముసి నవ్వుల్లో-ఆనందానికి రోజులు దొర్లుతూ పోయాయి.

పండుగదగ్గరపడింది. వారంముందే కమల పుట్టింటికి వెళ్ళింది. ఆనందం అయినఖర్చును లెక్క పెట్టాడు. గుండెపగిలిపోయింది. తండ్రితో తగవులాడి-ఆ ఖర్చంతా సొమ్ము తనే అడిగి పెట్టుకుంటానని తీసుకొచ్చి... చేసిన నిర్వాకం యిది. తండ్రికి తెలిస్తే ఏమైనా ఉందా! తను చేసిన ఖర్చుల్లో ఏ ఒక్కటి తెలిసినా ప్రాణాలు వదిలేయడూ! తనకుమాత్రం ఖర్చంటే ఎంత బాధని. కాని-కమలమాటలు తనను సమ్మోహనాస్త్రానిగాచేసి-ఖర్చు అని తను బాధపడుతూనే ఆమెకోర్కెల్ని నెరవేరుస్తున్నాడు. తద్వారా ఆమె వరహాలు వదిలినా తను సంతోషం పొందుతున్నాడు. అందులో తన కెంత ఆనందం! సంతోషం!



అట్టమీది బొమ్మ

సర్వజన మన అహ్లాది సంవత్సరాది రానే వచ్చింది. సంవత్సరాదికి నాలుగురోజులు ముందుగానే ఇందిర పుట్టింటికి వచ్చింది. ఎప్పుడూ ఆఫీసుపనిలో మునిగితేలే అల్లుడు తనూ ఉగాది ఒక సారే వస్తామనీ, తను సెలవుదొరక్క రాలేక పోయినా, ఉగాదినైనా తప్పకుండా పంపిస్తాననీ కబురు పంపాడు. "నాకుగాదులులేవు. మీ నాన్నకేం? కావలసినన్ని ధాన్యపుగాదులున్నాయి" అని రైలెక్కుతూ అతడు ఇందిరతో అన్నాడుకూడాను. అందుచేత అల్లుడికి వెంటనే ట్వీడు సూటు ఆర్డరుచేయవలసినభారం సుబ్రహ్మణ్యం గారికి తప్పింది. కాని అమ్మాయికి చీరెలు, రెండో అమ్మాయి సుగుణకి గౌను, పరికిణీ గుడ్డలు, తీయించక తప్పదుగా. ఇందిర దృష్టి నైలాన్లు నాణ్యంచేస్తోంది. సుబ్రహ్మణ్యంగారిదృష్టి ధరల్ని నాణ్యం చేసేసి. ఈ కాలపువాళ్ళు మరీ తెలుగు మీరిపోతున్నారనే ఆలోచన చుట్టూ తిరుగుతోంది. చెన్నపట్నంలో కాపరం పెట్టాక ఇందిర బాలా మారిపోయిందని పైపైకిగా ఆయన అనుమానం. నైలాన్లు దేవతలు ధరించాల్సిన వస్త్రాలని, ఇందిర లాంటివాళ్లు ధరించవలసివస్తే కనీసం ఒక తాను నెలాను ధరించాలని. బాహాటంగా ఆయన అభిప్రాయం. ఇందిర ఈ అభిప్రాయంవినగానే, ఒకసారెప్పుడో వారు "నువ్వు నా దేవతవి ఇందిరా!" అని కవిత్వంలాగ మాట్లాడబోయి మానేసిన సందర్భం గుర్తుకొచ్చి పక్కున నవ్వేసి, ఇతరులకి తనకి కొట్టొచ్చినట్టు కనబడే తన అందం ఈ చీరలో మరెంతగా వెలిగిపోతుందో అనే ఆలోచనలోపడింది. "అమ్మాయిగారికి ఈ శారీ బ్రహ్మాండంగా వుంటుంది సార్" అని సేల్స్ మన్ బ్రహ్మాండం అంటున్న మాటలు సుబ్రహ్మణ్యంగారి చెవి కెక్కడంలేదు. అయినా చీరకట్టుకునేది తనుకాదు గనక నైలాన్ చీరె ఒకటి తీయించినా కట్టుకునేది తనకుమారే గనక, వేరే, ఏ క్రేప్ సిల్కు చీరో ఆయన కొనిఇస్తారని మనం ఊహించవచ్చును.

గులాబీ ముళ్లు

సుఖం! ఎంత డబ్బువెచ్చిస్తే వస్తుంది ఆ అదృష్టం – అన్న భావం అతనిలో కలిగి అయిన ఖర్చును మరపించేట్లు చేస్తుంది.

ఆనందం ఆ ఇంటికి వెళ్లాడు.

అల్లుడ్ని చూచి సుందర్రామయ్యగారు తెగపొంగిపోయారు.

"పోనీలే అల్లుడూ! అన్నీ పొంగుపర్చుకున్నావు. సంతోషం" అన్నారు.

ఆనందం తబ్బిబ్బయిపోయి "మరి......" అంటూ నసికాడు.

"ఓహ్! అన్నట్టు చెప్పమరిచా! మొన్ననే ఫర్నిచరుకు ఆర్డరు చేశా. తయారవుతున్నాయి. మహా అయితే ఈ నెలాఖరులోపు పంపించేస్తా" అన్నారు సుందర్రామయ్య—కూతురుకేసి అదోలా చూస్తూ.

ఆనందం నిలువునా నీరైపోయి, నీరసంతో అథోలోకానికి కుంగిపోయాడు. రేడియోఫోను లబాపతు సొమ్ము గుంజుదామని గంపెడాశతో వచ్చాడు. గంపంత నిరాశ ఎదురైంది. దెబ్బతో తల తిరిగిపోయింది. 'తనకెందుకా బోడిఫర్నిచరు? ఆ వలసింది డబ్బుగాని!' ముఖం చిన్నబోయింది.

"అయినా మాకెందుకండీ అవి...!" దుఃఖం దిగమింగుతూ అన్నాడు.

"ఏదో పెడతామంటుంటే—మనకెందుకండీ మధ్యన అభ్యంతరం. అవి ఇప్పుడు అవసరం కావా?" అమాయకంగా అభినయించి అంది కమల.

"ఔను! డబ్బావసరమేగా!" అనుకున్నాడు ఆనందం.

పండుగ కాస్తా పరుగుతీసింది.

విడుపులు చేజిక్కలేనే దిగులుతో— ఆనందం, నిరానందంగా ప్రయాణమయ్యాడు.

"అమ్మాయి రెండురోజులుండి వస్తుందిలే అల్లుడూ!"

"రెండురోజులు కాదు. రెండు పుష్కరాలు ఉంచుకోండి" ఉక్రోషం పట్టలేక దుఃఖంలో—కసితీరా—ఆవేశంలో స్వగతంలో అనుకున్నాడు.

మూడ్నాళ్ళ తర్వాత కమల ప్రయాణమైంది. నాన్న యిచ్చిన డబ్బును పెట్టె అడుగున భద్రపరచింది.

"అమ్మాయ్! ఇళ్లాక ఏం చెప్తావో, ఏం చేస్తావోమరి. నాచే అబద్ధం పలికించావు. పాపం! అల్లుడు నన్ను అపార్థం చేసుకుంటాడు" ఇంకేమనలేక దుల్తుండగా సుందర్రామయ్యగారు 'ఫీ'లయ్యారు. కమల అంతా నే చూసుకుంటాలే అన్నట్లు ప్రతిగా—భావగర్భితంగా నవ్వింది.

భర్తను చూడగానే కమల వదనంలో విచారం పులుముకొంది.

'చూశారా! మీరుండగా తెగపొగిడి, ఫర్నిచర్ కొనిపెడతానన్నారా? మీ రిలా తనతో తగవు-ఈ సంవత్సరం విలువపెట్టి క్రొత్త సంవత్సరం తప్పక కొనియిస్తానని చెప్పమన్నారు!" అన్నారు. చూడండి! మీరుంటే ఒకలా, లేకపోతే మరోలా... ఇదంతా మంచివాళ్ళనుకొంటే తప్పుడు గాదు కొంతగా. ఇలా అని తెలిసే అసలు వెళ్ళనే పోనుగాను" పుటింటిపై పట్టరాని కోపాన్ని అభినయిస్తూ అంది కమల.

ఆ మాటలు వినేసరికి ఆనందం తిన్నట్టయింది మెత్తాడు. 'ఇబ్బంది లేదు పైగా యెంత నమ్మకద్రోహం! అన్న కోపం - 'ఎందుకొచ్చిన బాధ. తన కొమార్తెకు చేయించుకునే తాహతే లేదా' అని ఓ పిచ్చి పట్టుదల కనీ-ఈర్ష్య-ఒకదానికి మరొకటి పెనవేసుకుని అతని అభిమానాన్ని దెబ్బకొట్టినట్లయింది. అంతకు అనుకున్న దానికి అగ్నికణాలు రగుల్కొని హృదయాన్ని ఫర్నిచరు ఆర్డరు జారీ చేశాడు ఆనందం.

'అయ్యో' గారి కోపాన్ని పట్టుదలను చూచి ఆశ్చర్యంతో బాటు భయం కూడా వేసింది కమలకు.

ఫర్నిచరు వచ్చింది. వచ్చి ఆరు పచ్చ నోట్లను 'పరహస్తం' చేయించాయి. పట్టె మంచం-కుర్చీలు-సోఫాలు రేడియో స్టాండు డ్రెస్సింగ్ స్టాండు-టిపాయి .. ఇంకా.. వాటిని ఉచితస్థానాల్లో పెట్టడానికి స్వయంగా అందుకొని ఆనందం ఉపక్రమించాడు. వాటిని సర్దడంలో ఎంతో ఉత్సాహం - ఎంతో అనూహ్యమైన సంతోషం - గర్వం - తనివి తీరని ఆనందంలో పొరబడ్డాయి.

సాయంత్ర సమయానికి పని పూర్తయింది. బుగ్గ బరువెక్కి ఉస్సంటూ సోఫాలో జారగిలబడ్డాడు ఆనందం. కమల నవ్వుల పువ్వులు చిందిస్తూ భర్త పక్కనే కూర్చుంది. ఆనందం ఆమె ముఖంలోకి అప్సరస్సయా నాట్యం చేస్తున్న విరహావేశ నాట్యవిలాసం లోని, అంగవిన్యాసాలను తిలకిస్తున్న శచీపతిలా-'ఆహా' గా చూచాడు. విశ్వగానం మావి రేడియో తన సంతోషాన్ని వెలిబుచ్చుతూ-ప్రేమగీతాన్ని ఆలాపిస్తుంది. ఈ సరసాన్ని చూచి ఫ్యాను ఫక్కున నవ్వి రెండు సుడులు తిరిగిన దాని నవ్వుకు కమల పయ్యెద అవనతం మొహాన్ని 'మాయా'లా కప్పేసింది. అనంతం దానికి ఇంకేమీ కనిపించలేదు. బ్రహ్మానందంలో తేలిపోయాడు. ఆ ఆనందంలో కలలో విహరిస్తూ ఓసారి ఇంటి తలంపు కొచ్చాడు.

రేడియో-ఫ్యాను-ఫర్నిచరు-సైకిలు - ఎన్నో కలు ... వినిమయ్య తన జీవితం గడుస్తుందని తినిన్నదీ భ్రమపడలేదు. తీరని వాంఛలేవు. వాటిని కొనే తాహతు లేకకాదు. ఉంది: ఐతే డబ్బు దుబారా చేయడం తన జీతాలకు వ్యతిరేకమనుకున్నాడు. తన కోసం జేబీ దివాళ్ళో పడకొట్టుకోమని తలిదండ్రులు ప్రోత్సాహం చేసే వారు. కాని తనే వద్దనేవాడు; అవసరం కొనడానికి ఇంకా ఎక్కువవుతుందని సాకు చెప్పాడు. అలా కొనేదేమోనని తండ్రి దిక్కు మోహం వేయడం చూచి తనే జోక్యం చేసుకుని ఎందుకమ్మా-నా చిరగవున్న భంగం! అని తల్లిదృష్టి పథాన్ని మార్చాడు. తన సౌఖ్యాలను తలిచే వేసిన త్యాగాలను ప్రోత్సహించిన వివాదం

వసంత విలాసము
★
వింజమూరి శివరామారావు

క్రొత్త వసంత విలాసములో
చిత్తములన్ని వికాసములే!......
కోయిల హాయిగ గొంతు నెత్తుమా
కోయని తీయగ కూయునదే॥

పూవు లన్ని వన్నెలు చిన్నెలుగా
తావులతో విరబారినవి॥
తేటులన్ని మత్తిల్లి మెలగా
పాటలతో తిరుగాడినవి॥

రెమ్మ రెమ్మ లే జివురాకులతో
కొమ్మలన్నియు పువురేకులతో
పులకించిన పీ చక్కని తోటలు॥
పలికించె నవే చల్లని పాటలు॥

చలి చీకటులే దరిజేరవు మా
తెలుంగు పొలమ్ములో॥
కలకాలము వెన్నెల నెమ్మదిలో
వెలుంగు బలమ్ముతో॥

ప్రజలజనమ్ములు శుభ మందుటకై
శార్వరి యుర్వికి వచ్చినది॥
శాంతియు అభ్యుదయము ఉజ్జీవము
కాంతియు మనకై తెచ్చునిదే॥

బాగంగా చదువు సాగించాడు. తన ప్రవర్తన చూచి స్నేహితులు 'పిసినిగొట్టు' అనేవారు కాని-తండ్రికి తనంటే ఎంతో మమత. తనను చూసి గర్వంతో 'ఇప్పట్నుంచీ ఇలా పొదుపు చేస్తుంటే కొన్నాళ్లకి ఇండియా కే కొనుక్కోగలవు' అన్నట్లు ఉరాణి అనేవారు. వారికి (నాన్నకు) అవకాశం పోయిందని ఎంతో విచారంగా చెప్పారు. పెంపయిన కోర్టులో దాచిన సొమ్ముంతా నిరాడంబరంగా హాంఫట్ అయిపోయిందట.

అంగుకు కొనలేక పోయారా...పూరి... తనో .. తనమాత్రం ఏంచేశాడు ? ... తనలో-అనాటి ఆలోచనలు యిప్పుడు ఎక్కడకు పోయింది?...తనింత జల్సాగా ఖర్చు చేసినా తే ... నాన్నకు తెలిస్తే ఏమైనా ఉందా!

ఆనందం-తనలో కలిగిన యీ మార్పుకు ఆశ్చర్యపడ్డాడు. గుడుపాడు మానుగారికి ఉత్తరం వ్రాశాడు 'తనకు జరిగిన అవమానానికి తను బాధపడటం లేదు గాని - మీరు తప్పుదారిపట్టినందుకు చింతిస్తున్నానని-ఒకరిని యాచించేసరికి తనకు లేదని - తను ఫర్నిచరు చేయించుకున్నానని' వ్రాశాడు.

ఉగాదివచ్చింది కొత్త ఉడుపులకు రెండొందలు అయ్యాయి. కమల పలహారాల తల్లిదండ్రులకు నెల్కి పెడితే పుష్పకుని పార్సిల్ చేశాడు. పార్సిలు చేసినట్టూ - తను చేసిన యీ పనికి మాతాపితరులు ఎంత సంతోషిస్తారోనని లోలోన మురిసిపోతూ - ఆ సంతోషంలో పరివారాలకే గుర్తించిపోయి-ఆఫీసు టైము కొదవన్న సంగతి తెలీనిసమయం ' ఇంటికి వెళ్ళబోయి యాంత్రికంగా ఆఫీసు కొచ్చేశాడు.

"సారీ .. కొత్త సంవత్సరం..." సెలవు తీసుకుంటూ అన్నాడు ఫ్యూను. సంతోషమున్న దాన పడుతున్న ఆనందం - అప్రయత్నంగా జేబులోకి పోయివచ్చి-అందిన ఐగునోటును అతని చేతిలో నుంచి - అడుగులు వేస్తూ - శూన్యంలో ఎక్కడో స్వర్గం కనిపిస్తున్నట్టు - పుష్పకవిమానం అధిరోహించి తను పయనిస్తున్నట్టు - ఆ లోకానికే తనను సర్వాధికారిగా నియమిస్తూ అక్కడి జీవులు పటం కట్టినట్టు - ఆ వేడుకలో - దేవవేశ్యలు రతిగాన్య నృత్యం గారవ నృత్యాలు చేస్తూంటే - తన పక్కను ఉపవిష్టురాలైన ధర్మపత్ని - సతీరత్నం - ..... తనేమని కాతిగోడను ఢీకొంటే కలతూ ఆనందం పాపం! బాహ్యంలోకి రాలేడు. టక్ ...టక్ ...టక్ ...టక్ అమర్త్య పన్నని మృదువైన కోకిల పంచమ స్వరంలా వినిపించిన టైపిస్టు నిష్ఠగీ నవ్వు వినిపించకుండా తనెక్కడున్నదీ స్ఫురణకు రాలేదు

హాలులోని ఎలక్ట్రిక్ బల్బు అతడికి పగాకుడు-ఇది ఆఫీసు టైము కొదవన్నట్టు-హేళనగా-హాస్యరికంగా-చులకనచేసి - తెల్లని కాంతులో నవ్వింది.

"సమర్ ! మిగిలింది తర్వాత కంప్లీట్ చేద్దువుగాని. ఇక వెళ్ళు" అంటూ-అతను విసురుగాడు. పాపం! తనిచ్చిన స్టేట్మెంట్సు యింకా పూర్తి కాలేదు మా! అందరూ వెళ్ళి పోయినా-తనొకడే ఉండిపోయింది అనుకున్నాడు.

గులాబీ ముళ్ళు

ఆయన మాటలు విని ఆమె ఆశ్చర్య పోయింది. 'ఎన్నడూ లేని కనికరం ఈనా డేమిటని!'

భర్త నడవడికలో దినదినానికీ మార్పు గోచరించడంతో కమల హృదయం సంతోషంతో నిండిపోయి దానిని వసుక్కరించ కుండా ఉండలేకపోయింది పెళ్ళయినప్పటికీ యిప్పటికీ ఎంత వ్యత్యాసముంది! ఆనాటి ఇంట్లో-ఈనాటి ఉత్సాహం-ఆనందం-ఆడంబరం-అందం ఎక్కడుంది!' భోగం ఎంత హాయిగా దొర్లుకుపోతోం ది యిప్పుడు!

ఓనాడు ఆకస్మాత్తుగా ఆనందం కుండీ లో బంతి నాటింది. అతని పొలికి యును దూరంలా [illegible] జాబు వచ్చింది. కమల చూచింది ఆమె కళ్ళు తిరిగినై ఇరువురూ [illegible] చూచింది. [illegible] లేకపోయింది. "ఏంటి?" అనే అపరిష్కృ తంగా ఉన్న ఆ ఒక్క ముక్కే-ముక్కంటి చూపులో కన్నులా భయంకరంగా వాళ్ళ దృష్టిపథంలో గడగడలాడుతూ-తీరని పను వుగా గోచరయింది.

"ఏంటి చెప్తుంటారా?" ఆమె కను బొమ్మలు, నవ్వుల్లా జారిగిపోతున్న యి.

ఆనందం ఉలిక్కిపడ్డాడు

"నాకేంటి! ఊళ్ళంట నా కేవాళ్ళం. మన వాళ్ళకు చెప్పండి యిల్లు" కమల అంది.

ఆనందం [illegible] లతో గూడా [illegible] [illegible] వచ్చి యింది-భార్య సంతోషం విన గానే విసుగేసి-చిన్న కష్టం సౌఖ్యంలో [illegible] బయ్యింది ఇలు కొంటు న్నాను. [illegible] డబ్బు [illegible] ఉనాలు ఇప్పుడెలా? ఏమిటి? ఏమని సమాధానమివ్వాలి? ఈ విషయమై కలలో భార్య సంతోషం తన తప్పిదాన్ని కప్పిపుచ్చేం దుకు జేర్గా ఉండకపోవాలా- 'నా సాంకేతిక వ్యవహారం మనిదా!' అని సెంటర్ టేబిలు కున్న సొరుగుతీసి - తండ్రికి లేఖ వ్రాయడం మొదలు పెట్టాడు.

కమలకూడా తనగదిలోకి పోయి — కొడుక్కి జాబు వ్రాయడం మొదలు పెట్టింది.

* * *

మూడురోజులు తరువాత మాధవరావు దగ్గర నుంచి గ్రామ మున్సబు దగ్గరనుంచి — వియ్యంకుడిగారి దగ్గరినుంచి ఉత్తరము వచ్చింది ఆ యిల్లు తను కొంటున్నాడని.

అక్కడ వియ్యంకుడు గారు కోపంతో పైన కొరాలు విరగదీసి మాట్లాడుతున్నాడు.

"ఏమిటండీ! అసలు సంగతేమి ఖర్చులా వాడూను! ఉగాదినాడు ఎంత తగ లేశాడో ఏమిటో - మాకు బట్టలు పంపిం చాడు. ఎవరు తిన్నదీ డబ్బు చెప్పండి — పోనీ — మాకేం బట్టలుకొరవా? ఊఁ! అంటుకని — ఇక్కడో యిల్లు అమ్మకానికి వచ్చింది, ఉన్న డబ్బంతా పంపరా అని చెపంతో ఈ ఉత్తరం వ్రాశా — మావాడా వాడి సమాధానం? ఊళ్ళంట తిరిగే వాళ్ళం మాకెందుకూ అని నాతికి కొమ్ములొచ్చిన జవాబు!" అని చిరాకుపడి పోతున్నాడు.

వియ్యంకుడిగారి మాటలు విని కొంత గ్రామమున్సబు ముక్కుపై వేలేసుకుని సిగ్గుతో-తిరుగు ప్రయాణం కట్టాడు - ఇంకేం ఇల్లు కొనేది.

జరిగినదంతా కొడుకు - తెలియజేస్తూ - నువ్వు చెప్పినట్లు అయిల్లు కొంటానని వాడితో - అంతా ఒట్టిదేనని — వాళ్ళకు మీరు బట్టలు పంపించడంవల్ల - అలా యింకా ఎంత ఖర్చు పెడుతున్నావోనని — అందుకు మీనుండి - యిల్లు కొంటానని మిమల్తో సొమ్ము సంగ్రహిద్దామని - ఉత్తరం వ్రాశా డనే తప్ప మరేమీ లేదని, వ్రాస్తూ— దానితో మూడు వేలు మనియార్డరు పంపుతూ - ఇల్లు కొనలేక పోయాను. ప్రతిగా అలుడ్ని స్వీకరించమని వ్రాశాడు.

* * *

ఆనందం ఆఫీసులో ఉండగా ప్రమో షను వచ్చిందని చల్లని కబురు మెల్లగా తెలిసింది దానితో బాటు విశాఖపట్నానికి ట్రాన్స్‌ఫర్. తన అదృష్టానికి తనే పొంగి పోయాడు ఆనందం.

పొంగుతూ ఉన్న సాగర తరంగంలా పెందరాళే ఇంటికొచ్చి పడ్డాడు.

కమల వాకిట్లోకిలా ముస్తాబై - గులాబీ పొదలవద్ద నిల్చుని దీర్ఘంగా చూస్తుంది. ఆరంటి వెనుకగా వెళ్ళి-కనుదోయిని - హస్త ద్వయంతో మూశాడు.

> టీచర్: (కొత్త అబ్బాయితో)
>
> అబ్బాయ్! నీ పేరేమిటి?
>
> కొత్త అబ్బాయి: రామన్.
>
> టీచరు: నీవు టీచర్‌తో
>
> మాట్లాడేటప్పుడు "సర్" ఉప
>
> యోగించాలి. తెలిదూ?
>
> అబ్బాయి: సర్ రామన్.

"అబ్బ!" అంది కమల.

ఆనందం కంగారుపడ్డాడు. "అరెరె! నువ్వు కున్నావూ" అంటూ ఆమె చేతులు తీసుకుంటూ లాలనగా అన్నాడు.

'లేదులెండి. అంత అజాగ్రత్తగా లేను"

"ఓహో!"

"అన్నట్టు...ఓ శుభవార్త."

ఆనందం ఆశ్చర్యపోతూ ఇంటికీ గాని సమాచారం వచ్చిందేమోనని "తెలుసు" అన్నాడు ముక్తసరిగా.

"ఏమిటది?" కమల కిలకిలనుంది.

ఆనందం చెప్పాడు.

"నిజంగా' కమలమేను పులకరించింది.

"అరె! అలా ఆశ్చర్యపోతావేం. ఇంత కంటే శుభవార్త నీకేమైనా తెలుసా?" హేళనగా నవ్వుగా అన్నాడు.

"ఊఁ" అంది చిలిపిగా.

"ఏమిటది?" మారాముగా అడిగాడు ఆనందం.

"మరి...మరి... చెప్పమంటారా"అంటూ తను తండ్రికి చెప్పి అబద్ధాలు ఆడించడంనుండి-తండ్రి వ్రాసిన లేఖసారాంశంతో మూడు వేల మనియార్డరు అతని ఎదురుగా పెట్టింది

ఆనందం ఆశ్చర్య పోయాడు. కమల మేధాశక్తికి అబ్బురపోయాడు. ఆ ఆనందోద్వేగం ఆమె అధరాలకు మాటాడ డానికి తావివ్వకుండా - చుంబన తోరణం వేసేశాడు.

ఆమెకు ఊపిరి సలుపలేదు.

"అంతా అస్పష్టంగా ఉందండీ! ప్రమోషను - మా ఊరికి బదిలీ పండుగనాటి పాలుగోం వెలు - మూడు వేలు బహుమతి...

"...నిన్ను చేపట్టడం" పూర్తిచేశాడు ఆనందం.

కమల అతని బాహువు నుండి తప్పించు కుంది.

గులాబీపొదల్లో-ముళ్ళతో పరివృతమైన గులాబీపూవును - వాని మధ్యనుండి - ముళ్ళ బారినుండి తప్పించుతూ-నేర్పుగా పూస్తున్న కమల ప్రయత్నం - ఆనందం చూచాడు.

ఆ దృశ్యాన్ని చూడంతో తన గత జీవితం స్ఫురణకొచ్చింది ఆనందానికి. లోభిత్వ మనే ముళ్ళసముదాయంలో యిరుక్కు పోయిన తనను-దానినుండి వేరుచేసిన గులాబి పూవులా ఆమె తనను లోభిత్వానికి దూరం చేసింది. అనుకుంటూ - ఆమెను చేరువగా వెళ్ళి పువ్వు తీసుకుని ఆమె జడలో తురిమి 'నీ తలలో ఉంటే దానికి తరించిపో - నీ సాంగత్యంతో నాజీవితం అంతరించింది కమలా!" అంటూ ఆమెకు కృతజ్ఞత తెలిపాడు. ★




మీకు నచ్చిన వ్యక్తి


నేటి ఆంధ్ర ప్రముఖులలో అధిక సంఖ్యాకులకు ఆదరపాత్రులైన వ్యక్తులు ఎవరు? అనే విషయం కనుగొనటానికై మేము నిర్వహించిన "మీకు నచ్చిన వ్యక్తి" వ్యాసరచన పోటీ ఫలితాలు ఈ సంచికలో అందజేస్తున్నాము.

నూటికి నాలుగు వంతులకంటె ఎక్కువ ఓట్లు వచ్చిన 9 మంది ప్రముఖుల పేర్లు ఇక్కడ పొందుపరచాము (పటంచూడండి) అందరికన్న ఎక్కువగా దాదాపు నాలుగో వంతు (24.4%) ఓట్లు లభించినవ్యక్తి ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి. ఉపరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణకు నూటికి 12.8, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు 7.4, కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణకు 6.3, సోషల్ వెల్ఫేర్ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌కు 6.3, ఆంధ్ర స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకు 5.3, సినిమా నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు 5.1, ఆంధ్ర పబ్లిక్ వర్క్సుశాఖమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు 4.8, ఆంధ్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజుకు 4.7 ఓట్లు లభించాయి.

కొందరికి పోటీషరతులు బోధపడనట్లు కనిపిస్తుంది. బుద్ధభగవానుడు, నెహ్రూ, తిలక్, రాజేంద్రప్రసాద్, రాజాజీ మొదలైన వారిపై కూడ కొన్ని వ్యాసాలు వచ్చాయి. షరతుల ననుసరించి వీటిని పోటీనుండి తొలగించాము. అయితే ఒకవిషయం గమనించదగి



బహుమతులు పొందిన వ్యాసాలు



శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

రచన:

బండి నాగరాజు

(మొదటి బహుమతి రూ. 75)

'సాహిత్యం ఆలోచనామృతం' అన్నారొక అనుభవరసికులు కొందరు. అవును—కాదు—అనే నిర్ణయం వాళ్ళ వాళ్ళ అంతసుకు సంబంధించిన విషయం. ఈ సాహిత్య క్షీరసాగరాన్ని సుకరంగా మథించి ఆలోచనామృతం తీసి రసికసుహృత్తులకు సుష్ఠుగా పంచిపెట్టి సార్థకనాములయ్యారు— రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు! ఆంధ్రుల జన్మజన్మల రాసిక్యం, అంతా ఒక చోట మూర్తిభవించి భవిష్యదాంధ్ర సాహిత్య మార్గదర్శకమై యీ పేరిట, మునయెదుట, నిలిచిందేమో? ఈ మాట, అతిశయోక్తి అనుకుంటే— తొందరపడి అంటే—అది వారి సాహిత్యానుభవాన్ని కొలవడానికి ఉపయోగపడవచ్చు.

శ్రీ శర్మగారు కృతికర్తలేగాదు, భర్తలు గూడా; ప్రసవితలేగాదు, ప్రవచలుగూడా; సాహిత్యజ్ఞులే గాదు, సంగీతజ్ఞులుగూడా; ఆత్మవిదులేగాదు, లోకవిదులుగూడా. ఆంధ్ర, కర్ణాటక, సంస్కృత, ఆంగ్లాది భాషాభిజ్ఞులు— సాహిత్య చారిత్రిక పరిశోధకులు!— ఇలా ఎన్ని వివరాలు చెప్పినా, అన్నమత అనంతకృష్ణుని ఒకానొక స్వరూపాన్ని మాత్రమే చూపగలుగుతుంది!

రాళ్ళపల్లివారి మాటమీద, నిర్ణయంమీద ఆంధ్ర సాహిత్యలోకానికి గొప్ప గౌరవం ఉంది. కారణం: వారిమాటకు తొట్రుపాటు లేదు; తొందరలేదు. ముఖస్తుతి, ముఖనింద ఎక్కడా కనిపించదు. మనుష్యుల్ని బట్టి పొగడ్డం, పొయకులాగడం ఉండదు. అహంభావం లేదు; అధికారముద్ర వేయరు: అణువు అనుపదమూ తొణికిసలాడుతూ పోయిన ఆత్మీయతను, ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది!

విమర్శకుడి జవాబ్దారీ చాలా గొప్పది. అయోరంగాలకు అతడే మార్గదర్శి. ప్రగతిగాని, పతనంగాని అతనిమీదనే ఆధారపడి ఉంటుంది. అందులో సాహిత్య విమర్శకుడి పని సుమా స్వాగిరి మాత్రమే గాదు; అనివార్యవ్రతం! సమ్యగ్దృష్టితో గమనిస్తూ మంచిగా మార్గనిర్దేశం చెయ్యకపోతే అంతా పల్టీకొడుతుంది! ఒక జాతి సృష్టించిన కళ—ముఖ్యంగా సాహిత్యం— ఆ జాతి సంస్కృతి హెచ్చులొచ్చుల్ని చూస్తుందని పెద్దల నిర్ణయం. కాబట్టి, కళావిదుడుగా, సాహిత్య విమర్శకుడుగా పేరుకు రావాలంటే దానికి ఎన్నో జన్మల తపస్సు ఫలించాలి. అట్టి తపస్సిద్ధి పొందినవారు మన శర్మగారు.


వీరి విమర్శ శాస్త్రంకాదు; కళ. అనుభవసంగ్రహం. ఒక కావ్యాన్ని ఆకళింపు చేసుకుని కూర్చిన మరో కావ్యం! ఆ విమర్శ వ్యాసాలు చదువుతూ ఉంటే,— మనం ఆయా కావ్యకర్తల సమకాలికులమైనట్టు, వారితో మనకేదో గొప్ప సంబంధం ఉన్నట్టు, వారిమాటలే మనం వింటున్నట్టు ఉంటుంది. అనంతకృష్ణుల సుసంస్కృతమైన అభిరుచిని దర్శించడం అపురూపమైంది! ఇందుకు ఉదాహరణలు కోరేవారు, వారి సాహిత్య భాండాగారం దర్శించవచ్చు.

సంగీత సారస్వతాలు రాళ్ళపల్లిలో రాశీభూతాలై ఉన్నవనిపిస్తుంది. కాని, అది ఒక మాటతో, ఒక పాటతో అయ్యేదిగాదు. సత్య సంపన్నతతో ఆ సత్య సాధించి, ఆ నిష్కల నిరాడంబర మనస్విని— కళామూర్తిగా దర్శించి ధన్యులం కావాలి!

'జయన్తి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః!' ★

...వది. రాజకీయ నాయకుల పైన, సాహిత్యవేత్తల పైనే ఎక్కువ వ్యాసాలు వచ్చాయి.

ఇక రచనల పోటీ విషయం. అత్యధిక సంఖ్యాకుల అభిప్రాయంతో నిమిత్తం లేకుండా కేవలం రచనా విధానం దృష్టిలో పెట్టుకుని, మేము ఇవ్వదలచిన బహుమతులు పొందిన వ్యాసాలు ఇక్కడ ప్రచురిస్తున్నాము. మొదటి బహుమతి వ్యాసం సాహిత్యవేత్త శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మపై శ్రీ బండి నాగరాజు (తిరుపతి), రెండవ బహుమతి వ్యాసం సినిమాదర్శకుడు శ్రీ బి. ఎన్. రెడ్డిపై శ్రీ ఆరిపాక కన్నయ్యాచారి (ఖర్గపూర్), మూడవ బహుమతి వ్యాసం ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యపై కుమారి కళా సూర్యకుమారి (మహబూబ్ నగర్) వ్రాశారు. పోటీలో గెలిచిన వారికి ఉగాది శుభాకాంక్షలు అందజేస్తున్నాము. ★



శ్రీ బి. ఎన్. రెడ్డి

రచన:

ఆరిపాక కన్నయ్యాచారి

(రెండవ బహుమతి రూ. 50)

ఒక వ్యక్తి యొక్క ఘనతను ఆ వ్యక్తి యొక్క విజయాన్ని బట్టి కాక, అతను చేసిన కృషినిబట్టి నిర్ణయించడం యెక్కువ సమంజసం. అన్ని దిక్కులా స్వార్థం ఆవరించి వున్న వాతావరణం మధ్య మెరుస్తూ కూడా, అత్యధిక సంఖ్యాకుల సంస్కారాన్ని తీర్చిదిద్దగల ప్రయత్నాన్ని, వ్యక్తి

చింతన లేక చేసినవాడు లోకోత్తరుడు. అటువంటి విశిష్టవ్యక్తి శ్రీ బి. యన్. రెడ్డి, సుప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత, దర్శకుడు.

ప్రజాభిప్రాయంమీద చలనచిత్రం చూపగల ప్రభావం సాటిలేనిది. ఒక రాజకీయవాది గొంతు చించుకొని పదిచోట్ల ఉపన్యాసాలిచ్చి నమ్మించలేని విషయాన్ని చలనచిత్రకారుడు ఏడు నిమిషాల చిత్రంగా తీసి అతి సులభంగా నమ్మించగలడు. చలనచిత్రం ఒక పెద్ద కళాప్రదర్శనం లాంటిది. అది అనేక కళల సమ్మేళనం. సంగీతం, కవిత్వం, నృత్యం, శిల్పం చిత్రలేఖనం మొదలయిన కళలన్నీ విడివిడిగా సాధించలేని అపార ప్రచారాన్ని సమిష్టిగా చలనచిత్ర రూపంలో సాధించగలవు. ఈ కళలను చిత్రాలలో అద్భుతంగా మేళవించిన వారిలో బి.యన్. రెడ్డిగారిని మించినవారు ఈ దేశంలో లేరు.

బి.యన్. రెడ్డిగారు తీసిన చలనచిత్రాలు భారతదేశ చలనచిత్ర పరిశ్రమకే వన్నె తెచ్చేవి. జీవితసత్యాలను సూత్రప్రాయముగా చిత్రించే వాస్తవిక చిత్రాలూ ఈయన చిత్రాలకు పోలిక తక్కువ. అయినప్పటికీ, యీయన చిత్రాలలో అవాస్తవికత ఎక్కడా లేదు. తాను నమ్మిన భావపరంపరనూ, సిద్ధాంతాలనూ ప్రేక్షకులకు మానవత్వంపై దృఢమైన నమ్మకం కలిగించే విధంగా చిత్రించటం వాస్తవికత అయిన పద్ధతిలో యీయన చిత్రాలన్నీ నిజమైన వాస్తవిక చిత్రాలే.

బి. యన్. రెడ్డిగారు చలనచిత్రాలకు సంబంధించిన సర్వ విషయాలలోనూ ప్రజ్ఞ కనబర్చినవారు. వృత్తిచేత కాకపోయినా ప్రతిభా విశేషంచేత ఆయన చిత్రకారులు, శిల్పకారులు, సంగీతకారులు, గాయకులు, నటులు, రచయిత. ఆయన చిత్రాలలో పనిచేసిన కళాకారులు స్వతంత్రంగా బహుభిన్నమైన సామర్థ్యం చూపటం ఇందుకొక నిదర్శనం.

చలనచిత్రం ఒక కళావ్యాపార సాధనం. అందులో కళకూ వ్యాపారగుణానికీ సరియైన నిష్పత్తి కుదిరినప్పుడే అది అందరినీ అలరించగలదు. కాని వ్యాపారస్థులయిన అనేక వ్యక్తులు దీని వ్యాపారసూత్రాలను మాత్రమే పదే పదే వల్లెవేస్తున్నారు; కళను పూర్తిగా విస్మరిస్తున్నారు. ఇది స్వార్థలక్షణమనటానికి ఎటువంటి సందేహమూ ఉండనవసరం లేదు; అలాకాక చలనచిత్రాలలో కళకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చి బి. యన్. రెడ్డిగారు నిజమైన ప్రజాహితులై వున్నారు. అత్యుదాత్తమైన యీ లక్ష్యసాధనలో ఆయన చూపిన అపార ప్రజ్ఞ ఆయనను నీలాకాశంలో నిండు చంద్రునివలె ప్రకాశింప చేయగలదు. ★



శ్రీ దామోదరం సంజీవయ్య

రచన:
కుమారి కళా సూర్యకుమారి
(మూడవ బహుమతి రూ. 25)

వచ్చిన అవకాశాన్ని జారవిడువక సద్వినియోగపర్చుకున్న వానికే భగవంతుడు తిరిగి అవకాశాన్నిస్తాడనే మన పెద్దల వాక్కులు శ్రీ దామోదరం సంజీవయ్యగారిపట్ల వేదవాక్కులయినవి.

ముప్పదియెనిమిది సంవత్సరముల క్రితం, కర్నూలుజిల్లాలోని పెదపాడు గ్రామంలో జన్మించిన శ్రీ సంజీవయ్య, యీనాడు ముక్కోటి ప్రజల భవిష్యత్తున కాధిపత్యం వహించగలరనెడి తలంపు ఆనాడు యే వ్యక్తికీ కల్గియుండదు.

ఒక దిశగా అదృష్టదేవత ఆయనను తోడునీడై అనుసరిస్తూ వుంటే, వేరొక దిశగా ఆయన జీవితపు ప్రతి మెట్టువద్ద యోగ్యత నిలచి, పుష్పహారాలంకృతునిచేసి, ఘనస్వాగతమిచ్చి సత్కరించినది. శ్రీ సంజీవయ్య అనంతపురంలో బి. ఏ. డిగ్రీ చేతబుచ్చుకుని, మద్రాసు లా కాలేజీలో న్యాయవాదిపట్టా గడించుకున్నారు. 1950లో పార్లమెంటు సభ్యులై, మరి రెండేండ్లకు మద్రాసు శాసనసభాసభ్యులై రాజాజీ మంత్రివర్గంలో మంత్రిపదవి నందుకున్నారు. ఆ పిమ్మట ఆంధ్రరాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లలో అదే పదవిలో కొనసాగాడనిపించుకుని, ప్రాయానికి చిన్నవాడైనా అనుభవానికి పెద్దయై, మంత్రిగా యింతకాలం అనుభవవృద్ధులైనారు.

ఆయన తన సహజ సౌమ్యత, సహోపకార బుద్ధివల్ల ఒక్క హరిజనులకే కాక, ముక్కోటి ఆంధ్రుల ఆదరాభిమానములనూ చూరగొనిన ప్రతిభాశాలి. నిదానమే ప్రధానంగా యెంచి, విజయ శిఖరారోహణలో కృతకృత్యులయ్యారు.

"శ్రీ సంజీవయ్య చిత్తశుద్ధికి, శీల సంపదకూ, శక్తి సామర్థ్యాలకూ పేరుగాంచారు. కాంగ్రెసువాదులలో వీరికి పలుకుబడీ, పేరూ వున్నాయి." అని శ్రీ ఇల్లూరివారన్నదానిలో లేశమాత్రం అతిశయోక్తి లేదు.

హరిజనుడు ప్రప్రథమంగా నాయకుడయినాడని ఆనందానందంతో దేశమంతా ఆయనవైపే చూస్తోందంటే, ప్రజాహృదయాలలో ఆ ప్రముఖునికున్న స్థానం యెంతటిదో గ్రహించవచ్చు.

ఒక్క రాజకీయ రంగంలోనే కాక, సాహిత్యాది రంగాలలో కూడ ఆయనకు ప్రముఖస్థానమే. సంజీవయ్య సాహిత్యాభిలాషి. పద్యాలంటే మోజు. స్వయంగా కవి. నటుడు. సంగీతప్రియుడు. సంగీతంలో ప్రవేశం కూడా వుంది. ఏ విధంగా చూచినా సంజీవయ్య సర్వసమర్థుడనిపించక మానడు.

అంతేగాక, జాతిపిత పూజ్య బాపూజీ మనోవాంఛితం ఒక రూపంగా, యిందువలన తీరినటయి, వారు పవిత్ర భారతదేశ సౌభాగ్యమును కూర్చి కన్న మధుర స్వప్నాలకు ప్రతిబింబము వంటిదయినది. ఇందువలన వారి పవిత్రాత్మ హర్షించి శుభాశీస్సులిస్తుందనటంలో సంశయము లేదు. హరిజనోద్ధరణకు, గ్రామాభ్యుదయానికి, అస్పృశ్యతా నివారణకు శ్రీ సంజీవయ్య అనవరతం అమేయకృషి చేయగలరని ఆశించవచ్చును. ★

న్యూఢిల్లీ లేఖ

(6-వ పేజీ తరువాయి)

నాథ్ సింగ్ శ్రీ దేశ్‌ముఖ్ మీద ఆరోపణలు చేస్తున్నప్పుడు సభలో ఆర్థికమంత్రి హాజరుగానే ఉన్నారు. కాని ఆయనకు సంగతి సందర్భాలన్నీ తెలిసి ఉండకపోవచ్చు.

అయితే శ్రీ దేశ్‌ముఖ్ పూర్తి జీతమూ, పింఛనూ ఎందుకు తీసుకుంటున్నట్లు? దీనికి సమాధానం ఉంది. ఆయన త్వరలో రిటైర్ కాబోతున్నారు. రిటైర్ అయిన తరవాత సుఖంగా జీవించటానికి చాలిన ధనం ఆయన కూడబెట్టుకోలేదు. ఆయన మొదటినుంచీ బాగా బ్రతికినమనిషి. అంతటి ఆ స్థాయిలో బ్రతకటానికి ఆయన వీలైనంత ధనం కూడబెట్టుకోవటం అవసరమని ఎంచి ఉండవచ్చును.

నెలకు వెయ్యి చొప్పున ఆయన పింఛను ఏడాదికి 12 వే రూ. మరొక రెండేళ్లలో ఆయన రిటైరు అవుతారు. శ్రీ రఘునాథ్ సింగ్ వాదన ప్రకారం మొత్తం ఆయన మరొక 12 వేలు మాత్రం అదనంగా తీసుకుని ఉంటారు. ఇప్పటికే ఆయన 1,08 000 రూ. వదులుకున్నారు, కనుక భారత ఖజానాకు రూ. 1,08 000-12.000 96,000 రూ. లాభించింది. ఆ 96 వేలూ ఆయన రిటైర్ అయేటప్పుడు ఇచ్చేస్తే శ్రీ దేశ్‌ముఖ్‌కు న్యాయం జరుగుతుంది.

వేలకు రూపాయి సంపాదిస్తున్నవారు ఇంకా చాలామంది ఉన్నారు. కానివారి అవసరాలకు అది సరిపోదు. శ్రీ రఘునాథ్ సింగ్ కోపం వేలకు రూపాయి సంపాదిస్తున్నవారందరిమీదా కాదు. శ్రీ దేశ్‌ముఖ్ కాంగ్రెస్ పెద్దలమీద అవినీతి ఆరోపణలు చేస్తున్నారనే శ్రీ సింగ్ కోపమంతా.

అవినీతి సంగతికి వస్తే-1947 ఆగస్టు 15 న ఏ మంత్రికి ఎంత ఆస్తి వుందో? ఈ నాడు ఎంత ఆస్తి వుందో? అని లెక్కలు తీసి ప్రభుత్వం ప్రకటిస్తే దేశం సంతోషిస్తుంది. ప్రధానమంత్రి తనంతట తానే ప్రతిపక్షానికి పై చెయ్యి చేస్తున్నానని గ్రహించటం లేదు.

* * *

అలీఘుర్ ముస్లిం విశ్వవిద్యాలయం మీద మళ్లీ దర్యాప్తు జరిగింది. ఈ సమస్యమీద కాశ్మీర ఆవేశాల నీడలు పడుతున్నాయి. విద్యామంత్రి చేసిన ప్రకటన విశ్వవిద్యాలయానికి గాని, దాని అధికారులకి గాని గౌరవం ఆపాదించేదిగా లేదు.

అలీఘుర్ విద్యార్థి శ్రీ వాజ్ పాయ్ ఈ సమస్యలోని అసలు కీలకాన్ని బయటపెట్టారు. అవకతవకల్ని మతవాదం పేరుతో సమర్థించరాదని ఆయన అన్నారు.

రెండు లక్షల రూ॥ల విలువైన సామగ్రి పాకిస్తాన్‌కు పంపించబడిందనటానికి తన వద్ద దాఖలాలున్నాయని ఆయన వెల్లడించారు.

అలీఘుర్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్లు కమ్యూనిస్టుపార్టీ తరఫున పనిచేస్తున్నారని, పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్‌కు ఆ విశ్వవిద్యాలయంలో ఒక బ్రాంచి ఉందని శ్రీ వాజ్ పాయ్ ఆరోపించారు.

విశ్వవిద్యాలయంలో అవకతవకలు విచారించటానికి ఏర్పాటైన విచారణ సంఘం మొదట రాజీనామాయిచ్చి తరవాత రాజీనామాను ఉపసంహరించుకుంది. అయితే, విశ్వవిద్యాలయాధికారులపై ఉన్న ఆరోపణలనుగూర్చి వైస్ ఛాన్సలర్ తను చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవాలని, ఆ ప్రకటన కోసం విశ్వవిద్యాలయ పత్రికను ఉపయోగించుకున్నందుకు క్షమాపణ చెప్పుకోవాలని షరతు పెట్టింది.

ఈ సమస్యను మతవాదంతో ముడిపెట్టడం జరిగిందిగాని, ఇది ఇంతటితో చల్లారేటు కనిపించడం లేదు. ★

ఆదర్శాలు ఆచరణలు

అరవింద



అనంత తన్ను 'పెళ్ళి చూపుల'కి వెళ్ళటానికి అలంకరించుకుంటోంది.

పసుపురంగు బోర్డర్ తో సముద్ర నీలపు నైలాన్ చీర.

పసుపురంగు స్క్వేర్ నెక్ జాకెట్.

కాళ్ళకు పసుపురంగు స్లిప్పర్స్.

నీలిరంగు గాజులు చేతులకి.

బోర్డర్ పసుపు రంగుకు మాచ్ అయ్యేలా బంగారు దుద్దులు చెవులకి.

చీర రంగులో కలిసిపోతున్న పెద్దరాళ్ళ ఉంగరం వేలికి.

మెడలో సన్నని గొలుసుకు వేలాడే పెండెంట్.

నుదుట మాంచి ఎరుపు రంగు బొట్టు. అమర్చిన జడమీద ఒత్తుగా తుర్చిన సన్న జాజుల మాల.

ఎంతో శ్రద్ధతో అలంకరించుకుని గది తలుపుతీసి కొంచెం సిగ్గుగా కొంత బిడియంగా బయటకు అడుగు వేసింది.

"అబ్బ, ఇంతసేపా! నీకు రెడీ అవటం పొద్దుగుంకుతుంది బయటికి వెళ్దామన్నా" అన్నాడు ఆనందరావ్. అనంతని చూస్తూ.

"ఆనందంగా ఉంది నవ్వుతుంటే మాత్రం అనంత వికసించి గాలిలో ఊగే పూవులా ఉంటుంది" అనుకున్నాడు.

"అలా ఏమిటి? ఇంక పదండి" అంది అనంత, బాగున్నానా అన్నట్లు చూస్తూ.

హాలులో అత్తగారు కుర్చీలో కూర్చుని ఉంది.

"వచ్చేటప్పటికి ఆలస్యమవుతుందేమో మీరు భోజనం చేయండి" అంది అనంత అత్తగారితో.

సుభద్రమ్మగారు ఆ మాటలు విందో లేదో కాని అనంతని నఖశిఖపర్యంతం వీక్షించింది ఆ రెండు క్షణాలలో. "పెళ్ళి ఇంటికి వెళుతూ కూడా ఈ వేషమేంటా! లక్షణంగా ఆ నెక్లెస్ వేసుకుని పట్టుచీర కట్టుకుంటే ఎంత శోభగా ఉంటుంది. అరడజను బంగారు గాజులు వేసుకుంటే చెయ్యి ఎంత నిండుగా ఉంటుంది. చెవులకి రవ్వల దుద్దులు పెట్టుకో" అంది. ఆఖరికి అట్లా చెప్పింది. ఎంత బాగుంటుంది! అని వదిలేసే అనంత అట్లాగే వెళ్ళి ఉండేది. కాని రవ్వల దుద్దులు పెట్టుకో అని అత్తగారనటంతో గదివైపు వెనక్కి తిరిగింది. ఆ క్షణంలో అనంతరావ్ ముఖంలో ఒక చిరాకు, విరాగ ప్రత్యక్షమయింది. కాని వెంటనే "ఇక మళ్ళీ మార్చటానికి టైము లేదమ్మా" అని అనంత వెనకగదిలోకి వెళ్ళాడు. అనంత దుద్దులు మార్చటం లేదు. కిటికీదగ్గర నిలబడి బయటకు చూస్తోంది.

"ఇప్పటికే ఆలస్యమయింది రా అనంతా" అన్నాడు.

"ఇట్లాగవెళ్ళటం ఎలా" అంది ఇటుతిరిగి అతని ముఖంలోకి చూస్తూ.

"నీకు తెలీదా అమ్మ అట్లాగంటుందని. తెలిసి [illegible]" అన్నాడు.

★ ఆదర్శాలు ఆచరణలు ★

"ఎప్పుడూ ఇంతే" అంది అనంత మళ్ళీ కిటికీవైపు తిరిగి. ఎప్పుడూ ఇంతే ఏమిటో అతనికి బాగా తెలుసు. అనంత దగ్గిరికి వెళ్ళి "నాకు మాత్రం నువ్వు ఎంతో చాలా బాగున్నావు. అమ్మతో చెప్పాను అన్నీ మార్చటానికి వేళ చాలదని, రా" అని చెయ్యిపట్టుకు లాక్కువచ్చాడు.

బలవంతంగా నడుస్తున్నట్టు అడుగులు వేస్తున్న కోడల్ని చూసి నిట్టూర్చింది సుభద్రమ్మ. కొంచెంసేపటికి చిరునవ్వు కూడా నిలిచిందామె పెదవులమీద...

టీపార్టీ అయింది. ఇంటికి వచ్చి భోజనం చేశారు అనంత, ఆనందరావులూను. అంత వరకూ ముఖ్యంగా చెప్పుకోవలసిన సంభాషణ ఏమీ వాళ్ళిద్దరిమధ్యా జరగలేదు.

భోజనం చేసి గదిలోకి వచ్చాక అనంత వక్కపొడి అందించి మంచానికి ఒక చివర కూర్చుంది. ఆనందరావ్ వక్కపొడి భరిణ టేబుల్ మీద ఉంచి, దుప్పట్లు భుజంమీద వేసుకుని మంచంమీద రెండవ చివర కూర్చున్నాడు. ఇప్పుడు అనంతని కదిలించాలి. కరిగించాలి. లేకపోతే అనంత మాట్లాడదు. మనసులోనే మథనపడుతుంది. అది తనకి ఏమీ లాభం లేదు. కనక అనంత మనసులో మాటల్ని పైకి పలికించాలి తను.

"నిన్నా అమ్మ చెప్పేది కూడా నువ్వు అర్థం చేసుకోవాలి" అన్నాడు ఆనందరావ్.

తనకి విషయం ఏమీ మాట్లాడటం ఇష్టంలేనట్లు కొంతసేపు ఊరుకుంది. తర్వాత అంది.

"ఏమి అర్థంచేసుకోవాలి!" అని.

"పెద్దవాళ్ళకి కుటుంబ సంప్రదాయమని, గౌరవమని, ఇలా అని చాలా సెంటిమెంట్స్ ఉంటాయి. వాటిని అర్థంచేసుకోవాలి. కోడలు నగలన్నీ పెట్టుకుని లక్ష్మిలా ఉండాలి. నిన్ను చూసి అందరూ గొప్పవాళ్ళకోడలనుకోవాలని అమ్మకోరిక. అయినా, పెళ్ళికి కదా వెళ్ళింది. సినిమాకి వెళ్ళినట్లుకాక, పట్టుచీర కట్టుకుని నగలు పెట్టుకుంటేనే బాగుంటుందని నాకూ అనిపించింది."

అనంతకి మళ్ళీ కోపం వచ్చింది. అప్పుడు బాగున్నావని ఎందుకు చెప్పారో మరి!

"అప్పుడే చెప్పకపోయారా, ఉన్న నగలన్నీ దిగవేసుకుని వచ్చేదాన్ని, అమ్మగారి లాగ తయారయి" అంది. ఆనందరావ్ కి నవ్వు వచ్చింది.

"చూడు, అమ్మ మాట వినటం, వినయంగా ఉండటం, ఆవిడ ఉద్దేశాలని అర్థం చేసుకుని గౌరవించటం కూడా నువ్వు నేర్చుకోవాలి. నీవంటే ఆవిడకి అభిమానం వుంటుందని నీకు తెలీదూ" అన్నాడు.

"మీరు చెప్పేవి, పాలిటిక్స్ గురించి మాట్లాడుతుంటే వినటానికి చాలా అందంగా ఉంటుంది కాని, వినయ విధేయతలు, నీతులు నాకేం బోధించ నవసరంలేదు. మీరనుకునేటంత అవిధేయురాలినేమీ కాదు నేను" అంది అనంత చిరాకుగా లేచి నిలబడి.

"నీవు అవిధేయురాలివి అన్నానని నేనూ అనను. అమ్మని అర్థం చేసుకోలేకపోతున్నావని అనవసరంగా నువ్వు బాధపడుతున్నావా లేదా! ఈ బాధంతా అనవసరం కాదూ! ఎవరి పిల్లలను గురించి వాళ్ళకి ఏవో అభిప్రాయాలు, ఆశయాలు ఉంటాయి. పిల్లలు చెప్పిన మాట వినకపోతే ఎంత బాధగా ఉంటుంది. అమ్మని కనక నువ్వు అర్థం చేసుకోగలిగితే, ఈ చిన్న విషయాలు పాటించటానికి నీకు ఇంత బాధ కలగదు" అన్నాడు ఆనందరావ్.

"అట్లాగని నాకూ అభిరుచులు వుండవా! పద్ధతులు ఎల్లకాలం ఒకలాగ వుంటాయా! అప్పటి కాలపు పద్ధతిలా నన్నూ వుండమంటే ఇప్పటి ఫాషన్ మారిపోలేదా! అయినా ఇటువంటి విషయాలలో పెద్దవాళ్ళు కల్పించుకోకుండానే ఉండాలి. ఇంత చిన్న విషయాలలో కూడా స్వతంత్రం లేదా అని ఆలోచించి ఎంత బాధగా ఉంటుందో మీకేం తెలుస్తుంది."

"నేనూ ఒప్పుకుంటాను కాని, పెద్దవాళ్ళు అట్లాగ ఊరుకోలేరు. పోను, కొండేలూపి వేసుకుంటే అమ్మ నిన్ను పైలాం గొల్లదానిలాగ ఉన్నావందికదూ" అన్నాడు ఓదారుస్తున్నట్టు.

"మీకంతా వేళాకోళం. నన్ను అర్థం చేసుకున్నట్లు మాట్లాడతారు కాని, మిమ్మల్ని అట్లాగ అనేవాళ్ళు లేరు, కనుక వేళాకోళంగానే ఉంటుంది." అంది సగం అలుకగా అతనిమాటలకు నవ్వు వస్తుంటే.

ఆరోజు ఉదయంనుంచీ చిరాకు పడుతూనే ఉంది అనంత. వర్షం కురిసేముందర ఉక్కపోతలాంటిది అనంత చిరాకు అని ఆనందరావ్ కి తెలుసు.

అతను ఉత్తరం రాస్తూకూడా అనంత కదలికల్ని గమనిస్తూనే ఉన్నాడు. అనంత పొద్దున్న కాఫీలయ్యాక అతనికడ్డు తోచింది. రగ్గు మడతపెట్టి దుప్పటి దులిపివేస్తూ అటిడివి ముగ్గు ముగ్గు చూస్తోంది. ఆఖరికి ఆ పద్దులం పూర్తిచేసివచ్చి అతను వ్రాసుకుంటున్న బల్లకాని నిలబడింది.

"ఏం" అన్నాడు ఆనందరావ్ పెన్ను గడ్డానికానించి తలఎత్తి చూస్తూ.

"నాకీ విషయంలోనే పట్టుదల వస్తుంది. ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోరు" అంది.

అతను కొంచెం నవ్వుతూ, "ఏ విషయమో చెప్పకుండానే - సాధిస్తే

నీకు ఏం జవాబివ్వగలను అనంతా? నాకే మర్మ మవుతుంది?" అన్నాడు.

"ఏమా ఏంలాభం! ఇదివరకు ఎన్నిసార్లు చెప్పలేదు? ఎప్పుడూ ఇంతే నేను చెప్పటం మీరు విని ఊరుకోవటం. నేను బాధపడటం. నాకు పాతికరూపాయలు కావాలి" అంది.

"మొన్న నే కదూ వలభై ఇచ్చాను. మళ్ళీ దేనికి ఇప్పుడు?" అన్నాడతను కొంచెం సీరియస్ గా.

"అది నేను చెప్పేది. వలభై ఇస్తే నేను అవసరమైనచీరలు కొనుక్కున్నాను. అవును ఆడవాళ్ళకి అవసరాలు ఉంటాయి. ప్రతిదీ చెప్పుకోలేని అనేకరకాల ఖర్చులు ఉంటాయా? ప్రతిదానికీ అడగాలి ఎన్నిసార్లు చెప్పాను. నెల నెలా నాకే యాభై ఇవ్వాలని. అవమానం అడగటం నాకు బాగుండదు."

"నెలకి యాభై అని కేటాయించటం నాకు బాగుండదు. ఇదంతా నీదికాదూ. నెల నీవు పరిపోనిచ్చు. ఇంకొకసారి అంతకంటే ఎక్కువ అవసరమైతే నన్ను అడక్కుండా ఉంటావా? అదెట్లా కుదురుతుంది?"

"అవసరమైతే అడుగుతాను లేవండి. కాని ప్రతిదానికీ అడక్కుండా స్వంత ఖర్చులకు ఓ అంత డబ్బు లేకపోతే చాలా కష్టం. పోనీ లెండి. నాకంత అవసరం లేకపోతే ఉద్యోగం చేసుకుంటాను' అంది అనంత ముఖం కొంచెం కఠినంగా పెట్టబోతేను.

"ఐతే, ఆ అభిప్రాయంకూడా ఉందన్నమాట."

"ఉంటుంది. మొగవాళ్ళు ఆడవాళ్ళ అవసరాలు గుర్తించకపోతే ఆశయాలు నెరవేర్చుకుని, అభిప్రాయాల ప్రకారం నడవాలంటే ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి. చూడండి. ఏదో వ్యక్తిత్వమంటూ మీరు వాళ్ళ ఎలాగ నడిచే అలాగ నడుచుకోలేము. అది మీకు తోచలాగ కనిపిస్తుందేమో కాని" అంది అనంత.

"నేను నీకు తక్కువ వచ్చినదేదో ఎప్పుడూ చూపలేదు అనంతా! నీకు కావలసింది నిన్నంకోకుండా అడిగి తీసుకోమన్నాను. నీదని, నాదని భేదభావం నాకు లేదంటే. ఇది నీ నడిచిన పాతిక. నీకు మైతే నాకీ అవసరమేమిటో నేను తెలుసుకోవచ్చా!" అన్నాడు.

అనంత సమాధానం చెప్పకుండానే ఆ రూపాయలు అందుకుని 'నాకు మీ ఉపకారాలు వద్దు' అని మీకు చెప్పానుకదూ. నాకు కావాలి" అని మెల్లిగా అక్కడనుంచి వెళ్ళిపోయింది.

తిరువాత రాత్రి భోజనంచేసి వచ్చాక అనంత అతని చేతిలో వక్కపొడి ఉంచుతుంటే "రాణీగారికి ఎక్కువగా ఉందా?" అని ప్రశ్నించాడు.

"మీకు తెలియదేమిటి?" అంది కళ్ళు కొంటెగా చూస్తూ అనంత.

"కాలంగడవ లేదా? ఇప్పటి కిప్పుడు ఉద్యోగంలో చేరితే ఇంకొక ముందు నెలలు చేస్తావ్. ఉద్యోగం చేస్తానంటే నాకు ఇష్టంలేదు. జీతగాడి సాంఘిక విలువ నెలలు. తరువాత విలువ నెలల నెలకి. ఇంతకూ ఏం ఉద్యోగం చేయాలనీ ఎక్కడి నుంచైనా ఆఫర్ వచ్చిందా?"

అతడు వేళాకోళం చేస్తున్నాడని అనంతకి తెలుసు. తన అభిప్రాయాలను విషయంగా తీసుకుని పరిహాసంగా మాట్లాడితే అనంతకు చాలా కోపం వస్తుంది. కాని అనంతకి చాలా కుతూహలమైన వ్యక్తిత్వం ఉండటం మూలాన ఆ కోపం క్రమంగా విచిత్రంగా మారుతూఉంటుంది.

"లేదు, లేదు. నేను ఉద్యోగం చెయ్యబోవటం లేదు, అంత కష్టపడం నాకెక్కడిది ఉంది" అంది.

"ఆఫీసులో ఉద్యోగాలకి ఆడవాళ్ళని ప్రత్యేకంగా తీసుకుంటారు. ఎందుకో తెలుసా? ఆడవాళ్ళని తీసుకుంటే, వాళ్ళు ఆఫీసులో ఎవరితోనో ప్రేమలో పడతారు. ఆఫీసు పనికి అది కొంత అటంకం కలిగిస్తుంది. అతనవాళ్ళ చెప్పి, ఇంటికి ఒక ఏదైనా తిరగకుండా కొంటర్ని తీసే. వాళ్ళకి తెలియని



"అనుతీర్చులు నెక్కలర్లాప్పోయాడుతో పుష్పాల్ గుబాళించి నర్వుచోట"

ఫోటో: ఎ. వి. రామయ్య

ఆదర్శాలు ఆచరణాలు

మళ్ళీ పెంపరతిగా ఇంటికొళ్ళనివ్వాలి ఆడవాళ్ళని పెట్టుకుంటే ఈ కష్టమంతా భరించాలి."

"అసలావెంత పరిపోన పాత్రులయ్యారు" అంది అనంత.

"అది కాదు అనంత్. స్త్రీలు సహజంగా సుకుమారులు. వాళ్ళని కష్టపెట్టడం భావ్యం కాదు. కష్టపడి ఆర్జించటం పురుషుడి బాధ్యత. సంసారంలో సుఖం, శాంతి సృష్టించటం స్త్రీ బాధ్యత."

"నేను ఒప్పుకోను. విదేశాలలో స్త్రీలు పురుషులతో సమానంగా పని చెయ్యటం లేదూ."

"నువ్వు ఆలోచించేది అంతవరకే. అక్కడ జీవితం చాలా యాంత్రికంగా గడిచిపోతుంది. వ్యక్తిగతమైన అనుబంధాలు తగ్గిపోతాయి. ప్రపంచంలో ఇంత నాగరికత సాధించింది ఏమిటికి? తిండి సుఖం, నిద్ర సుఖంలేకదూ. నాగరికత, సంస్కృతుల ముఖ్య ఆశయాలైన శాంతికీ, జ్ఞానానికీ దూరమైపోతున్నాము."

"కాని మీరు ఆడవాళ్ళ వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని గురించినప్పుడు, ఆర్థికంగా అస్వతంత్రుల్ని చేసినప్పుడు ఆడవాళ్ళు ఉద్యోగం చేస్తామనక తప్పదు."

"ఊఁ. ఈ చదువులు తెచ్చిన మార్పు ఇదంతా. నాకు మన సాంప్రదాయాన్ని విస్మరించటం ఇష్టంలేదు. అనంత్. పాశ్చాత్యంగా కొంతకొస్తున్న మార్పుల్ని మనమంతా గుడ్డిగానే అనుసరిస్తాం. దానికే ఫాషన్ అంటాము. కాని నువ్వు ఎప్పుడైనా ఆలోచించావా. ఆడవాళ్ళ చదువులు ఏ ప్రయోజనానికి దారితీస్తాయో. చదువుకుని సంస్కృతి పెంపొందాక వ్యక్తిత్వమని, ఆశయాలని ఏర్పడతాయి. మాతృత్వం, గృహిణీత్వం అభిలషించే స్త్రీలో ఉండే త్యాగగుణం, ఔదార్యం, సహనానికి బదులుగా వ్యక్తిత్వం నిలబెట్టుకుని, తన అభిప్రాయాల కనుగుణంగా నడుచుకోవాలనే దృఢబుద్ధి కలిగినప్పుడు స్త్రీ భర్త అలవాటులలో తృప్తిపడలేదు. ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి, వ్యక్తిగత స్వాతంత్ర్యం కావాలి. ఇప్పుడు చదువుకున్న ఆడవాళ్ళలో కలిగిన చైతన్యమే యిది. మనం వద్దనుకున్నా ఆపలేము. ఇకముందర ఆడవాళ్ళు కూడా ఉద్యోగం చేస్తారు. కాని పరిణామం ఏమిటంటే మన సంప్రదాయాలు క్షీణించి రష్యా అమెరికాలలాగ సాంఘిక వ్యవస్థ మారిపోతుంది. కుటుంబాల్లో వ్యక్తుల మధ్య అనుబంధం తగ్గిపోతుంది. అందరూ ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ యాంత్రిక జీవితానికి అలవాటు పడతారు. ఈ నాగరికత మనకీ కూడా వచ్చేస్తుంది. దీనిని ఆపలేనని తెలిసి కూడా. ఈ మార్పును ఆపలేను, సంప్రదాయాల్ని వదలకూడదనే నేను ప్రయత్నిస్తాను."

నిజమే అనంత ఎప్పుడూ ఈ విషయాన్ని గురించి తీవ్రంగా ఆలోచించలేదు. తన చదువు, సంస్కృతి ఆమెలో కొన్ని అభిప్రాయాల్ని కలిగించాయి. వాటిని పెద్దవాళ్ళ తొందరపాటు భావమే కాని, ఇంత ఆలోచన అనంతికెప్పుడూ కలగలేదు.

"స్త్రీవిద్యతో హిందూదేశ స్వభావమే మారిపోతుందన్నమాట" అనుకుంది. భర్త చెప్పినమాటలు విస్మయాన్ని కూడా కలిగించాయి. విశాల నయనాలతో అతనిముఖంలోకే చూస్తున్న అనంత బుగ్గమీద చేతితో మీటి 'ఇంకెప్పుడూ ఉద్యోగం చేస్తాననకేం. నా సర్వస్వం నీదికదూ" అన్నాడు ఆనందరావ్. అనంతకి తనేదో తప్పు చేసినట్లనిపించింది ఆక్షణంలో. మరుక్షణంలో ఆమె నేదో మధురపారవశ్యం అలుముకుంది. ఆమెలోవున్న అనంతృప్తి అభిలాషలు వాని క్రింద అణిగిపోయాయి.

అనుకున్నాడు మధ్యాహ్నం పోస్టుమాన్ వచ్చి ఒక శుభలేఖ అందించాడు. అది అనంత స్నేహితురాలు సరళ పెళ్ళి శుభలేఖ.

"కట్నమెంత?" అన్నాడు ఆనందరావ్.

అనంత నవ్వుతూ "మునలాగ ఏమిటికి వాళ్ళు కట్నం తీసుకోరట. లాంఛనంగా ఇచ్చింది తీసుకుని, ఇంకా అమ్మాయికి నగలు పెడతారట" అంది.

"అయితే అవద్దతే బాగుందికదూ" అని ఆనందరావ్ కూడా నవ్వాడు.

"ఏదీ శుభలేఖ ఇట్లా గియ్యి" అని సుభద్రమ్మగారు శుభలేఖ తీసుకుంది. చదివాక, "భామిన్ అని ఉంది. క్రిస్టియన్సా ఏమిటి?" అంది.

అత్తగారిముగ్గుట పెళ్ళికి వస్తే ప్రశ్న ఎట్లా ప్రారంభిస్తుందో అని ఆలోచనలో పడింది అనంత

"అయితే, ప్రెజెంట్ కొన్నావా?" అని అడిగాడు.

"ఊఁ ఉంగరం తీసుకున్నాను" అంది అనంత.

"సరి, పంపించమంటావా?" అన్నాడు ఆనంద్.

"ఎంగకూ, నేను వెడదామనుకుంటున్నాను పెళ్ళికి. పొద్దున్న మెయిల్లో వెళితే ముహూర్తానికి ఉండి రాత్రికి వచ్చెయ్యొచ్చు."

"ముహూర్తం పెట్టేసుంది! రింగ్ మార్చుకోవటం లేదూ!" అన్నాడు ఆనందరావ్.

"అవేమ మారాం" అని అనంత అంటుంటే,

"తర్వాతోటగా పెళ్ళి అవాళ్ళికివాళ్ళి దమేమిటి. ఉంగరం కొన్నావన్నావు. దానిని పోస్టులో పంపించు. ఉత్తరం వ్రాయి. చాలు." అంది సుభద్రమ్మగారు. అనంతి ఇంకేమీ మాట్లాడకుండా అక్కడ నిలబడకుండా గదిలోకి వెళ్ళింది సూట్ కేసుని బల్లమీద పడేసింది. తను పెళ్ళికి వెడదామనుకుంటుంది. భర్త ఏమంటాడో కాని. అతని అభిప్రాయం తెలియకుండానే అత్తగారు వద్దంది భర్త అయితే ఎట్లాగో ఒప్పించి ఉండేది. కాని అత్తగారు ఏమైనా వద్దంటే ఆపని చెయ్యలేదు అనంతి.

అనంతి పెళ్ళికి సరళ వచ్చింది. సరళ తండ్రికి రైల్వే ఉద్యోగం. అప్పుడు సరళ తల్లిదండ్రులతో కలిసి ఊళ్ళు చూడటానికి వెళ్ళింది అనంత పెళ్ళి అని తెలుసుకోగానే, ఆ ప్రయాణం సగంలో ఆపి వచ్చేసింది అనంతికి చాలా సంతోషం కలిగింది.

"నీ పెళ్ళికి తప్పకుండా వస్తాను. ఎక్కడ ఉన్నా వస్తా"నని మాట యిచ్చింది సరళ.

అత్తగారికి ఏమని చెప్పటం! స్నేహంలో ఉన్న అనుబంధం తనకి బాధ కలిగిస్తుంది. కాని అది ఆవిడకి ఎట్లాగ అర్థమవుతుం ?

రెండు రోజులు గడిచాయి. ఆనందరావ్ ఈ విషయం ఏమైనా అంటాడేమో, వెళ్ళమంటాడేమోనని ఎదురు చూసిన అనంతికి నిరాశే కలిగింది. ఉంగరాన్ని పోస్టులో పంపించమని ఇస్తున్నప్పుడు కూడా ఆనందరావ్ "పెళ్ళికి వెళ్ళాలని ఉందా?" అనైనా అడగకపోవటం అనంతికి బాధ కలిగించింది.

"అర్థం చేసుకోగలుగుతుంటారు కాని. తనకి ఇంత అనురాగపాత్రురాలైన నాలో ఈ క్షణంలో కలుగుతున్న బాధ లేశమైనా గ్రహించలేకపోయారు కదా! ఏమనురాగాలు, ఏమనం చేసుకోవటాలు!" అని అనుకుంది అనంతి ఒక విధమైన అభిమానం తోకత్తి అతి సేపట్లో విముఖత కూడా కలిగించింది.

నాలుగు రోజులు గడిచాయో లేదో, అనంతి మనసుకి బాగా లేదే ఇంకొక విషయం తెలియపడింది. ఆ యేడు పంటల మీద ఆదాయం ప్రతియేటికంటె అధికంగా వచ్చింది.

మధ్యాహ్నం భోజనాలు అయ్యాక ముగ్గురూ కొంతసేపు కబుర్లు చెప్పుకుంటూ పెద్దహాలులో కూర్చోవటం అలవాటు.

"ఈ యేడు డబ్బుకూడా ఎక్కువ వచ్చింది. మనవడిని ఇవ్వబోతున్నందుకు అనంతికి ఒక వెయ్యి ఇద్దామనుకున్నాను. దానికి ఇష్టమైంది ఏమి కొనుక్కున్నా సరే" అంది సుభద్రమ్మగారు. ఆమెలో కోడలి మీద ప్రేమ, మనవడు పుడతాడనే ఆనందంకూడా తొణికిసలాడుతున్నాయి.

"మంచి బహుమానమే కొట్టావు సరి ఏం కొనుక్కుంటావో చెప్పు. ఆడవాళ్ళు ముందరనుంచే ప్లాన్ వేసుకుంటుంటారు; ఒక వేళ డబ్బొస్తే ఏంచేద్దామా అని."


"నేనింకా ఏమీ ఆలోచించుకోలేదు" అంది అనంతి భర్తని చూసి.

కాని ఆనందరావ్ అనంతి కళ్ళకి చూసి "తరవాత చెప్పుదువులే" అనుకున్నాడు, రాత్రి భోజనాలయ్యాక "వెన్నెలగా ఉంది కొంచెంసేపు డాబామీద కూర్చుందాము." అన్నాడు ఆనందరావ్. అనంతికూడా ఆ అవకాశం కోసమే ఎదురు చూస్తోంది.

"వెన్నెలలో తెల్లటివాళ్ళు ఇంకో అందముగా కనిపిస్తారట. నిజం కదూ. ఈ చల్లని వెన్నెలలో నీ మనసులో కోర్కె ఏమిటో ఇప్పుడు నాతో చెప్పు. అనంతా" అన్నాడు ఆనందరావ్. "చెప్పమంటారా! నిజంగా తీరుస్తారా?" అంది అనంత అనురాగంతో నిండిన కళ్ళల్ని అతనివైపు సారిస్తూ. "ఊఁ" అన్నాడు ఆనంద చెప్పమన్నట్లు.


"మన మిద్దరం కాశ్మీర్ వెళ్దాం"

కొన్ని నిముషాలు ఆనందరావ్ మౌనంగా కళ్ళప్పగించి పోయాడు అనంత ఇటువంటి కోరిక కోరుతుందని అతడు అనుకోలేదు.



'కిలకిలకిల కలకూజిత
నవోదయ విహంగమా''

ఫోటో: ఆర్. ఉదయభాస్కర్,



★ ఆదర్శాలు ఆచరణలు ★

అప్పుడాయన్నుంచి తేరుకొన్నాక "మళ్ళీ ఇటువంటి కోరిక కోరకూ తనుకోలేను. నాలో ఏదో కొరతున్నంటూ తనుకున్నాను. కానీ నాకూ సంతోషంగా వుంది అనంతా! తప్పకుండా వెళదాం. వెన్నెలలో జాబిల్లో కి వెళ్లాలి" అన్నాడు ఆనందరావ్. అనంత చాలా సంతోషించింది.

అనుకున్నట్టూ మధ్యాహ్నం అనంత వడు కొని ఏదో పుస్తకం చదువుతోంది. సుభద్రమ్మగారు అక్కడికి వచ్చింది.

"జానకి రేడిగారు కబురుచేసింది, కొత్త రకం కార్ లెస్ వచ్చిందట. ముత్యాలు. కెంపులు ఇంకా ఏవేవో వరుసాలు చేసి చేసింటట."

మీకుకంటలవిత్తే అవుకుందట దగ్గరగా. నీవు వచ్చిగే తీసుకో." అంది.

అనంత తేచి కూర్చుంది కొల్లగా. ముందర నవ్వవచ్చింది అనంతకి. "నాకు నెక్లెస్ అక్కరలేదుకదా" అని. వెంటనే భయంకూడా వేసింది, ఆ నెక్లెస్ తీసుకో వలసివస్తుందా అని అనుమానంతో.

"ఎప్పుడు వస్తాడు?" అంది.

"మధ్యాహ్నం. ఇక్కడికి పంపిస్తానని ఆవిడ కబురుచేసింది."

నెక్లెస్ నిజంగానే బాగుంది. అనంత కూడా ఆ మాట ఒప్పుకుంది. తరువాత అనంతరావ్ కి సుభద్రమ్మగారు చూపించి నప్పుడు అతను అనంతని పిలిచి,

"మరి నెక్లెస్ కొనాలా? కాశ్మీర్ వెళ దామా?" అన్నాడు.

కొంచెంసేపు ఊరుకుని,

"కాశ్మీర్ వెళదాం" అంది అనంత.

"ఏమిటి?" అని ప్రశ్నించింది సుభద్రమ్మగారు. ఆవిడకి కాశ్మీర్ వెళ్ళటం ఏమిటో అర్థం కాలేదు.

"కాశ్మీర్ వెళదామనుకుంటున్నాం అనంత. అదే అనంత కోరికట. నెక్లెస్ కూడా వద్దంటోంది" అన్నాడు ఆనందరావ్.

సుభద్రమ్మగారి ముఖంలోకి కోపంగా ఒక అలోచనా, నిగ్రహం వచ్చాయి. "అదేం కోరిక! ఒక చీర నగ అనీ కాదు. ఉంటారు కొంత. కేవలం కాశ్మీర్ వెళ్ళాలి అంటారు కాని, వెలుగు ఉన్నమనిషి అంతదూరం ప్రయాణం చేయక్కర్లేమిటికి కొండలమీదకి కొండమీదకి పోవాలని నేనూ విన్నాను, ఇప్పుడు అనంతని పంపటం ఏ విధంగానూ మంచిది కాదు. దగ్గరా, దూరా... పదిహేను రోజుల ప్రయాణం ఉంటుంది. ఉహూ, ఎంతమాత్రం వీలుకాదు అనందూ" అంది.

అనంత చాలా నిరుత్సాహపడిందని అవిడ గ్రహించింది.

"మళ్ళీ ఇంకోసారి అనుకొని నా కోరిక చెప్పారు పెద్దవాళ్ళం చెప్పినా మా అనుభవాలన్నీ మనకు మంచికే. అని అర్థం చేసుకో. ఇప్పటి స్థితిలో అంత ప్రయాణం, ప్రయాణ మళ్ళీ ఓర్చుకోలేవు" అంది.

అవిడ కాస్త కొద్దిగా చిరునవ్వు కొంది.

"ఇప్పటినుంచే పాపాయి నిన్ను కదల నివ్వడం లేదు చూడు" అని ఆనందరావ్ హాస్యం చేశాడు.

కాని అనంత బాధని ఏదీ తగ్గించలేదు.

"ప్రకృతికూడా ఆడవాళ్ళని బానిసలుగా సృష్టించింది. ఆడవాళ్ళు మగవాళ్ళతో ఏ విధంగానూ సమానం కాదు" అనుకుంది.

అనంతని పురిటికి పంపమని సుభద్రమ్మ గారికి అనంత పుట్టింటి నుంచి ఉత్తరం వచ్చింది. అనంత వెళ్ళింది.

"మాతువు అత్తవారింటికి వెళ్ళినా, పెద్దవాళ్ళు దూరంగా ఉన్నా, అందరి జాడలా నిన్నే చూసుకుంటున్నాను. త్వరలో మనవడిని ఎత్తుకునిరా. జాగ్రత్త" అని మరీ మరీ చెప్పి దాచింది.

అనంత పుట్టింటికి వచ్చింది. ఉయ్యాల లో ఏడుస్తున్న పిల్లవాడిని చూస్తూ 'నదిక ఏదయ్యా" అంది.

"ఉద్యోగం చేస్తోందిగా" అని జవాబిచ్చింది తల్లి. అనంతకి తల్లి ఉత్తరాలలో కొనసమాచారం రాస్తుంది. ముఖ్యంగా కొడుకు విషయం విషయాలేమీ అవిడ రాయదు.

"ఎప్పటినుంచమిటి?" అని తిరిగి ప్రశ్నించింది అనంత.

"ఏ, ఎప్పుడో పోయింది గా. ఆ పిల్ల కాలేజిలో టీచర్ గా చేరింది. అప్పుడే రెండు నెలలయింది." అందావిడ. పిల్లవాడు ఏడుస్తున్నాడు.

"ఎవరికోసం అన్నా" అంది అనంత.

"ఉహూ, వాడికోసం ఆయాని పెట్టింది. వాళ్ళమ్మ. తను లేకపోతే ఏంచేసేది అదిగా ఎత్తుకోవటం. నానీ" అంది. అనంతకి నవ్వు వచ్చింది. బహుశః తల్లికి వినుం ఉద్యోగం చెయ్యటం ఇష్టం లేదు కాబోలు అనుకుంది. అనంత కాన్పు కడుపులో వచ్చే టప్పటికి తల్లి మనవడిని తల్లో వేసుకుని ఊపుతోంది. తండ్రి కుర్చీలో జేరబడి మంచి నీళ్ళు తాగుతున్నాడు.

"ఆయా ఇంకా రాలేదా అమ్మా" అని ప్రశ్నించింది అనంత.

"వాళ్ళ పెండ్లాం ఇల్లాగే అప్పు

రిస్తాయి. నేను లేకపోతే ఇంకేగా మరి. ఎంత కష్టపడుతున్నా, మనకోసం కొంత తెంపుకోలేము" అంటాడిడు.

అనంత తండ్రి నవ్వుతూ "తన కిష్టం లేకుండా కోడలు ఉద్యోగం చేస్తోందని మీ వదిమీద కోపం మీ అమ్మకి. నువ్వు లేక పోతే, ఆయా లేకపోతే, వాడిని నర్సింగ్ హోమ్‌లో పెట్టి ఉద్యోగానికి వెడుతుంది" అన్నారు. భార్య పక్షం తిరిగి.

"అది వాళ్ళ ఖర్మ" అంది కన్నీళ్ళు పెట్టు కుని అనంత తల్లి.

తల్లి చేతిలో పిల్లవాడినందుకుని ముద్దు పెట్టుకుంది అనంత.

అనంతకి విమల చిన్నప్పటి స్నేహితు రాలు. విమలది చాలా సరళమైన స్వభావం. అంత అందగత్తె కాకపోయినా ఆక ర్షణీయమైన రూపం. అన్నయ్యకి ఈ సంబంధం వచ్చిందని తెలియగానే అనంతకి చాలా సంతోషం కలిగింది. "విమల చాలా మంచి పిల్ల. బాగుంటుంది. తప్పక చేసుకోవాలని" తల్లితోటి, అన్నయ్యతోటి మరీ మరీ చెప్పింది.

విమల ఇంకా కాలేజీ నుంచి రాలేదు. అనంత ఆలోచిస్తోంది, "విమల ఎంతో మారి ఉంటుంది. ఉద్యోగం ఎందుకు చేస్తోంది! అమ్మకి ఇష్టంలేదు కాబోలు. అన్నయ్య అభి ప్రాయ మేమిటో" అని.

విమల వస్తూనే "వచ్చావా! అనుకున్నా నులే. నేను వచ్చేటప్పటికి ఇంట్లో వుంటావని. బాగున్నావులే. మరి పాపాయి ఏది" అని ఆప్యాయంగా పలకరించింది.

విమల సరదాగానే ఉంది అనుకుంది అనంత.

అన్న వదినగార్ల సంసారం చూస్తూనే ఉంది అనంత.

పొద్దున్న లేచి విమల ఒకగంట పిల్ల వాడితో గడుపుతుంది. తరవాత కాలేజీకి వెళ్ళటానికి తయారవటంతో సరిపోతుంది. భోజనంచేసి వెళ్ళి మళ్ళీ సాయంత్రమే కాలేజీ నుంచి రావడం. పాలు పట్టడం ఆయాపని. అనంత తల్లి పట్టుదలగా మనవడి పోషణ విషయంలో కాస్త కూడా శ్రద్ధ కలిగించుకోదు. సాయంత్రం ఇంటికి వచ్చాక అన్నయ్య వదినకలిసి కాఫీ తాగు తారు. మళ్ళీ రాత్రి భోజనాలయ్యేదాక పిల్లవాడిని చూసుకుంటుంది. తరవాత ఆయాకి అప్పగించి, కాలేజీ వర్కు చూసు కుంటుంది. పడుకోగానే నిద్రపోవడానికి లేస్తుంది. అంతా టైమ్‌ప్రకారం నడు స్తుంది.

అనంత ఒకరోజు పిల్లవాడేడుస్తున్నాడని ఎత్తుకోటానికి వెళ్ళింది. అక్కడ అనంత అన్నగారు చొక్కాకి గుండీ కుట్టుకుంటు న్నాడు.

"నేను కుట్టి పెడతానుకదూ అన్నయ్యా" అంది అనంత.

"ఫర్వా అవసరం వచ్చినప్పుడు నేనేగా కుట్టుకోవటం" అన్నాడతను నవ్వు మొహంతో.

"వదినకు తీరకపోతే అమ్మని కుట్టిపెట్ట మనకూడదూ" అంది అనంత.

"కోడలు వచ్చాక కూడా అమ్మకి పని చెప్పటమేమిటి? విమల అన్నీ తనే చేసు కుంటుంది కాని, తనకి ఓపికుండదని నేనే నా పనులు అప్పగించను. మొదట విమల ఉద్యోగం చెయ్యటం నాకూ ఇష్టంలేక పోయింది కాని, ఇప్పుడు ఇష్టంగానే వుంది. అన్ని పద్ధతి ప్రకారం జరిగిపోతాయి విమల కూడా సమర్థురాలు" అన్నాడతను.

"అన్నయ్య చాలా మంచివాడు. అతని సహకారమే లేకపోతే వదిన ఉద్యోగం చెయ్యగలిగేది కాదు" అనుకుంది అనంత.

"సాయంత్రమే విమలతో" అంది అనంత.

"అన్నయ్యగుండీలు తనే కుట్టుకుంటుంటే పాపం జాలివేసింది వదినా" అని.

ఆమాటలకి విమల గట్టిగా నవ్వుతూ "ఆ మాత్రానికే జాలిపడితే నేనిట్లా ఉద్యోగం చెయ్యగలనా" అంది.

"అన్నయ్యకి ఇష్టమేనటగా" అంది అనంత.

"ఆ ఇష్టమే. ఈ పరిస్థితికి రావటానికి ఎన్ని కన్నీళ్ళు, ఎన్ని అంతర్యుద్ధాలు జరి గాయో. ఉద్యోగం చేస్తూ సుఖంగా ఉన్నా ననా! ఒక క్షణంలో మనసుకి ధైర్యం చిక్కుతుంటే మరు క్షణంలోనే అది క్రుంగి పోతుంది."

"నువ్వు ఉద్యోగం చేస్తావని నేను ఎప్పుడూ అనుకోలేదు విమలా" అంది అనంత. మామూలుగా అనడానికి, స్నేహంగా మాట్లాడేటప్పుడు విమల అనీ పిల వటం అనంతకి అలవాటు.

"నాకా ఉద్దేశం ఉండేది కాదు కాని, కొన్ని పరిస్థితులలో ఆ ఉద్దేశం కలగటమే కాక ఉద్యోగం చెయ్యటం అవ సరమనిపించింది."

కొంచెంసేపు ఆగాకుని విమల చెప్పటం మొదలు పెట్టింది. "మీ అన్నయ్యది అది ఒక రకపు స్వభావం. నాకు విచిత్రంగానే అని పిస్తుంది. ఆ మనిషిని ఎటువంటి భావాలు కదిలించవు. జీవితాన్ని గురించి ఊహలు ఉద్దేశాలు ఉన్నట్లు కనిపించవు. ప్రతిరోజూ ఒకేలాగ గడిచిపోయినా ఆయనకి విసుగు లేదు. స్నేహితులు అక్కరలేదు. అది ఒక ఒంటరి ప్రపంచమనిపిస్తుంది. ఆ స్వభావం నా స్వభావానికి ఎంతో దూరం. అది అట్లా ఉంచు ఆయన విషయాల్లో నాకే మాత్రం జ్ఞానంలేదు విమర్శించటానికి, నా ఉద్దేశాలు

(44-వ పేజీ చూడండి)



కూరెళ్ళ శివశర్మ

బృందావన విహారపర్వము 5

యమునా వీచి మృదంగ వాద్యములు ప్రోయన్
తీరగోపాలురూర్జమనోజ్ఞ ధ్వనితంబు గేయముగ
వంచక్ కాళియవ్యాళ
భోగ మహోరంగ తలంబునం దనుగతిన్
కంజాతనిర్మల పాదుకము
లొప్పాద్భుత లీలమైవరగ
దివ్యశ్రేణి చూచెన్ దివిన్.

—హరివంశము

మడుగులో వున్న చల్లగాలితో పన్నగ పోరాటం ఘోరంగా సాగుతోంది. కాళీయుడు మొదట ఒంటి తలతో వచ్చినవాడు అప్పుడు తన పడగలన్నీ విప్పి కృష్ణునిమీదకు విజృంభించాడు. తన పడగలన్నీ విచ్చి, మొత్తం ఆకాశాన్ని ఆకాశాన్ని ప్రమింగివేద్దామన్న రీతిలో నాలుకలు చుక్కలు మిటలుతున్నాడు. తన మిక్కుటపు కోరలు తెరిచి, విషప్రచిమ్ముతూ అన్ని దిశలలోను ప్రసర్పిస్తున్నాడు. వాడి చూపుల ఉగ్రంపు కనులతో ఆకాశంలో, భూమిమీద, పర్వతాల మీద, చరాచర జీవకోటిమంతా ఆ రీతిలో భీతిల్లేట్లు చేస్తున్నాయి. వాడు ఒక్క విధంగా వుండటంలేదు. తన శరీరాన్ని మొత్తంగా త్రిప్పుతూ యమున అంతా తానే నిండిపోయినట్లు, జగత్తు అంతా నిండిన వానిమీద రెచ్చిపడి రొచ్చిన కోపాన్ని ప్రదర్శిస్తున్నాడు. వాడు భూరికి బుస్సలు కొడుతున్నాడు. భూత్కారాలు చేస్తున్నాడు. అవి వాడు పొగలు ఉమ్ముతున్నట్లు వున్నాయి. బ్రహ్మాండాన్ని అదరగొడుతున్నట్లు వున్నాయి. కాలసర్పమైన తన కాయాన్ని పెంచి వాడు కృష్ణ పద్మాభిరాముడైన శ్రీ కృష్ణునిపై భయంకరంగాను పోరాటం సాగిస్తున్నాడు.

ఇంతసేపుగా జరిగిన పోరాటం ఒడ్డునవున్న బలరామునికి శ్రీ కృష్ణుని శివలీలగా కన్పించింది. ఇప్పుడు ఇక అసలు పోరాటం ప్రారంభం అవుతున్నది. కాళీయుని జిగుజోళ్ళనుండి విషాన్నలు బయలుదేరాయి. వాడి కన్నులు నిప్పులు కురుస్తున్నాయి. మడుగు మాత్రంగా వున్న గోపాలగోపాలీ లోకం అక్కడ నిల్వలేకపోయింది. కాళీయుని పళ్ళు, ముద్రలు, భృత్యులు, భృత్యుల పళ్ళు, విష సంభవమైన అగ్నులను ఘోరంగా ముఖద్వారాలలోంచి వమనం చేస్తూ కృష్ణునిపై విరుచుకుపడుతున్నారు. కృష్ణునికి వున్నవి రెండు చేతులా! వేయిచేతులా! కృష్ణునికి వున్నది ఒక్క శిరస్సా! వేయి శిరస్సులా! సహస్రశీర్షా. సహస్రాక్షుడు, సహస్రపాత్తు, అయిన పురుషుని పోల్కి శ్రీకృష్ణుడు ... నాలుకలను నాముల పాలు చేస్తున్నాడు. నాయులు కృష్ణుణ్ణి భోగబంధనంలో బంధించాలని నానా యామలు పడుతున్నాయి. కాళీయుడు గోపాలబాలునిపై కసితో,

పాదని, అతనికి తప్పుకొక్క లేక కటచి, తెలిపి యున్నవి ఉగ్రరోషంతో విజృంభించాడు. గోపాలకృష్ణుణ్ణి అపాదమస్తకం భోగబంధనగా చుట్టేశాడు. పూర్వాధ్యాయంలో మహోగ్రమైన ఇది చేత ప్రయోగింపబడిన ప్రబలభోగిముద్రాస్త్రంచేత కూడా కొంత పాటు నిబద్ధమైన మూర్తిగా ఇప్పుడు ఆ కాళీయునిబంధనాలకు ఎంత పట్టాగా అన్నట్లుగా, శ్రీ కృష్ణుడు ఆ కాళీయభుజంగపు అంకె అంగాలు పూర్ణంచేత పూర్ణం పొందాడు. కాళీయభుజంగముభోగనిబంధనంలో చిక్కుపడ్డాడు. సిద్ధమతి లోపల మెసలక పొత్తిపై పెనగి మొత్తం కదులేపన్ని తీసి ఆత్మలోకి ఇట్టే దయార్ద్రుడు గాని, తేటపోతే, శ్రీ కృష్ణ డేమిటి, ఈ పాదల పాములను చిక్కడం ఏమిటి అనుకున్నారు అందరూ. కాళీయుని చుట్టాలు, కొలవు, కొంతలు, పుత్రులు నైన దుర్గమార్గాలు ఎన్ని వున్నాయో, అన్ని ఇప్పుడు భోగబంధనంలో చిక్కువున్న శ్రీ కృష్ణుని, అఖిలతి మొరకి, చుట్టుముట్టి, పటిభిమానకంపులతో కాట్లువేస్తున్నాయి. విషాగ్ని జ్వాలలు పిక్కటిల్లగా అకలంకంకతో సర్వగోగోపాలప్రాణపదాన్ని, కృష్ణుణ్ణి, కాటుపెట్టాయి. కృష్ణునికి చేతులు ఆడటంలేదు. చరణాలు కదలడం లేదు. పలకం ఉడిగిన పర్వతంలాగా శ్రీ కృష్ణుడు, చేతనం ఉడిగి ఆ భోగబంధనంలో చిక్కుకుపోయినాడు. భుజంగమూల ఆ భోగ భోగశాసనంతో కృష్ణుణ్ణి గాలియాడకుండా చేస్తున్నాయి. గోపాలగోపాలీలోకంలో ఆక్రందనాలు మిక్కుటమైనాయి. "హా! కృష్ణా! హా! కృష్ణా! ఇంకా ఎక్కడి కృష్ణుడు! కృష్ణుడులేని వ్రజం ఎందుకు! మనం కూడా ఈ మడుగులో పడి ఈ సర్పాలకు ఆహారం అయిపోదాము. పదండి. సూర్యుడులేని దినం, చంద్రుడులేని రాత్రి, వృషభంలేని గోవు, వత్సంలేని ధేనువు, ఎట్లా లేవో. అట్లాగే మనమూ లేము. కృష్ణుడులేని వ్రజం కాంతిలేనిది, ప్రాణాలులేనిది, భర్తలేనిది, విద్యలేనిదయిపోతున్నది. ఎవ్వరు మమ్మల్ని రక్షిస్తారు! రామా! నువ్వు బలభద్రుడవే! అట్లా మానం అవలంబించావేమయ్యా తండ్రీ! ఇప్పుడు ఈ ఆపదనుంచి మమ్మల్ని రక్షించేవాళ్లు ఎవ్వరు!" అంటూ దారుణంగా విలాపం చేశారు.

బలరాముడు అప్పుడు వారిదగ్గరకు వచ్చాడు. అతని ముఖం చూడానికి వీలులేనిదిగావుంది. అమిత తేజంతో వెలుగుతోంది. అతనిలో ఇక ఆపదఅన్న భావంలేదు. వీరు దుఃఖిస్తున్నారన్న బాధలేదు. అతడు నవ్వుతూ వారిదగ్గరకు వచ్చాడు. వచ్చినవాడు ఎవ్వరిని పలకరించలేదు. ఎవ్వరితోను మాట్లాడలేదు. వచ్చినవాడు వచ్చినట్లు తిరిగి వెళ్లిపోయినాడు. రోహిణి అతని ముఖాన్ని పరీక్షగా చూచింది. నందుడు అతని ముఖాన్ని పరీక్షగా చూచాడు. వారిద్దరూ పోతున్న అతణ్ణి చూస్తూ చేతులెత్తి నమస్కారంచేశారు. బలరాముడు వారికి దూరంగావున్న ప్రదేశానికిపోయి నిలబడినాడు. అతడు ఇప్పుడు వారికి కన్పించడంలేదు. అతడు నిలబడిన దిక్కునుండి ఏదో వెలుగు మాత్రం వస్తున్నది. కన్పిస్తున్నది. అతడు ఎవరితోనో గట్టిగా మాట్లాడుతున్నట్లు వుంది. కాని ఏమి మాట్లాడుతున్నది విన్పించడంలేదు. అతని రూపం అప్పుడు వరమదురాసదంగా వుంది.

ఏకభావశరీరస్థుడు, ఏకదేహం ద్విధాకృతిగా అవతరించిన వాడు సంకర్షణుడు అప్పుడు కృష్ణుణ్ణి సంబోధించాడు. మధుర గంభీరస్వరంతో ఇటూ అన్నాడు: కృష్ణా! కృష్ణా! నువ్వు మనోవాదివి. గోపాలలోకానికి నందవర్ధనుడివి. ప్రభూ! విశ్వాని రక్షించ పెట్టడం కోసం, లోకహితంపావర్ధనంకోసం, ఇట్లా ఈ మానుష భావాన్ని మాటపెట్టుకొని, అవతరించావు. ఇప్పుడు నీవు నీ మహామహిమను బుద్ధి తలంపక, ఈ ఆపదకు ఇంత ప్రక్కడనూ, దీనికి పొందడమూ, ఎంతమాత్రం మెచ్చుకోదు. ఇక్కడ నీ జన అనుంగులందరు, ఆర్తితో కలంగిపోతున్నారు. కృష్ణా! వీళ్లు నీకు కన పడటంలేదా! నువ్వు మానుషజన్మం ఎందుకు ఎత్తింది మరిచిపోతున్నావా! ప్రభూ! నువ్వు కేశవుడవి. అనంతుడివి. జగద్గురువు నాభివి. జగత్తులో సర్వము ఒక్కడి అదుపున పాలి నీమీద ఆధారపడివున్నది. నీవు కర్తవి. అపహర్తవి,

తైళిలో కాన్నీ కాపాడేవాడివి. త్రిగుణాతీతుడివి. జగత్తు యొక్క భారాన్ని తొలగించడం కోసం, జగన్నాథుడవు, నీవు, కృష్ణుడవై, అవతరించావు ఇంద్రుడితో సహా రుద్రులూ, అగ్ని, వసువులు, ఆదిత్యులు, మరుత్తులు, అశ్వినులు, అంతా నిన్ను, అచింత్యుణ్ణి, యోగులై చింతచేస్తున్నారు. నీవు జగన్నాథుడవి. జగత్కర్త, జగత్తు యొక్క భారావతరణార్థం నీవు, నేను, మర్త్యులమై అవతరించాము. మనుష్యలీలలో మనము కొంగుతూ వుండగా చూచి ఆనందించడానికి, భజించడానికి, బృందారకులు బృందావనంలో గోపకులై, గోపికలై అవతరించారు. వీరంతా అప్పుడు నీకు బంధువులు. ఇప్పుడు నీకు బంధువులు. నాకు బంధువులు. బంధువులను ఎంతమాత్రం ఉపేక్ష చేయరాదు. దర్శితం మానుషో భావః దర్శితం బాలచాపలం తదయం దమ్యతాం, కృష్ణ! దుష్టాత్మా దశనాయుధః."

భుజంగపరివారితుడైన బలభద్రుని మాటలు విని శ్రీకృష్ణుడు ప్రసన్నవదనంగా మందస్మితం చేశాడు. ఒకసారి శరీరాన్ని విదిలించి భోగిబంధనంలోంచి బయటపడ్డాడు. రెండు చేతులు చాచి కాళీయుని ఐదు శిరస్సులలో మధ్యమమైన శిరస్సును పట్టుకొని ఒక్క దూకులో దాని శిరస్సులపై అధిరోహించాడు. ఇది అంతా ఎట్లా జరిగిందో, ఆ కాళీయుడుగాని, అతని భార్యలుకాని, బంధువులు, బిడ్డలు, భృత్యులుగాని తెలియలేదు. ఒడ్డున వున్నవారికి ఇదేమిటో అసలు అర్థం కాలేదు. శ్రీకృష్ణుడు కాళీయుని తలలపై ఉద్ధతమైన నాట్యాన్ని సాగిస్తూవుండడం మాత్రం అంతా చూశారు. ఆ నాట్యం ఒక్క పద్ధతిని అనుసరించి సాగడంలేదు. బహువిధాలుగా సాగుతున్నది. శ్రీకృష్ణాంఘ్రి నికుట్టనాలను కాళీయుడు తట్టుకోలేకపోతున్నాడు. భ్రాంతి, రేచకము, అంచితము, దండపాదము మొదలైన పదకుట్టనవిన్యాసాలలో కాళీయుని ఆ భోగరంగం తరంగాలు తిరుగుతున్నవి. అంతర్భ్రమరి, కేదార భ్రమరి, అలగ్న భ్రమరి, ఉచిత భ్రమరి, చిత్ర భ్రమరి, చక్ర భ్రమరి, విపరీత భ్రమరి, తిర్యగ్భ్రమరి రీతులలో శ్రీకృష్ణుడు కాళీయుని ఆ శతఫణామండలం మీద భ్రమరీనృత్యం కొనసాగిస్తున్నాడు. అంతలో రేచక నృత్యవిలాసాలు ప్రదర్శిస్తున్నాడు. స్ఖలితములుగా పాదములను చలితములుగా చేస్తూ, ఒక పార్శ్వంనుండి ఇంకో పార్శ్వానికి కదులుతూ, ఒక్కసారి ఏకపాదస్థితుడై, ఇంకోసారి రెండుపాదముల తోడి, రేచకనృత్య విన్యాసాలు చూపిస్తున్నాడు. అంతలో అంచిత నృత్యగతులకు దిగుతున్నాడు. మడమమీద నిలచి, అంగుళులను అంచితముగా వుంచి, పదతాడన విశేషములచేత కాళీయుని తలలు నొక్కుతున్నాడు. ఇంకోసారి ఒకసారి మడమలను ఎత్తుతూ, అంగుళులను వక్ర నృత్యం చేస్తున్నాడు. ఇంకోసారి ఒకసారి అంగుళులను అణుస్తూ, మడమలు ఎత్తి గెంతుతున్నట్లు గెంతులు వేస్తున్నాడు ఇంకోసారి దండపాతగతులతో కాళీయుణ్ణి శిక్షిస్తున్నాడు. నాట్యంచేస్తూ నాట్యంచేస్తూ, నూపురాలతో పాదాన్ని పాదాత్తుగా ముందుచాచి, తలనుకొట్టి, అంతలో ఆ కాలును వెనక్కు లాగుతూ, విచిత్రమైన నృత్యవిశేషంతో కాళీయునికి ఏది ఏమిటో తెలియనిపరిస్థితిని కల్పిస్తున్నాడు. కాళీయుడు శ్రీకృష్ణుని తన తోకతో కొట్టడానికి ప్రయత్నించాలని అనుకొని, తోకను పైకెత్తి కదల్చగా, ఆ కృష్ణుడు దాన్ని తన చేతులతో పట్టుకున్నాడు. ఆ తోకను పట్టుకొని, నాతి ఐదు శిరస్సులను పటుపాద నిపాతాలచేత నొచ్చిపోయేట్లు తాడనం చేశాడు. ప్రళయకాలంలో కేళీతాండవవిధాయకుడైన ధూర్జటివలెనే కాళీయుని భోగరంగం మీద కృష్ణుడు తాండవం సల్పుతూవుంటే చూస్తున్న సర్వగోపాలక బృందారకలోకము జయపెట్టింది. జయగీతాలు పాడింది. నాట్యా



★ హరివంశం

దరుని పాదఘాతనగతులు వేలవేల భంగుల్లో కాళీయుని శిరస్సులను ఛిన్నం చేస్తున్నాయి, ఫణాభృత్ ఫాలస్ఫటామండలం కొంగిలిపోతోంది. మణులు చెదరిపోతున్నాయి. ముఖాలు నెత్తురులు క్రక్కుతున్నాయి. కోరలు నుగ్గవుతున్నాయి. బలం తరిగిపోతోంది. తేజు క్రుక్కిపోతోంది. ఇంద్రియాల పవు డక్కిపోతోంది. ఊర్పులు ఎక్కువౌతున్నాయి. గుట్టుసురుదక్క తిక్కిన గట్టితనం అంతా సడలిపోతోంది.

అప్పుడు ఆ కాళీయుని భార్యలను, ఆ తమ భర్తను చూడగా జాలివేసింది. శ్రీకృష్ణుని తాండవం చూడగా భయం వేసింది. తమ పసుపుకుంకుమలు ఏమైపోతాయోనన్న భీతి కల్గింది. అప్పుడు వారు శ్రీకృష్ణుని సంబోధించి ఇట్లా ప్రార్థించారు; ఇట్లా అర్థించారు: "భగవన్! నీవు ఎవరవో తెలిసింది. నీవు సర్వజ్ఞుడివి. పరంజ్యోతివి. పరమేశ్వరుడివి. అవ్యయభవుడవు, విభుడవు అయిన నిన్ను స్తోత్రం చేయడానికి దేవతలే చాలనప్పుడు మేము, నాగజాతి స్త్రీలము, ఎట్లా చాలగలం! అఖిల మహీవ్యోమజలాగ్ని పవనాత్మకమైన బ్రహ్మాండం నీలో అల్పాల్పమైన అంశం మాత్రమే అవుతున్నది. అటువంటి నిన్ను, పరమ అల్పులము, మేము, ఎట్లా సంతోషపెట్టగలం! యోగులైనవాళ్ళు నిత్యం నీ స్వరూపాన్ని స్మరించి చింతచేసి కూడా తెలుసుకోలేకపోతున్నారు. భగవంతుడా! నీవు పరమార్థానివి. అణువుకన్నా సూక్ష్ముడివి. స్థూలముకన్నా స్థూలుడివి. నీకు మేము తల వంచి నమస్కరిస్తున్నాము. బ్రహ్మ సృష్టికర్త అని, అంతకుడు హర్త అని అంటారుగాని, భగవన్! అది నిజం కాదు. నీవు కర్తవు. నీవు హర్తవు నీవు తప్ప అసలు ఇంకో దైవం అంటూ లేదు నీకు మేము నమస్కారం చేస్తున్నాము. స్థితిపాలనకార్యంలో నీవు మా భర్తను, ఈ కాళీయుణ్ణి, దండించడం న్యాయంగా వుంది నీకు ఈ మా భర్తపై కోపకారణం వుంది. అందువల్ల నీ మీద మాకు ద్వేషం లేదు. అయితే అనాథనాథా! మేము స్త్రీలము స్త్రీలను, మూఢులను, దీనులను, జంతువులను దయతో చూడాలని ధర్మాలు ఘోషిస్తున్నవి. సాధువుల క్షమణం అధికగదా! మమ్మల్ని నీవు రక్షించాలి. మా పసుపుకుంకుమలను రక్షించాలి. నీవు శరణు అంటున్నాము. నీవు క్షమాశాంతుడవు. జగత్తుకు ఆధారుడా! ఈ పాము నీముందు ఎంత? తేజమున పరమ అల్పబలుడు గదా! నీవు ఇంకా

వసంతాగమనం

పరిచయానుద్రిక్త పరిరంభనమయాన
బ్రియురాలి యెద చెమర్చించినంత
శీతోదకస్నానజాత సౌఖ్యము పైని
ముకుపుటాన జెమర్పు పుట్టినంత
పేరంటమున కేగు పిన్నబాలిక వాలు
జడ మల్లెమొగ్గ కన్పడిన యంత
వంగిన వేపకొమ్మం గావిచిగురిడ
పజ్జ యీనెకు బూత పట్టినంత

ఒకదినాన హఠాత్తుగా కోకిల కూహు
కుహూవు ప్రౌఢ్వైక్కి దూరపు గోననుండి
సాగి విన వచ్చినంత వసంతమరుగు
దెంచె నను మధురోహ స్ఫురించెలోన.

—విశ్వనాథ

* * *

ప్రఫుల్లచూతాఙ్కురతీక్ష్ణ సాయకో
ద్విరేఫమాలా విలస ద్ధనుర్గుణః,
మనాంసి వేద్ధుం సురత ప్రసక్తి మ్
వసన్తయోద్ధా సముపాగతః ప్రియే.
ద్రుమాః సపుష్పాః సలిలం సపద్మం
స్త్రియః సకామాః పవనస్సుగన్ధిః,
సుఖాః ప్రదోషాః దివసాశ్చ రమ్యాః
సర్వం ప్రియే చారుతరం వసన్తే.

—కాళిదాసు.

ళ అనేకం సాగిస్తే, ఆయన సహరిస్తాడు. మేము వివశలమైపోతాము. భగవంతుడా! నీవు కూడా క్రీతిక్షమాలు వున్నాగా? నీవు మా హాయిని తలిగావా? నీవు భువనాధీశ్వరుడవే! అల్పవీర్యుడైన మా భర్తను మాకు కాకుండా చేస్తావా? జగత్స్వామి! మా మొర ఆలించు, మాకు పతిభిక్ష పెట్టు. భువనేశా! జగన్నాథా! మహాపురుష పూర్వజా! ప్రాణాం స్త్యజతి నాగోయం, భర్తృభిక్షాం ప్రయచ్ఛనః! వేదాంత వేద్యా! దేవేశా! గుణత్రయ వివర్జితా! ప్రాణాంస్త్యజతి నాగోయం భర్తృభిక్షా ప్రదీయతాం!!"

కాళీయుని భార్యల మొరను భగవంతుడు ఆలించాడు. ఆయన నాట్యం ఉపసంహరించుకుంటూ నిర్విరామ ప్రహారంతో ఆయన శాంతించాడు. కాళీయుడు తెప్పరిల్లుకున్నాడు. విగతబలంతో భక్తితో వినమితుడైనాడు. తానుకూడా భగవంతుణ్ని ప్రార్థించాడు. దేవా! దేవాదిదేవా! శరణు! నీవు అష్టైశ్వర్య సంపన్నుడవు. నేను పరమ అల్పుణ్ణి. నేను నిన్ను ఎట్లా స్తుతించగలను? నాకు అది ఎట్లా చేతనవుతుంది? నీవు పరుడవు. పరమకర్తా ఆద్యుడవు. పరాత్పరుడవు పరమకర్తా పరుడవు. అట్టి నిన్ను నేను ఎట్లా సంతోషపెట్టగలను? నీవు ఏకైక భువనాధ్యక్షుడవు అఖిలజగత్తు నీవే. ఉపాసనాపరులు నిన్ను కల్పనామయాంశుణ్ణి చేసి ఆరాధిస్తారు. నేను ఏమి చూసి నిన్ను సంతోషపెట్టగలను? నీవు పరబ్రహ్మరూపుడవు. బ్రహ్మ మొదలు త్రిదశేశ్వరునిదాకా వున్న దేవగణం, నీ పరమార్థాన్ని తెలుసుకోలేక మతిపోతున్నదంటే, అల్పులలో అల్పుణ్ణి, కట్టి అనదవునైనను, నేను, నిన్ను ఎట్లా తెలుసుకోగలను? అంతా నిన్ను అర్చిస్తున్నారు. స్తుతిస్తున్నారు నేను అటువంటి ప్రయత్నం విడిచిపెట్టదగినవాణ్ణి కాను. నన్ను నీవు కృపామూర్తిమైన దృష్టితో వీక్షించి రక్షించవలసినదే. భగవాన్! నేను పాపజాతికి చెందినవాణ్ణి సర్పాన్ని. క్రూరుణ్ణి. క్రూరమైన జాతిలో నీవు నాకు జన్మ కల్పించావు. ఆ జాతి స్వభావాన్ని నేను నీయందు చూపించాను అది అపరాధం అవుతుందనుకోలేను. ఈ సర్పాన్ని సృష్టించేటప్పుడు నేను చెప్పుకోవడం దేనికి? జాతి స్వభావ ధర్మాలన్నీ నీవలన గదా సృష్టి అవుతున్నది! నన్ను నీవు ఏ జాతిలో పుట్టించావో, ఏ రూపం ఎత్తించావో, ఏ స్వభావం సమకూర్చిపెట్టావో, అదులో, పరమేశ్వరా! ఎక్కడా సాధుత్వం లేదు. దుష్టుని దండించడానికి అవతరించే నీవు, భగవన్! స్వభావంచేత దుష్టుడైన నన్ను దండించడం న్యాయంగా నేవుది. అజ్ఞాని అయిన నన్ను ఇట్లా దండించి, స్వామి! నన్ను రక్షించావు అంతకంటే నాకు కావలసిందిలేదు. నేను ఇప్పుడు హతవీర్యుణ్ణి హతవిషుణ్ణి నీచేత దళితుణ్ణి నాకు ప్రాణభిక్ష ప్రసాదించు. ఏమిచేయమంటే అది చేస్తాను."

భగవంతుడు కాళీయునియందు ప్రసన్నుడైనాడు. అతణ్ణి కరుణార్ద్రమైన దృష్టితో అవలోకించాడు. ఇట్లా ఆజ్ఞ ఇచ్చాడు: "సర్పా! నీవు ఇక ఇక్కడ వుండకూడదు. యమునా జలాలను వదిలిపెట్టి వెళ్ళిపో. సపుత్రపత్నీకంగా, సభృత్యంగా, సముద్ర జలా

★ హరివంశం ★

...లలో ప్రవేశించు. నీవు గరుడునివలన భయం ఇక వుండదు. నీ శిరస్సుపైన నా పాదాలు అంకితాలై వున్నాయి. పన్నగరిపుడైన సుపర్ణుడు ఇక నిన్ను ముట్టుకోడు. పరిహరిస్తాడు. ఇంతకాలం నీవు ఈ యమునా మడుగులో వున్నందువల్ల, ఇక్కడి జలాలు విషాలై పోయినాయి. ఇప్పుడు ఇక అవి నిర్విషాలవుతాయి. ఇకముందు నీవుగాని, నీ చుట్టాలుగాని, పక్కాలుగాని, ఈ ప్రాంతాలలో ఎక్కడైనా కన్పించారో, వారి పని, నీ పని కూడా పడతాను. ఇక కదులు. ఇదే నేను ఇస్తున్న వరం."

భగవంతునిచేత అనుజ్ఞాతుడై కాళీయుడు పంచమూర్ధాననంగా ప్రణామం చేసి, సపుత్రపత్నీకంగా, సభృత్యబాంధవంగా ఆ మడుగులోంచి కదిలిపోయినాడు. కాళీయుడు కదిలిపోగా శ్రీకృష్ణుడు తీరం చేరుకున్నాడు. కృష్ణుని ఈ అద్భుతకర్మను చూచి గోపకులు, గోపికలు విస్మయులై పోయినారు. అతనికి ప్రదక్షిణం చేశారు. నందగోపుడు, భక్తితో కౌగలించుకున్నాడో, ప్రేమతో కౌగలించుకున్నాడో, కృష్ణుణ్ణి కౌగలించుకున్నాడు. రోహిణి అతని ముఖాన్ని ఎత్తి ముద్దు పెట్టుకుంది. బలరాముడు నవ్వుకుంటూ వచ్చాడు. యశోద ఆనందానికి అంతులేదు. "నా తండ్రీ! ఏది నీ ముఖం? ఏవీ నీ కళ్ళు! ఏవీ నీ కాళ్ళు! ఏవీ నీ చేతులు! నా తండ్రిని ఆ పాములు కరిచాయనుకున్నారటమ్మా! ఛీ! అవి నా తండ్రిని ఏమి చేస్తాయి. నేను చెప్పడం లేదు. నా తండ్రి నాకూయి రొప్పుడు అలిస్తానమ్మా" అంటూ ఆనందాన్ని నందగోప నందనుని మీద వర్షించింది. కృష్ణుడు ఆమెను కౌగలించుకున్నాడు. "అమ్మా! ఏమిటిదంతా?" అన్నాడు. యశోద పదిపిడికిళ్ళ ఇంత ఇసుక చేతిలోకి తీసుకొని, కృష్ణునికి దిగతుడిచి నీళ్ళలో పడవేసింది. నందుడు "ఓసీ! పిచ్చిదానా!" అన్నాడు. "నందయ్యా! నువ్వు, నేను పిచ్చివాళ్ళం! దానికేమి పిచ్చి?" అన్నది రోహిణి. అంతా అప్పుడు ఆనంద తరంగాలలో తేలుతూనారు.

అప్పుడు గోపకులు నందుణ్ణి చూచి ఇట్లా అన్నారు: "నందుడా! నీవు ధన్యుడివి. అనుగృహీతుడివి. ఇటువంటి పుత్రుడు కలగడమే నీ అదృష్టం. ఎప్పుడైనా ఇట్టి సాహసాలు, ఇట్టి బలోద్ధతులు, ఇటి ధైర్యాలు విన్నామా! కన్నామా! ఎవ్వళ్ళ ఇక్కడ కన్నాము నందయ్యా! నీ కుమారుడు జగత్పూజ్యుడయ్యా! ఇతని మహిమచేత మన గోవులు, గోష్ఠాలు, సుఖంగా వర్ధిల్లుతాయి. ఇక గోపకోటికి నీ పుత్రుడే శరణ్యుడు. నీ పుత్రుడే పతి."

కృష్ణుణ్ణి, ప్రభుణ్ణి, ఆయతలోచనుణ్ణి, తిరిగి ప్రదక్షిణించి ఇల్లా అన్నారు: "కృష్ణా! మేము అడవి పుట్టిన మ్లేచ్ఛులం. నీవు ఇంతవరకు జరిపిన అద్భుతాలు చూచి ఏమో అనుకున్నాము. ఇప్పుడు మాకు అర్థమైంది. నీవు నిగూఢ దివ్య ప్రభావినట్టున్న మహా భూతమవు. ఇంతకాలం ఎరుగలేకపోయినాము. నీవల్ల మా ఆపదలు తీరాయి తీరుతున్నాయి. తీరనున్నవి."

కృష్ణుడు మందహాసం చేశాడు. "అయ్యా! మీరు నన్ను ఏదో గొప్ప చేస్తున్నారు. బురదపామును ఒకదాన్ని చంపలేక, అది తప్పించుకుపోతూవుంటే చూస్తూ పూరుకున్న నేను వీరుణ్ణి ఏమిటి? మీ మాటలు నాకు ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నాయి. మీ ఆశీర్వచనం అంటూ లేకపోతే ఈ అనద పామును కూడా నేను ఏమీ చేయలేకపోయేవాడిని. దీనికి నన్ను ఇంత గొప్ప చేయడం దేనికి? మీరు లేరే, ఆ పామును ఒక్క నిమిషంలో చంపివుండే వాళ్ళు. నేను మీ ముందు ఎంతటి? మీరు పెద్దలు; నేను అల్పుణ్ణి."

యమునమీద నుండి ఒక చల్లనిగాలి వీచింది. యమునలో ఒక తరంగం లేచింది. ఒడ్డుదాకా వచ్చి పరవళ్ళుపోయింది. ఒడ్డును తగిలి కిలకిలా నవ్వింది. ఆ నవ్వు ఫేనరూపం దాల్చి ఒడ్డును అంటుకుపోయింది. దూరంగా ఆవులు అంబారవాలు చేశాయి. కృష్ణుడు కలకలా నవ్వాడు. "ఓయి! కృష్ణయ్యా! ఓయి! మా కృష్ణయ్యా!" అంటూ గోపబాలకులు అరచి చుట్టూ మూగారు. "ఓహో! మన కృష్ణయ్యే నయ్యా!" అన్నారు. యమున శీతజలమై, ఆనందితా, మునిసేవితా అవుతూ జలజలా ప్రవహించింది. గలగలా ప్రవహించింది. గోవులు స్వతరధానికి పోయినట్లు గోపకులు బృందావనానికి బయలుదేరి వెళ్ళారు. ★

జానకి

ఎమ్.పార్వతి



పెద్దాపురం మరిడమ్మ తీర్థానికి జనం అంతా రెండెడ్ల బళ్ళమీద పక్క పల్లెటూర్ల నుంచి వచ్చిపడుతున్నారు. సుబ్బమ్మగారి యింటి అరుగుమీద వల్లూరు అద్దెకు మాట్లాడుకుని సామానుపర్చుకుని కూర్చున్నారు. రాత్రంతా జాగారం, పైగా యింట్లో పిల్లలు కోనేసుకున్నవులకి అంతులేదు. ఎక్కడికక్కడ చిల్లర 'ఫ్యాన్సీ కొట్లు' అయిపోయింది.

"పెద్దా!.. తమ్ముణ్ణి చంక నేసుకుని అలా పేటకెళ్ళిరా నాన్న కొట్టుదగ్గరికి వెంటకొని."

"నేను పోలేనమ్మా, అక్కడికి వెళ్ళిం తాకావుండి డక్కలు గిలకలు కొనాలంటాడు."

"అమ్మా...డక్క...అమ్మా. పూరే" అని ఏడుస్తున్నాడు చంటాడు. జానకి చంటాడ్ని చంక నేసుకుని గుమ్మందిగపోయింది.

"అమ్మాయీ!.. నువ్వలాగ పోవాలని కాదు. అక్కడ వయసులో మగవాళ్ళంతా పడదోసుకుంటున్నారు." అంది తాయమ్మ.

"నేను పోతూనే వున్నా అమ్మా..." అంది దీనంగా జానకి అమ్మ మొహంలోకి చూస్తూ. అమ్మ తడిచేంగుమీదికి వేసుకుంటూ చరచరా వంటింట్లోకి వెళ్ళిపోయింది. జానకి ఒక్కసారి తపటలు, తన మొహం అద్దంలోకి చూసుకుంది (కేవలం పదిహేనేళ్ళు) తాను చాలా పెద్దది...లోకంలో తనూ సిగ్గును అర్థంచేసుకొని తెల్పిపెట్టుకుంది. పొరుగింటి కిటికీలోంచి అంతా లీలగా కనిపిస్తోంది. మధ్యాహ్న రోడ్డుగుమ్మ చెట్టు కింద గాలికి లేచి ఆటలు చుంటోంది. చంటాడు యింకా ఏడుపు మానలేదు. పెద్ద పుస్తకాలన్నీ పర్చుకుని గుమ్మంలో కూర్చున్నాడు.

"తమ్ముడికి యీ అణాపెట్టి ఓ పెక్కు తెచ్చిపెట్టరా" అంది దీనకొంటుగావచ్చి, కంఠం రుద్ధమైంది.

"నువ్వెళ్ళాయి తీసుకురారాదా ఏంటి.."

"నేను పోను.." అని గదిలోకెళ్ళి మొహం చేతుల్లో దాచుకుంది.

* * *

జానకి మాటిమాటికి తోమిన అంట్లు గిన్నెల్ని తోలుస్తోంది. ఇవాళ పొద్దుట్నుంచి మనసులో ఏమీ బాగాలేదు. మరోకప్పుడైతే తుంగుర సినిమాకి, నాటకానికి పరిగెత్తేది. పెద్దమామయ్య కంఠం గట్టిగా వినపడుతోంది. భద్రుడంటే, భద్రుడు లాల్చీ తొడుక్కున్న కోపు మనిషి వచ్చాగా పోవుగా వుంటాడు.

"ఏదమ్మా అమ్మాయి... చెంబుతో నీళ్ళు అందుకో. కాళ్ళు కడుక్కుంటాను." అని కాళ్ళు చేతులు కడుక్కుని యింట్లోకొచ్చి

"ఏంటిరా, పిల్లలు అంతా కులాసాగా అన్నయ్యా?..."

"ఆఁ...అంతా కులాసాగా వున్నారు. ఆలంటున్నట్టు అందరికీ దగ్గులూ, రొంపలూ పట్టుకున్నాయి. కట్టెకి తీరాలు కొంచెం కార్యం మనుషులు అన్నీ తట్టుకు చేశారు, ఇల్లకొయ్య గాలికి, ఎండకి వాలిపోయే కాలం." అని గట్టిగా నవ్వాడు. ఆ నవ్వుకి జానకి అదిరిపడింది. ఎప్పుడూ యీ నవ్వు వింటూనే వున్నా యివాళ అదేంటో గుండెకి భయంగా వినిపించింది.

"నాకు ఆకలిగా లేదు అమ్మా" అంది. నాలిక్కి లాంటి వెలుగులో జానకి మొహం స్పష్టంగా కనిపించలేదు. తల్లి అంతలోనే వచ్చి చూసింది.

"ఏంటే...ఎందుకని తినవు? తలనొప్పిగా వుందా ఏం"

"ఏమీ లేదు..."

"మరి!..."

"నాకు తినాలని లేదు" అంది కొంచెం పొడుగ్గా అనుకుంటా.

రాత్రిపొద్దుపోయేదాకా పడిగాపులకి అమ్మ మంచంమీద కూర్చుంటూ నాన్నతో అంది.

"మీ అమ్మగారు పిల్లదాన్ని చూడు చేసి రాగా."

'ఏం...అటువంటివేమని ఆకు చేసిందం లే సమ్మకంగా లేదు."

"నాకు అన్ని కోట్లు పట్నంవాళ్లలాగ వింత నగలు తేవాలని వుంది. ఇవాళ గిల్లకాలిచేత పిల్లనెందుకో కుర్చోలేదు. పైగా రాత్రి నిద్దరిముందు చూస్తున్నది."

"ఒంట్లో బాగుండక పోతే చెప్పాలి గాని అలా చేస్తే ఎలాగ!"

"ముప్పాలకొద్ది విత్తనాలు ఆరాయించు కోగలం గాని, ఒక్కమాట ఆరాయించుకోలేము."

"అమ్మ దాన్ని ఏమి లేపిందా...?"

"పిల్లదాన్ని పాతిక్కేళ్ళ పిల్లని కట్టెలో పెట్టినట్టు చూస్తున్నారు. ఏంటా దానికి పన్నాలుగేళ్ళు లేవు"

జానకి యిప్పుడే హాయిగా గాలిపీల్చింది. తనతల్లి అమృతమూర్తి. పైగా యివాళ తనకి ఏమంత కష్టంగా లేదుగాని మొన్న మట్టుకు అందరి ఎదుట అంతమాటని ఎంత బాధనిపించింది. కిటికీలోంచి ఎదురుకొంప దీపాలు, మసకగా కనపడ్డాయి. ఆ వెలుగులో పక్కనవున్న పెద్ద మొహం స్పష్టంగా గోచరిస్తోంది, నిద్దట్లో ఏడుస్తున్నాడు. మధ్యాహ్నమల్లా పెన్ను కొనాలని మారాం చేశాడు. పెన్నుకి పదిహేను రూపాయలు కావాలి. నాన్న యిప్పుడు కొనన్నాడు. గోడకి ఆనుకుని కళ్ళు నులుపుకుంటూ చాలా సేపు ఏడ్చాడు. ఇంట్లో కాసింత అరకంలేదు, కొబ్బరితీతా పెట్టా యింట్లో అంటుకోవాలి



కొద్ది సన్‌లైట్ చాలా బట్టలను ఉతికింది
-అట్లు చేసినట్టిది దాని అధిక నురగ
SUNLIGHT
SOAP
SUNLIGHT
SOAP

జానకి

తిలంతా పేలు పోసుకున్నట్లు ఎక దురదగా వుంది. పెద్ద ఏడ్పుమాత్రం చేటే తనకి కడుపులోంచి పొంగి ఎత్తుకొచ్చింది. రాత్రి మామయ్యకు దబ్బున పాలుముక్కలు వేపుడు చేసి ముందుగా విస్తరివేసింది. తక్కిన వాళ్లందరికీ పొద్దుటి తోటకూర పులుసూ, ఊరగాయాను. ఒక్కొక్క చేటే బుర్రలో సినిమా రీళ్లలాగ తిరుగుతున్నాయి. హోటల్ దీపాలు ఆరిపోయాయి. అంతా చీకటయిపోయింది.

పెద్దమామయ్య గుమ్మందిగుతూ నాన్నతో అన్నాడు:

"అయితే పిల్లవాడిగురించి అన్నీ కనుక్కుంటారు!..."

"తప్పకుండా కనుక్కొ...." అని నాన్న గదిలోకెళ్ళారు.

ఆవేళ మధ్యాహ్నమంతా యింట్లో చాలా హడావుడిగావుంది. బజ్జీపిండి తడిపి పెట్టి బామ్మ అరటికాయ, వంకాయ సన్న ముక్కలుగా తరుగుతోంది. అమ్మ పెట్టి అడుగున దాచిన రూపాయ కొనుతీసి పెద్ద చేతులో పెడుతూ "అరమోద లేత తమలపాకులు, అరడజను అరటిపళ్లు, ఒక చెక్కపొడి పొట్లాం..." అని నుదుట చెయ్యి పెట్టుకుని యింకా కావలసిన సామాను జ్ఞాపకం తెచ్చుకుంటోంది.

"మధ్యాహ్నం బడికూడాలేదు. పొత్తు నాప్రాణం తీస్తున్నావమ్మా" అన్నాడు గుణుస్తూ.

"పెద్దా, ఇలాటికోజన జేమణ్ణీ తల్చుకుంటూ చేయాలి బాబూ...మనసులో ఏచికాకు, విసుగుపెట్టుకోకు నాయనా" అని తల నిమిరింది. జానకి మనస్తాపమంతా అయింది క్లౌజా ఖండువామీదికి వస్తు లేదు. ఇంతకన్నా మంచిబట్టలుమాత్రం ఎవరు తెస్తారు! ...అని తనలో నవ్వుకుంది.

మళ్ళీ యిన్నాళ్లూ అందరూ యుద్ధరంగంలో ఓడిపోయిన సైనికుల్లాగ డీలాపడిపోయారు. అమ్మకిమాత్రం ఏమాత్రం చలనం లేదు. యథావిధిగా అన్ని కార్యక్రమాలు నిర్వర్తించి పద్దులు రాస్తూ కూర్చుంది. జానకి అర్థంకాని వేదనతో మునిగిపోయింది. భూమాత తనని అథః పాతాళంలోకి అణచివేసినట్లయింది.

"నాన్న అలా ఎందుకురాలారమ్మా..." అంది తల్లి ముందు పీటకొళ్ళమీద కూర్చుంటూ. ఇలా అడగటానికి సిగ్గు కూడా వేస్తోంది. కాని యింక అడగకుండా వుండనూ లేకపోయింది.

"అందరూ అంతేనమ్మా. ఎప్పటికో ఎవరో మనకి అదృష్టం కలిసివస్తే ఉంది అనిఅంటారు. తీరికోసం నువ్వు దిగాలిపడిపోకు. ఇంకా నీతయినువాళ్ళు బడిలోకెళ్లి చదువుకుంటున్నారు. కాని, మా కొత్త నాతం లేదు. ఎవరో వచ్చి పెళ్లి మా బాధలు తీర్చుకుంటా మనుకుంటున్నాం. స్వార్థపరులం..." అని కంట తడిపెట్టుకుంది. ఇంతభాష అమ్మ ఎప్పుడు నేర్చుకుందో జానకి గ్రహించలేకపోయింది.

"కాదల్లే..." అని తలదించుకుందిజానకి.

"నీవల్ల మాకేం కష్టం లేదు జానకీ!.... ఈకష్టం రేపు మీపిల్లలకీ మిగులుతారు. ఇదంతా ప్రపంచ ధర్మం.. ఇంకవెళ్లి నీపని చూసుకో...." అంది చెయ్యిపట్టి పెట్టుకుని.

* * *

పెళ్లివారంతా హడావుడిగా పందిట్లో కొచ్చి కూర్చున్నారు. వియ్యంకుడు ఐదు వందలు మిగిలిపోయింది పనికిరాదని పట్టు పట్టాడు. జానకి తల్లి పెద్దమామయ్య చేతిలో కొత్తగా కొన్న రెండుజతల గాజులు, మెళ్లో రెండు పేటల గోవర్ధనం గొలుసుతీసి చేతిలో పెట్టింది.

"భగవంతుడా! ఈ పెళ్లి నిర్విఘ్నంగా జరిపించి నా పిల్లని ఆశీర్వదించు..." అని మొక్కరిల్లింది. జానకి కళ్ళనుంచి తనకి జ్ఞానం వచ్చిన యీ ఆరు సంవత్సరాల్నుంచి అనేక కష్ట సుఖాలు తిరిగాయి కాని ఇవాళ్టి రోజుమాత్రం తను ఎప్పటికీ మర్చిపోలేదు.

* * *

కండక్టరు ఈలవేశాడు బస్సు కదిలింది. జానకి తుదిసారిగా అమ్మని, తమ్ముళ్ని, పెద్దని చూస్తూ మొహపక్కకి తిప్పింది.

"మీవాళ్ల కోసం బెంగపెట్టుకోకు పాపం..." అని నవ్వారువారు.

"లేదు..." అని తలదించుకుంది.

"మా యింట్లో అలవాటు తప్పితే కాస్త కొంచెం కష్టంగా వుంటుంది. నాకు ప్రొద్దుటే స్నానం. మా అమ్మకి మడి ఆచారం అదీను."

"నాకేం కష్టంలేదు..."

"నా జీతంతో అందరూ బతకాలి. మా అన్నయ్య పనిమ్మడి రాలేదు. మా తమ్ముడి చదువు, చెల్లెళ్లు, వాళ్ళంతా..."

"నాకన్నీ తెలుసు.. మా యింట్లోనూ నాకు తమ్ముళ్లు అందరూ వున్నారు." అంది భర్త మొహంలోకి చూస్తూ.

'నాలాగ నువ్వు కష్టపడాలి ... మనకు పిల్లలుకల్గి పెద్దవాళ్ళయి మనకి అండగా వుంటేనా..." అని గట్టిగా నవ్వారు. ఆ నవ్వు జానకి హృదయంలో తరంగాలుగా పాకింది. ప్రపంచం, తీరుతెన్నూ అన్నీ అర్థం చేసుకోగలిగింది. ఇంతకన్నా తను ఎక్కడికెళ్ళినా ఏ ప్రతి ధ్వనులూ వినిపించవు.

పోనీ కానీలే...!

"వద్దు..." అని తలదించుకుంది.

"ఆ మాత్రం లేకనా భయపడుతున్నావ్! అవసరమైతే వందలకి వందలు తెచ్చి నీ ఒళ్లో పోయగలను......నాకు కావలసింది గౌరవం, మంచి, స్వచ్ఛత..." ఇంకా ఏదో చెప్పుకుపోతున్నారు. జనం గోలలో అవన్నీ కలిసిపోయాయి. రామచంద్రపురంలో బస్సు ఆగింది.... ☆



పురాణం సూర్య ప్రకాశరావు

వాన వెలిసింది

గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. చేతిలో పేక ముక్కలు సర్దుకుంటూ గంగాధరంగారు కిటికీలోంచి వీధివైపు దృష్టిమళ్ళించారు. వీధులన్నీ బురదతో చితచిత లాడుతున్నాయి. ఊరూనాడూ ఏకమైపోయింది నీటిజల్లులతో కదలలేని చెట్లకొమ్మల మీద రెక్కలార్చుకుంటూన్న పక్షులు పెద్దగా అరుస్తున్నాయి. నీళ్ళని చెదరగొడుతూ పరుగులెత్తే వాహనాల్ని తప్పించుకుంటూ బట్టలు మోకాళ్ళపైకి ఎగకట్టుకుని త్వర త్వరగా అడుగులు వెయ్యలేక బట్టలన్నీ తడుపుకుంటున్నారు జనం. ఎదురింటి మేడపైన కన్ను పొడుచుకొని పొద్దుకోసం తాపత్రయపడుతూంది ఓ ఇల్లాలు.

వాతావరణం ఎంతో హుషారుగా వుంది.

అక్కడున్న నలుగురూ నిశ్శబ్దంగా పేకముక్కలు విరుచుకుంటున్నారు. అందరూ ఆటపట్ల శ్రద్ధగల, దీక్షతోనూ వున్నారని చెప్పటానికి వాళ్ళు ఆత్రంగా, ఆబగా పేకముక్కల్ని విరుచుకుంటున్న భంగిమల్ని బట్టి చెప్పవచ్చు. అందరి ముందు చిల్లర డబ్బులున్నాయి. సిగరెట్టు పెట్టెలు, అగ్గిపెట్టెలు వాటిమీదున్నాయి. వాటికి ఓ చివర భద్రంగా పేర్చి వున్నాయి. అందరి చేతుల్లోనూ సిగరెట్లు వెలుగుతున్నాయి. పొగలు చిన్న చిన్న మేఘాలుగా తేలి తేలి కిటికీవైపు పరుగులు తీస్తున్నాయి.

'ఓహో! సిగరెట్టు కాలిస్తే ఇలాంటి వాతావరణంలోనే కాల్చాలి. ఆ మజాలో ఆ మజా ఇప్పుడే అనుభవించాలి' అంది ఓ కంఠం తేలిపోతున్న పొగమేఘాలవైపు చూస్తూ.

"ఏమి సుఖం! నాకింకా అప్పుడే కాదు. ఇలాంటి వాతావరణంలో ఒక కప్పు వెచ్చటి కాఫీ తాగి, బుగ్గని కొరికేట్టు దట్టించి పొగ సిగరెట్టు కాల్చాలి" అంది రెండో కంఠం అలవాటుగా జేబు తడుముకుంటూను.

"నామట్టుకు నాకు పేకాటలో వున్న మజా మరెందులోనూ కనిపించదు"—ఇక్కడ తిరిగి ముగ్గురి దృష్టీ ఆట నుంచి మళ్ళి పెడదారిన పడుతుందేమో అన్న ఆదుర్దా ఆ కంఠంలో ధ్వనించింది.

గంగాధరంగారు మటుకు పక్కనున్న కిటికీ ఓ పక్క మూసి ముఖం తుడుచుకుని, మిగిలిన ముగ్గురి చేతిలో ముక్కలవైపు దృష్టి మళ్ళించారు. ఆయన ముఖంలో ఏ భావమూ కనిపించకపోవటంతో తిరిగి ముగ్గురూ సంభాషణ పొడిగించక ఆటలో మునిగిపోయారు.


బయట మళ్ళీ జల్లు ప్రారంభమయింది. కరెంటు తీగలమీద చినుకులు చేసే శబ్దంతో పాటు 'దభీ దభీ'మంటూ ఎవరో ఆత్రంగా వస్తున్న చప్పుడు మెట్లపై నుంచి వినవచ్చింది.

ఒక్కసారి అందరూ పేకముక్కల్ని దించి అటువైపు తిరిగారు. పన్నెండు సంవత్సరాల కుర్రవాడు ఆత్రంగా గంగాధరంగారి ముందుకువచ్చి బిక్కముఖం వేసుకుని నిలబడ్డాడు.

"ఏరా! వచ్చావా?" అన్న ముక్క ఎవరినోటా వెలువడింది. కాని ఎవరి ముఖంలో కొట్టొచ్చినట్లు కనుపిస్తున్న భయాందోళనలు గమనించిన తర్వాత అంతా చురుకుని అతని ముఖంలోకి 'ఏమిటయింది?' అన్నట్టుగా ప్రశ్నార్థకంగా చూడసాగారు.

గంగాధరంగారు నోటిలోంచి చుట్టతీసి దాని నుసిని వేలితో రాలుస్తూ వాలుగా చూస్తూ 'ఎందుకురా వచ్చావు?' అని ప్రశ్నించారు. అంతవరకూ అతని పెదిమలు కదులుతున్నాయే గాని మాటమటుకు పెగలటం లేదు.

గంగాధరంగారి శిక్షణ అలాంటిది. బతుకుతెరువుగా ఇరవై సంవత్సరాలనుంచీ పని చేస్తున్నా ఒక్కనాడు ఒక్క కుర్రవాడు ఆ బెత్తం దరువుగా నసిలింది లేదు. ఆయన చేతిదెబ్బలు రుచి చూడని విద్యార్థి కూడా లేడు. బయట పిల్లల విషయంలోనే ఇలాంటి కఠినమైన వ్యక్తిత్వం ప్రదర్శించినప్పుడు ఇంట్లో పిల్లల విషయం వేరే చెప్పనక్కర్లేదు. తను అడిగేవరకూ ఎవరూ తనముందు నోరెత్తకూడదు. ఈ పద్ధతి అలవాటయే వరకూ ఆ యింటిపిల్లలు తిన్న దెబ్బలు అన్నీ ఇన్నీ కావు. అది చాటుగా ఏడుస్తుంది. ఇంతకూ గట్టింపు దెబ్బలు తింటూనే వుంటూ పిల్లలకి చాటుగా ఏడవటం తెలియదు. అక్కడే తల్లితో పాటు గోల పెడతారు. కేవలం ఈ శిక్షకోసమంటూ రెండుమూడు రకాల ఆయుధాలని ఆయన ప్రత్యేకంగా తయారుచేసి ఇంటిచూరులో వుంచారు. వాటికి దుమ్ముపట్టటం అంటూ ఎప్పుడూ ఉండదు. తన వర్గంలో ఉన్న అంతమందిలోనూ ఏ ఒక్కరిమీదో నిత్యం అవి ప్రయోగింపబడుతూనే ఉంటుంది. ఒక్కొక్కప్పుడు తెలియనిస్థితిలో శిక్షించినప్పుడు పిల్లలకు గాని, పెళ్ళానికిగాని గాయాలు విపరీతంగా తగిలినప్పుడు ప్రాథమిక చికిత్సగా ప్రయోగించటానికి కొన్ని మందులు ఆయన అలమారలో ఉన్నాయి. కొంత ఆలస్యంగా అయినా ఉద్రేకం కొద్దిగా తగ్గిన తర్వాత ఆ మందులు శ్రద్ధగా ఆయన ప్రయోగిస్తారు. అంటే తనలోని ప్రమాదకరమైన స్వభావం తనకి కూడా తెలిసే సమయాలు కొన్ని ఉన్నాయన్న మాట. కాని దురదృష్టవశాత్తూ ఆ పరిజ్ఞానం సర్వసాధారణంగా విశేషమైన నష్టం సంభవించిన తర్వాతనే ఆయనలో కలుగుతూంటుంది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని ఏం ప్రయోజనం!





★ జీవనగంగ ★

...గా చిత్రచూపులు చూస్తూ నిలబడిపోయి గంగాధరంగారు మరోసారి అదే ప్రశ్న వేసినతర్వాత జరుగుతున్న వ్యవహారాన్ని అదుపులో పెట్టుకుంటూ 'అమ్మ ఏడుస్తూంది' అని మటుకు చెప్పాడు.

"పడుకునివుందా, తిరుగుతోందా?"

"పడుకునేవుంది. పెద్దగా ఏడుస్తూంది. అన్నయ్య ఇంకా రాలేదు."

"నేను అడిగింది 'పడుకునివుందా తిరుగుతోందా' అని మటుకే. అప్పైన నేను అడగలేదు. అంతవరకే సమాధానం చెప్పాలి" అన్నారు గంగాధరంగారు కళ్ళు పెద్దవిచేసి.

అక్కడున్న తతిమ్మా ముగ్గురూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. పుత్రుడు కన్నీరు పెట్టుకున్నాడు.

"అయితే మన్యానేనేంటి?" అని ప్రశ్నించారు గంగాధరంగారు.

"డాక్టర్ని తీసుకురావాలి, మీరురండి."

"సరేపద" — పుత్రుడు పెట్టుకొంటూ నడిచి పక్కకి చూశాడు. గంగాధరంగారు కూచున్న చోటునుంచి లేవలేదు. ఆయన దృష్టి చేతిలో పేకముక్కలమీద లగ్నమయి ఉంది. ఆయనచేతిలో ముక్కలు సర్దుకుంటూ 'ఊఁ! కానివ్వండి. ఇప్పుడు ఎవరుతియ్యాలి" అంటూ హెచ్చరించారు.

సమాధానం రాలేదు. ఆయన పేకముక్కల్ని ముఖం మీంచి తప్పించి మళ్ళీ మరోమారు హెచ్చరిక చేశారు.

"ఆటసంగతి అలా ఉంచండి. ఇంటిదగ్గర సీరియస్‌గా ఉందని కబురువచ్చింది వెళ్ళిరండి. ఇలాంటి విషయాల్లో అశ్రద్ధగా ఉంటే కొంపలు మునిగిపోతాయి" అన్నారొకాయన.

"అంటే ఆమాత్రం నాకు తెలియదనా మీ ఉద్దేశం?"

"ఇక్కడ ఎవరి ఉద్దేశాలు ఏమిటి అన్నది ప్రశ్న కాదు. ముందు మీరు ఇంటికి వెళ్ళండి. తర్వాత మనం తాపీగా వాదించుకుందాం."

"ఇక్కడనుంచి వెళ్ళేటప్పుడు ఆలోచించి వెళ్ళాలి."

"నేను ఇక అవతల్కి లేవనండీ. ఇవాళ్టికి ఇక చాలిద్దాం" అంటూ అవతలివ్యక్తి పేకముక్కలు కిందపడేసి లేచినిలబడటంతో తతిమ్మా ఇద్దరు కూడా ఆయన్ని అనుసరించారు.

గంగాధరంగారు లేవక తప్పిందికాదు. అభిమానం దెబ్బతిన్న స్వరంతో "ఇకనుంచి నేను ఈ ఆటలకే రాదల్చుకోలేదు." అన్నారు గంభీరంగా.

పరిస్థితి కొద్ది క్షణాల్లో ఇంతవరకూ మునుగుతుందని ఊహించని తతిమ్మా ముగ్గురూ అదుపుకోసం "గంగాధరంగారూ! ఇంత చిన్నవిషయాన్ని ఇంత తీవ్రంగా తీసుకోవటం ఏమీ బాగులేదు. అందరూ మీ మంచికోరే చెప్పారు. అనవసరంగా ఉద్రేక పడకండి. ఇంటికి వెళ్ళి పరిస్థితి ఏమిటో కాస్త కనుక్కొని జాగ్రత్తపడండి. మనం మళ్ళీ వీలయితే రేపే ఇక్కడే కలుద్దాం." అంటూ అనునయంగా సర్దిచెప్పారు.

గంగాధరంగారు సమాధానం చెప్పకుండా గబగబా మెట్లుదిగి కిందకి వెళ్ళిపోయారు. ఆయన ఆశించినట్టుగా వెనకనించి అడుగుల చప్పుడు వినిపించలేదు. 'వాళ్ళు ముగ్గురూ మళ్ళీ కదిలేకపోయి వెళ్ళగా సిగరెట్టు పీలుస్తూ మజాగా ఆడుకుంటున్నారుకాబోలు' అనుకున్నారాయన బాధగా. ఎదురుగావున్న కిళ్ళీకొట్టం దగ్గరకివెళ్ళి రెండు చుట్టలు తీసుకుని అందులో ఒకటి జేబులో వేసుకుని రెండోది అంటించి పొగపీలుస్తూ మేడవైపు చూశారు.

కిటికీలోంచి సిగరెట్టుపొగ బయటికి రావటం ఆయన గమనించారు. మనసు అటువైపు మళ్ళుతున్నా అభిమానంతో తిప్పుకుని నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ ఇంటివైపు బయల్దేరారు.

గంగాధరంగారు ఇంటి దరిదాపులకి చేరేసరికి ఆయనకి ఎదురుగా చిన్నకొడుకు పరుగెత్తుకుంటూ వచ్చి ఏడుస్తూ, తల గోక్కుంటూ మళ్ళీ ఇంటివైపు పరుగెత్తాడు. ఇంటిముందు జనం గుంపుగా చేరి గుసగుసలాడుకుంటున్నారు. అందరి ముఖాలు విచారగ్రస్తంగా కనిపిస్తున్నాయి. ఆ జనం మధ్యనుంచి తోసుకుని గుమ్మంలో అడుగు పెట్టగానే ఆయన తల తిరిగిపోయింది, అడుగు ముందుకు వెయ్యలేకపోయారు. చేతులు పట్టుతప్పి గోడకు చారబడి అందరి ముఖాలూ గిలకడలేని చూపులతో పిచ్చిపిచ్చిగా చూస్తూ చతికిలబడిపోయారు.

ఇలాంటి ఘోరం జరుగుతుందని ఆయన కలలోకూడా అనుకోలేదు. అభిమానము, బాధ్యత. ప్రేమ ఉన్నచోట అలాంటి ముందుదృష్టి ఉంటుంది. ఆయన కాయింటు ప్రత్యేకంగా భార్యమీద ఎన్నడూ అభిమానమూ లేదు, ప్రేమా లేదు. అలాగే రోజులు వెళ్ళిపోతున్నాయి. ఆమె జీవించి ఉన్నంతవరకూ ఆమె గురించి ఆయన ఎన్నడూ ఆలోచించలేదు. ఏమీ బాధపడింది లేదు. సానుభూతి అంతకుముందే లేదు. కాని ఇవ్వాళ భార్యమృతకళేబరాన్ని, చుట్టూ వికుకు వికుకు మంటూ కూర్చుని ఉన్న పిల్లల్ని చూసేసరికి ఆయనలో పెద్ద కదలిక ఇతిమిదమని తేల్చిచెప్పలేనిది కలిగింది. అది మార్పుకాదు, దుఃఖం అని చెప్పటానికి లేదు. ఒక అనిశ్చిత స్థితి.

"సలక్షణంగా పిల్లజల్లాతో కాపురం చేస్తున్న తల్లికి ఇంతలో ముంచుకురావాలా? రామ...రామ..."

"ఆడదాని జన్మ అడివిలో జన్మలాంటిది తల్లీ. మృత్యువుతో పెనుగులాట. అదృష్టవంతులకి కాన్పు గండంకాదు. ఇలాంటి దురదృష్ట వంతురాలు బలయిపోయింది."

'అసలు డాక్టరు ప్రతిసారీ చెప్పారండీ"

"ఏమని?"

అంతా మనిషిచుట్టూ మూగిపోయారు.

గంగాధరంగారి దగ్గరకొంతమంది చేరారు. వాళ్ళ అనునయవాక్యాలు, వాళ్ళసపర్యలూ పోయిన వ్యక్తిగురించి వాళ్ళు చేసే ప్రశంసలూ. పిల్లల గురించి వాళ్ళు ప్రదర్శించే జాలి ఆయన్ని కదల్చలేకపోయాయి. ఆయన ఉలుకలేదు పలుకలేదు. అలా రెప్ప వెయ్యకుండా ఆకాశంవైపు చూస్తూ ఉండిపోయారు.

"ప్రతిసారి కాన్పు పోయినప్పుడే ?" జబ్బు సోకింది. అప్పుడే ఇల్లాలు వచ్చి బ్రతికింది. 'ఈసారికి కాన్పుగండం. ఇంకోమారు కాన్పువస్తే మనిషి బ్రతకదని' డాక్టరు ఖచ్చితంగా చెప్పారు. మన బ్రతుకు పశువులకంటే కనాకష్టం అయిపోయింది కదండీ." (గొంతుతగ్గించి) "ఆపరేషను అదేదో చేయించినా తప్పించుకున్నా ఈ ఘోరం జరిగేది కాదు. రామ! రామ!"

ఆ మనిషిదృష్టి గంగాధరంగారివైపు మళ్ళింది, అందరూ ఆయనవైపు తిరిగారు.

అక్కడ శోకంతో బరువుతో చితకబడుతోంది. వచ్చిన వాళ్ళంతా శవాన్ని సమీపించి ఆపాదమస్తకం ఒకమారు పరికించి రెండు కన్నీటిచుక్కలు విడిచి వెనక్కి మళ్ళుతున్నారు. శవానికి అటూ ఇటూ వికారించిన ముఖాలతో కూర్చునివున్న పిల్లల్ని ఇరుగు పొరుగు ఆడవాళ్ళు దగ్గరికి తీసుకున్నారు.

పెద్దకొడుకు ఎక్కడికి వెళ్ళాడు అన్న ప్రశ్న వచ్చింది. "...." అని

డాక్టరు: నీబిల్లు 10 రూపాయలండోయ్!

రోగి: అయ్యబాబోయ్! 10 రూపాయలెందుకండీ! నిన్నటివారం మాఇల్లు సున్నంకొట్టించటానికి 8 రూపాయలే ఇచ్చాను.

సమాధానం చెప్పాడు రెండో కుర్రాడు.

"చాలా బాగుంది. నిండు మా లా తి ని ఇంట్లో వదిలి ఆ యన చదువుకీ, ఈ యన ఉద్యోగానికీ వెళ్లారన్నమాట. ఎంత న్యాయం!" ఎవరో కసిగా అన్నారు.

"ష్! మన కెందుకు వూరుకోండి."

"ఊరుకోవటం ఏమిటండీ. ఇంత నిర్లక్ష్యంగా ఎవరైనా ఉంటారా అంట?"

"ఇదో రకం."

"బాగా చెప్పారు."

చిన్న ఘర్షణ రేగింది. అభిప్రాయాల్లో తేడాతో అక్కడి జనం గింజుకుంటున్నారు. ఒక పెద్దమనిషి అందర్నీ సద్దుబాటు చేశాడు.

ఉన్నట్టుండి సందడి అణిగిపోయింది. గుమ్మంలో పెద్దబాబు నిలబడి శవంవైపు చూస్తున్నాడు.

ఎవరూ ఆ పరిస్థితిలో అతన్ని పలకరించలేకపోయారు. ఇంటాయన సమీపించి "నాయనా జరిగిందేదో జరిగిపోయింది. ముందు జరగవలసింది చాలా వుంది. నువ్వు ధైర్యంగా వుండాలి" అన్నాడు.

"జరిగిపోయిందా?" అన్న ముక్క మల్లిబాబు నోటవెంబడి వచ్చింది.

"ఆఁ. జరిగిపోయింది"

"ఎందుకు జరిగింది?"

"ఆ ప్రశ్నకు ఎవరు సమాధానం చెప్పగలరు నాయనా. ఆమె ఋణం తీరిపోయింది. అవిసిపోయిన ఆవిడ వెళ్లిపోయింది."

"ఎక్కడికి వెళ్లింది?"

"ఏమిటి నాయనా ఈ ప్రశ్నలు?"

"నేనేం ప్రశ్నలు వేశాను?"

ఇంటాయన మల్లిబాబు వెన్ను తట్టి రెక్క పట్టుకుని పక్క నున్న అరుగుమీదకు చేర్చి "నువ్వు కాసేపు కూర్చో. నీమతి స్థిరంగా లేదు. కాసిని మంచినీళ్ళు ఇస్తాను తాగు."

మల్లిబాబు శరీరమంతా అంత చల్లదనంలోనూ తడిసిన బట్టలన్నీ ముద్దయిపోయాయి.

"పాపం! అబ్బాయి మనసు చెడిపోయింది. జాగ్రత్తగా చూడాలి."

గంగాధరంగారు తెప్పరిలి చుట్టూ మూగిన వాళ్ళని నెట్టుకుంటూ శవాన్ని సమీపించారు.

"మా నాన్నగారి దగ్గరికెళ్ళి కూర్చోండి బావ్యూ. వెళ్ళండి —" పిల్లలు నుదుటున అక్కడి నుంచి కదలలేదు. నాన్న తండ్రి వైపు భయంగా చూస్తూ ఉండిపోయారు.

ఆయన రమ్మని చేతులు చాచారు.

వాళ్ళు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

ఆయన చాచిన హస్తాలు వణుకుతున్నాయి!

అలకొమ్మలు కదిలి నీటి బిందువులు

అంతటి మీదా పడ్డాయి. ఆకాశం తెరిపిచ్చి పొద్దు కంటపడింది.

మల్లిబాబు స్మృతిలోకి వచ్చాడు. గొంతు బొంగురుపోయేలా రోదించాడు. శివైపు వరుగెత్తిపోయాడు వలుగుతూ అడ్డుపడ్డారు.

శవం ముఖంమీద కుంకుమ కరిగి చారలు కట్టివుంది. నలిగి వాడిపోయివుంది.

గొంతులో వూపిరి కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఇద్దరు పిల్లల్నీ దూరంగా తీసుకుపొమ్మని సంజ్ఞ చేసింది. నుదుటిమీద చెమట కారుతూంటే 'ఓ భగవంతుడా' అని మాటకు అవకాశిగింది. విడవు భూమిమీదకు భ్రాంతంగా వదిలింది. కాని చూసుకోలేకపోయింది. గుండెలు ఎగరేస్తాయి చూపు తేలిపోయింది.

బావుకు మనటానికి అయినవాళ్ళెవరూ అక్కడ లేరు. ఉన్నవాళ్ళు మాటకు నిశ్శబ్దంగా కన్నీరు కార్చారు. అది ఒక బాధాకరమైన విషయమే కాని గండమని డాక్టరు చెప్పినప్పుడు, ఆ విషయం భర్తతో చెప్పినప్పుడు ఆమె ముఖం చాటు చేసుకుని కన్నీరు కార్చింది; ఆమె మనసులో ప్రాణభయం పుట్టుకొచ్చింది. ఏమిటి చెయ్యటం? ఈ ప్రమాదం నుంచి ఎలా బయటపడటం? అన్న ప్రశ్నలు ఆమెలో పుట్టుకొచ్చాయి. కాని ఆ ప్రశ్నలు వెయ్యటానికిగాని, ఆ సందేహాలు తీర్చుకుందుకుగాని తగిన చనువూ లేదు, తెగింపు లేదు. ఆ భయం ఆ గుబులు మనసులో రాత్రి ధరవు శరీరం వణికించినప్పుడు తలెత్తింది. ఎందుకంటే చేసేది కళ్ళు చెమ్మగిలితే చాటుగా తుడుచుకునేది.

కాదని చెప్పలేక భయంతో బ్రతికి, ఏ ఘడియకో పవరి ఎదురుచూస్తూ ఇంత పసుపు ముఖానికి రాసుకుని, ఇంత కుంకుమ నుదుటన దిద్దుకుని అయినోతనంతో ఇలా వెళ్ళిపోయే అదృష్టం ఎంత మందికి పట్టుకుంటుందిలే అని మనసు సర్దుకోబోయి ఈ ఎంపునాలో నలిగి అమాయకత్వానికి బలిఅయిపోయింది.

'జరిగేదిదా జరుగుతుంది' అనే నిర్లిప్త భావానికి బలిఅయిపోయింది.

ఆమె కన్నుమూసింది. భోరుమని ఆకాశం మిన్నూ మన్నూ ఏకమయేలా ఏడిచింది.

2

అయిన వాళ్ళందరికీ కబురు అందింది కొంతమంది ఊళ్ళోగాలు రాసారు. మరీ దగ్గరి వాళ్ళు పిల్లాజెల్లాతో వచ్చారు. ఇల్లంతా చుట్టపక్కాలతో నిండిపోయింది గంగాధరంగారి చుట్టూ చేరిన బంధువులు ఆయనతో 'ఏ' వేవో చెబుతున్నారు. ముఖ్య గదులన్నీ ఆడవాళ్ళతో నిండిపోయాయి. ఇల్లంతా ముమ్మూర్త మూగరతో గరగర లాడుతోంది.

నిర్వచనం

శిష్య : వెనకటికి ఎవరో 'వనితాజనతా ఘనత' అని చేసిన ప్రయోగానికి నిర్వచనం ఏమిటి స్వామీ?

గురు : సమయానికి అడిగావు శిష్యా, ఇందాకట్నుంచి వంటింట్లోంచి మీ అమ్మగారు చదువుతున్న సాధింపులూ, విధిస్తున్న వేధింపులూ ఒక్క మాటలో 'వనితాజనతా ఘనత' అంటారు మళ్ళీ ఆవిడతో అనేవ్ కొంపతీసి!

శిష్య : అయితే నూటికి నూటికి మాటలు తెలుగు. 'వనితా జనతా ఘనత' సంస్కృతం అన్నమాట.

వచ్చిన బంధువుల్లో ఇద్దరు వంటఇంటిని ఆక్రమించుకున్నారు.

"ఇంట్లో బియ్యం నిండుకున్నట్టున్నాయి. ఈ పరిసరాపుల్లో దుకాణం ఎక్కడుంది?"

"మల్లిబాబుని పిలవండి" అన్నారు గంగాధరంగారు

అచుట్టం చేతిసంచితో లోపలికి వెళ్ళి పెద్దబ్బాయిని వెంటబెట్టుకుని ఇవతలికి వచ్చాడు.

"అమ్మ పెట్టెలో డబ్బు వుంటుంది. ఓ పది రూపాయలు తీసుకుని ఎవరిచేతయినా ఓ అరబస్తా బియ్యం తెప్పించు."

"ఎందుకు నేను తెస్తాను."

"అచ్చే మీకెందుకు శ్రమ. అబ్బాయి ఎవర్నయినా పంపిస్తాడులెండి."

"ఫర్వాలేదయ్యా. నాదగ్గర మొహమాట పడతా వేమిటి. నీ కేమైనా పనులుంటే వాడ్నికి అబ్బాయ్! అడబ్బు ఇలా తే నే తెస్తాను. నువ్వెళ్ళి నీపని చూసుకో."

మల్లిబాబు చేతిలోంచి డబ్బు తీసుకుని ఆయన కదలబోతుంటే గుమ్మంలో నిలబడి ఓ ముసలావిడ 'కూర లేకపోయినా తీసుకురండి. మూడువీశల వంకాయలు, పులుసులోకి గుమ్మడికాయల చెక్కలు, పచ్చడికి రెండు వీశల దోసకాయలూ పట్టుకురండి విలయిలే కావలసినకూడా తెమ్మంటే మంచిది. ఇంకేవన్నయినా కూడా తీసుకెళ్లు" అంది.

చుట్టం మళ్ళీ వెనక్కి తిరిగాడు. గంగాధరంగారి దగ్గరకు చేరి "దగ్గర డబ్బు వుందా?" అన్నాడాయన.

"ఏదో కొద్దిగా వున్నట్టుంది."

"కొద్దిగా అంటే రెండుమూడొందలైనా ఉంటాయా?"

జీవనగంగ

"అబ్బే! అంత లేదు. ఇంకో విభయం వుంచాను."

"నీదంతా అయోమయం. ఆడబ్బ ఎలా సరిపోతుందనుకుంటున్నావు? ముందు ఎంత తతంగం ఉందో తెలుసా. ముత్తయిదువలో తే పదిమంది పుణ్యస్త్రీలకి ఇంతపసుపుకుంకుమా, చేతనయినంత వస్త్రదానం—ఇవంతా మనకి చేతనయినంతవరకేనూ—ఏదో కలిగినంతలో కలిగినంతగా చెయ్యకపోతే ఆడబిడ్డవుకి, ఆత్మశాంతి, పుణ్యలోకాలూ ఎలా సంప్రాప్తిస్తాయి? నిత్యం పూటకి చిన్నా పెద్దా కలుపుకుని వందవిస్తరికి తక్కువ లేదు. అంతా పూర్తవగానే ఎవరింటికివారు పోతారనుకో. ఈ మూడురోజులయినా చూడాలిగా."

గంగాధరంగారు వాలికి కొరుక్కాని "ఎంతమాటన్నావు. లేక మనింటికివస్తారా? అభిమానం కొద్దీ వస్తారు. అలా అనుకోవటం తప్పుకాదూ" అన్నారు.

"మీమనసు నాకు తెలుసనుకోండి. నా మటుకు నాకు ఇలాంటి కర్మలన్నీ యథావిధిగా, విందువినుతో నిర్వర్తించాలనే నమ్ముతాను. మనం కర్మబద్ధులం కాగుటుండీ. ఎక్కడ ఎలాచేస్తే విగ్రహం శాంతిస్తుందో, ఏ ప్రాణి, ఏ ఆత్మ తృప్తిచెందుతుందో అంతా మనకేం తెలుస్తుంది! పెద్దలు చెప్పింది మనం చెయ్యటం మన విధి."

"తప్పుకుండాను. ఆలోటు జరగనివ్వను."

"మీగురించి నేను చెప్పటం లేదు. లోకం పోకడ చెప్పానంతే. సరే. ఈ కబుర్లకేముంది. పనిమనిషిని వెంటపెట్టుకొని పోతాను. ఎవరికీ ఎక్కడా కనబడకండి!..."

ఇలాంటి వ్యక్తుల అభిప్రాయాలని, ఆయా చితంగా వాళ్ళు చెప్పిన పనులనీ పెడితేట్లు, కాదనగలగటం ఎవరికీ సాధ్యమయే విషయం కాదు. అందులో ఇలాంటి విషాదకరమైన సందర్భాలయితే ఇక వేరే చెప్పనక్కర్లేదు. నాలుగు రోజులూ చాలా సంరంభంగా గడిచిపోయాయి తిండి విషయంలో నేమి. దానధర్మాలవిషయంలో నేమి, బంధువులూ, పురోహితులు కోసిన అంచనాలకి కొద్ది ఎక్కువగానే డబ్బు ఖర్చయిపోయింది

ఇల్లు గుల అయింది. విస్తరాకుల కటం తప్పించి మిగిలిందేమీ లేదు. బంధువులు ఎవరిచోట్లకి వాళ్ళు తరలిపోయారు. పోతూ పోతూ పెద్దలు గంగాధరంగారి చెవిలో పాటుగా కొన్ని సూచనలు చేసి మరీ పోయారు.

ఇక మిగిలింది గంగాధరంగారి అత్తగారూ, మామగారూ, మరదలూను, మరదలు

రజనమ్మ పెళ్ళికి ఎదిగి సిద్ధంగా ఉన్న పదిహేనేళ్ళ పడుచు గా సున్నాతో ఖుషీగా, నిప్పుగా ఉంటే ఈ పిల్లను చూసి ఆ తల్లిదండ్రులు, అక్కడ చేరిన బంధువులూ తరుచుగా ప్రసంగిస్తూండటం మల్లి బాబు గ్రహించాడు. తన తమ్ముళ్ళతో ఆ సమయాన ఆమె ఏ చెట్టునీడనో, ఏ గోడ చాటునో చాలుగ గిన్నెలు పెట్టి బువ్వాలాట ఆడుతూ ఉంటుంది.

మల్లి బాబు పడక కుర్చీ వెరట్లో వేసుకుని చేరబడ్డాడు. పనిమనిషి చేత ఇంకో కుర్చీ పక్కన వేయించి "రజనా!, ఇలా కూర్చుంటావా?" అని పిలిచేడు.

"కాసేపుండి వస్తాను. ఉండరా"

"అలా కాదు ఇప్పుడే రావాలి".

రజనా పిల్లలమధ్యనుంచి అయిష్టంగా వచ్చి మల్లి బాబు ఎదురుగా నిలబడి "ఎందుకు చెప్పు" అంది.

"అలా కూర్చో"

"నువ్వు ముందు ఎందుకు పిల్చావో చెప్పు. తర్వాత కూర్చుంటాను."

"చెబుతానుగా, కూర్చో. నీతో చాలా ముఖ్యమయిన విషయం మాట్లాడాలి."

ఆమె కుర్చీలో కూర్చుని "ఊఁ చెప్పు" అంది.

"మొన్న ఈ సంసారంలో జరిగిన అన్యాయం గురించి ఆలోచించావా రజనా" అన్నాడతను కొద్దిసేపు పోయింతర్వాత.

"అన్యాయం ఏముంది ఆమె కాలం తీరిపోయింది చనిపోయింది."

మల్లి బాబు ఆవేశంగా ఒక్కసారిగా లేచి చాలిక నేదర వాదు వచ్చినా మాని మళ్ళీ తమాయించుకుని వెనక్కి చేరబడి "నువ్వూ అదేమాట అంటావా రజనా? మా అమ్మకి కాలం తీరిపోయిందా? నీకేవీఁ తెలియదు నువ్వొట్టి అమాయకురాలివి."

"నువ్వు చెప్పేదేమిటో నాకు సరిగ్గా బోధపడటం లేదురా."

"సరే ఆ విషయం ఇప్పుడొద్దులే... ఒక మాటడుగుతాను చెప్పు."

"ఏమిటది?"

"ఆ పిల్లల వైపు చూడు."

ఆమె అటు చూసింది.

"వాళ్ళతో ఎందుకింత ఆత్మీయంగా తిరుగుతావు?"

"అదేమిటిరా అలాగంటావు. వాళ్ళు నా అక్క పిల్లలు కారా? నా తమ్ముళ్ళు కారూ? నేను వాళ్ళతో ఆత్మీయంగా వుండటంలో ఆశ్చర్యం ఏముంది? అసందర్భం ఏముంది?"

"ఏవీఁ లేదు. కాని వాళ్ళు నిన్ను అమ్మ అని పిలుస్తున్నారు అది గమనించావా?"

"అమ్మవాళ్ళని అలా పిలవమంది. ఇంతకు ముందు నన్ను పిన్నీ అని పిలిచేవాళ్ళు. అమ్మ నాతో కూడా వాళ్ళచేత 'అమ్మా' అనే పిలిపించుకోమంది."

మల్లి బాబు రెండు చేతుల్లోనూ తల పట్టుకుని, గట్టిగా కళ్ళు మూసుకుని చాలా సేపు మౌనంగా ఉండిపోయి "రజనా నీమీద ఎంత పెద్ద బాధ్యత పడిందో చూశావా" అన్నాడు.

ఆమె ఆశ్చర్యంగా చూసింది.

"ఆ పిల్లల్ని దగ్గరకు రానివ్వకు రజనా. ఆ పిల్లలకి నువ్వు దూరంగా ఉండు."

"ఏమిటిరా ఈ మాటలు?"

"ఎవరికంటా పడకుండా కొన్నాళ్ళు ఎక్కడికయినా పారిపోరాదూ దూరంగా.. దూరంగా... మళ్ళీ ఎవరికంటా పడకూడదు. ఈ వలలో ఇదివరకే ఒక ప్రాణి గిజగిజా కొట్టుకొని హతమయిపోయింది. ఇంకో ప్రాణి అందుకు సిద్ధంగా ఉంది. నువ్వెక్కడికైనా పారిపో రజనా!"

రజనా ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూస్తూ "గంగాధరం బావ చెప్పినట్టు నీకు మతి స్థిరంగా లేదురా మల్లీ. నువ్వేమిటి మాట్లాడుతున్నావో నాకర్థం కావటం లేదు కావాలంటే మంచినీళ్ళు తెచ్చి ఇవ్వనా. లేకపోతే ఏదయినా పుస్తకం తెచ్చి ఇవ్వనా ఇటు ఇలా చూడు..." రజనమ్మ అతని ముఖంవంక చూసి చేతులు తప్పించి "ఏడుస్తున్నావా మల్లీ! అక్క పోయిందని ఏడుస్తున్నావా. నువ్వు నాకంటే పెద్దవాడవుగా అలా మనసు పాడుచేసుకుంటే ఎలా? ఉండు మంచి నీళ్ళు తెస్తాను."

సాయంకాల వేళయింది. ఆకాశం మేఘావృతమై బరువుగా కనుపిస్తోంది.

మల్లి బాబు పుస్తకం హృదయంమీద ఆన్చుకుని కళ్ళు మూసుకుని ఏదో ధ్యాసలో ఉన్నాడు.

రజనమ్మ హరికెన్‌లాంతరు వెలిగించి గదిలో కొంకికి తగిలించి ఇవతలికి వచ్చి "చీకటిపడింది లోపలికి వచ్చి కూర్చో మల్లీ ఈ దీపం దగ్గర చదువుకో," అంది.

"అమ్మా వాళ్ళు ఏం చేస్తున్నారు?"

"నాన్నతో గదిలో మాట్లాడుతున్నారు."

మల్లి బాబు లోపలికి వచ్చి ఆ గదివైపు నడవబోయాడు.

"అటు వెళ్ళకు వాళ్ళేదో మాట్లాడుకుంటున్నారు."

"వెళ్ళకూడదని ఎవరన్నారు?"

"అమ్మ చెప్పింది. అటు వైపు రాకూడదని"

నిలబడిపోయి క్షణం తటపటాయించి చివరికి తలుపు దగ్గరగా వెళ్ళి నిలబడి వినసాగాడు.

(ఇంకా వుంది)



"నువ్వు చదువుకున్నప్పుడు భీముడికేరా వృకోదరుడనేమా?
మా భీముడికి పొట్ట ఉండాలి"

రాశిఫలాలు

దైవజ్ఞ పొత్తూరి శ్రీరామమూర్తి

30-3-1960 బుధవారం మొదలు
5-4-1960 బుధవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం మీ ఆలోచనలకు జరిగేవాటికి సంబంధం కనుపించదు. ఖర్చులు విశేషంగా పెరుగుతవి. విశ్రాంతి తక్కువ. బాధ్యతలను తగ్గించుకుందామని ఎంత ప్రయత్నించినా ఎప్పటికప్పుడు మీ కార్యక్రమాలు అసంపూర్తిగా నిలచి ఉంటవి. ఆదాయం బాగుంటుంది గొప్పవారితో పరిచయం లభిస్తుంది కాని అందువల్ల ఏ విధమైన సహాయం కనుపించదు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. వృత్తివ్యాపారాలలో దూరదృష్టి, సమయానుకూలతతో నడుచుకోవడంవల్ల కొన్ని చిక్కులనుంచి తప్పుకోగలుగుతారు. నౌకరులు మొదలయినవారివల్ల నష్టం సంభవించగలదు. చాల రోజులకు ముందు మీరు చేసిన శ్రమకు ఫలితం ఈ సమయంలో లభిస్తుంది. 31, 2 తేదీలలో శుభ సంతోషాలు, ఆకస్మిక ధన లాభం, వ్యవహార విజయం. ప్రయాణ సూచనలు.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

అన్ని విధాలా అనుకూలమైన సమయం. సంఘంలో మీ మాటకు విలువ లభిస్తుంది. మీ శక్తికి తగిన రీతిగా శ్రమపడి మాట దక్కించుకోగలుగుతారు. కాని కొన్ని సమయాలలో మీ తొందరపాటువల్ల అనేకాన్ని పోగొట్టుకొంటారు. బంధుమిత్రులు కొంతవరకు సహాయం చేస్తారు. అంతులేని ఆలోచనలు చేస్తు ఉంటారు. కాని ధైర్యంతో కార్యరంగంలో ప్రవేశించలేకపోతారు. మీతో స్నేహంగా ఉంటున్న మనుష్యులే ఈ సమయంలో వ్యతిరేకిస్తారు. కాని దైవబలంవల్ల మీకే అనుకూలం కలుగుతుంది. వృత్తివ్యాపారాలకు సంబంధించిన ప్రయాణాలు చేస్తారు. విలువగల వస్తువులుగాని, డబ్బుగాని దొంగతనం పోయే అవకాశాలున్నవి. జాగ్రత్తగా ఉండండి. అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. 30, 31 లలో ఫలితంలేని శ్రమ, అపవాదులు, స్వల్ప లాభం.

మిథునం:

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ప్రస్తుతం మీరు ఎవ్వరినీ నమ్మకపోవటంవల్ల ఏ పనిలోను చురుకుగా ముందుకు పోలేకపోతారు. ఆదాయం బాగుంటుంది కాని ఖర్చులుకూడా విశేషంగానే ఉంటవి. శుభకార్యప్రయత్నాలు త్వరలో నెరవేరుతవి. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి. సంఘంలో పెద్దవారివల్ల కార్యసిద్ధి పొందగలుగుతారు. వృత్తిలో తలవని తలంపుగా అభివృద్ధి సూచిస్తుంది. స్వల్పవిషయాలలో ఒకరిద్దరు మిత్రులు కలహ ప్రసంగాలకు దిగుతారు. ఇండ్లు భూములు మొదలయినవి

> **గ్రహస్థితి**
>
> కన్యలో రాహువు; ధనుస్సులో గురు-శనులు; కుంభంలో కుజ బుధులు, కుంభ మీనాలలో శుక్రుడు; మీనంలో సూర్య కేతువులు; మేష వృషభ మిథున కటకాలలో [illegible]

కొ[illegible] ప్రయత్నాలు అనుకూలిస్తవి. సహా[illegible]యతగిన వారుకూడా ఇతరులమాటలు నమ్మి మీతో వ్యతిరేకించటంవల్ల మీ పనులకు తాత్కాలికంగా అంతరాయం కనుపిస్తుంది. కుటుంబంలో కలహ ప్రసంగాలు [illegible]స్తవి. 3, 4 లలో అనుకూల వార్తలు, గౌరవప్రాప్తి బంధుమిత్రుల రాక.

* * *

కర్కాటకం

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ఈవారం ప్రతిపనీ భారంగా తోస్తు ఉంటుంది. ఎంత శ్రమపడి పని చేసినా ఎదటివారిని సంతృప్తి పరచటం కష్టం. మీరు మొదట్లో అనుకునే దానికి, తీరా కార్యరంగంలోదిగే సమయంలోని రీతికి ఎంతో వ్యత్యాసం కనుపిస్తుంది. మీ సలహావల్ల ఇతరులకు మేలు కలుగుతుంది. శుభప్రద కార్యాలు సులభంగా సకాలంలో జరుగవు తలవని తలంపుగా కలహాలు రావటంవల్ల మనశ్శాంతి తగ్గుతుంది ఆదాయం బాగానే ఉంటుంది. కాని సంతృప్తి మాత్రం ఉండదు. ఆయుధాలవల్లగాని, వాహనాలు మొదలయినవి ఎక్కటంవల్లగాని ఆకస్మాత్తుగా దెబ్బ తగులవచ్చు. సాధ్యమైనంతవరకు అప్పులు చేయ[illegible] [illegible]దికాని అన్ని విషయాలలోను జాగ్రత్తగా ఉండవలసిన సమయం. 3 4 లలో దుర్వార్తలు దండుగ ఖర్చులు, మిత్ర విరోధం. కార్యసిద్ధి.

* * *

సింహం:

(మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

మీస్వంత విషయాలలో ఇతరుల జోక్యం కలిగించుకోకుండా చూచుకోవటం అవసరం. కుటుంబంలో కలహ ప్రసంగాలు వచ్చి వెంటనే సమసిపోతవి. ఇతరుల వద్దనుంచి రావలసినధనం సులభంగా వచ్చే అవకాశాలు లేవు, ప్రతి చిన్న పనికి మరొకరి సలహా సహాయము అవసరంగా తోస్తుంది అధికారులవల్ల అనుకూలత కలుగుతుంది. వృత్తిలో కార్యభారం అధికంగా ఉంటుంది కాని; ఫలితం సంతృప్తికరంగా ఉంటుంది వారం రెండో భాగంలో అన్ని విధాలా అనుకూల సూచనలు కనుపిస్తవి. దూరమందున్న బంధుమిత్రులవద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. కుటుంబంలో ప్రశాంతవాతావరణం కనుపిస్తుంది స్వశక్తితో విజయం సాధించగలుగుతారు. ముందు జరిగిన పొరపాటులు సర్దుకుని చిక్కులనుంచి తప్పుకోగలుగుతారు 1 2 లలో కీర్తి ధనయోగ వృద్ధి సత్కార్యాలు.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

* * *

ఈ సమయంలో మీ మనోనిగ్రహము, కార్యదీక్షవల్ల ఇంతకు మునుపు సాధ్యం లేదనుకుని మానుకున్న పనులు కూడా నెరవేరుతవి బంధుమిత్రుల మన్ననలను అందుకొని తృప్తికరంగా ఉన్నా వ్యాపారాన్ని సాధించగలుగుతారు. తరచూ ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. స్థిరాస్తులకు సంబంధించిన కార్యకలాపాలకు అనుకూలమైన కాలం. మీరు ఎదురుచూస్తున్న శుభవార్తలు సకాలంలో చేరగలవు. మిమ్ములను అనేకమంది సహాయం కోరగల సమయం. వ్యాపారస్థులు, ధనవంతులు అయిన వారితో స్నేహం లభిస్తుంది. వారివల్ల ముందు ముందు ఉపయోగం లభిస్తుంది. వారాంతంలో పిల్లల ఆరోగ్యం లోపించే అవకాశాలున్నవి. 30, 31 లలో మానసిక ఆందోళన, కారణం లేని కలహాలు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మీరు అన్ని విషయాలలో సమర్థులే అయినా ప్రస్తుతం తొందరపడి కార్యభారం పైన పెట్టుకోవటం మంచిదికాదు. కలహ ప్రసంగాలు రాకుండా చూచుకోనండి. వృత్తిలో పేరుప్రతిష్ఠలు బాగుంటవి. కాని ఆదాయం మీరు అనుకున్నంతగా పెరిగే అవకాశాలు లేవు. అధికారులవల్ల నెరవేర వలసినపనులు ఎటూ తేలక ఆందోళన కలుగుతుంది. సంతానంవల్ల సుఖసంతోషాలు లభిస్తవి. ఇంతకుముందు మీకు సహాయం చేస్తామని చెప్పిన పెద్దమనుష్యులు వట్టి మాటలతో కాలంగడపటానికి ప్రయత్నిస్తారు. అనవసరమైన ఆలోచనలు మనస్సులో పనిచేస్తుండటంవల్ల ముఖ్య కార్యక్రమాలలో పొరపాట్లు వస్తవి. 3, 4, 5 తేదీలలో భాగ్యవృద్ధి, దైవకార్యాలు వాహనసుఖం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

మీ వృత్తి ఉద్యోగాలలో ప్రత్యేకమైన చిక్కులు ఏమీ వుండవు, కాని తోటి వారివల్ల నిష్ఠూరాలు రాగల అవకాశాలున్నవి. మీతో కలసి మెలసి ఉంటున్నవారే మీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తారు. ఆదాయం పెరుగుతుంది. మీ బుద్ధికుశలతవల్ల అధికారులవల అపకారం కలుగకుండా జాగ్రత్త పడగలుగుతారు. ఖర్చులు మాత్రం మితిమీరి పోగల అవకాశాలున్నవి. ధనవిషయంలో కలహప్రసంగాలు రాగల సూచనలున్నవి. తలవనితలంపుగా కొత్తమార్గాలలో ధనాదాయం లభిస్తుంది, పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. వారాంతంలో బంధువులవద్దనుంచి కష్టవార్తలు తెలుస్తవి. విలువగల వస్తువులు కొనేసందర్భాలలో మోసం జరుగకుండా చూచుకోనటం అవసరం. 31, 1, 2 లలో కుటుంబసుఖం, బంధుదర్శనం, వినోద కాలక్షేపం.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా. 1,)

మనస్సులో ఎన్నో ఆలోచనలు ఉంటవి. తీరా నెరవేర్చే సమయంలో ఆటంకాలు ఎదుర్కొనవలసి వస్తుంటుంది. గృహసౌఖ్యం లోపిస్తుంది. మిమ్మల్ని ద్రోహం చేసి మీవల్ల సహాయం పొందటానికి ప్రయత్నించే మనుష్యులు దగ్గర చేరతారు. ఆదాయం బాగా పెరుగుతుంది. కాని విశేష కార్యభారంవల్ల మనశ్శాంతి లోపిస్తుంది. ప్రయాణాలు సుఖంగా జరుగవు. అనేకరకాల మనుష్యులతో పరిచయం లభిస్తుంది. మీ ప్రసంగాల వల్ల కొన్ని సమయాలలో ఇతరులమనస్సుకు బాధకలిగే అవకాశాలున్నవి. సాధ్యమైనంతవరకు ముందుగా ఇతరులకు వాగ్దానాలు చేయవద్దు. కుటుంబంలోని వారి ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. 4, 5 తేదులలో అకారణకలహాలు, ధర్మ కార్యాలకు ఆటంకాలు, త్రిప్పట.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ప్రస్తుతం, యథార్థంగాను, నిష్కల్మషంగాను ప్రవర్తించటంవల్ల ఆరంభంలో కొన్ని చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. ధన వ్యయం అధికంగా ఉంటుంది. ఎవరికి మేలు చేద్దామని ప్రయత్నిస్తారో వారివల్లనే అపవాదు అనుభవించవలసి వస్తుంది. అయితే నిదానంగా యథార్థం తెలుస్తుంది. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొంటారు. క్రొత్తగా వ్యవహారరంగంలో ప్రవేశించ తగిన సమయం కాదు. ధర్మ పుణ్య కార్యాలు సంతృప్తికరంగా జరుగుతవి. సంతానంవల్ల ఆనందము, సౌఖ్యము లభిస్తవి. ఇతరులకు డబ్బు అప్పుయివ్వటంవల్ల ముందు ముందు చిక్కులు రాకుండా చూచుకోనండి. వారాంతంలో నీచులతో కలహప్రసంగాలు రాగల అవకాశాలున్నవి. అకస్మాత్తుగా పండితులు మహాత్ములు అయినవారి దర్శనం లభిస్తుంది. 30, 31 లలో కుటుంబంలో కలహాలు, విందుభోజనం, కోర్టు కచేరీలలో అనుకూలం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

ఏ పని తలపెట్టినా సుఖంగాను, శీఘ్రంగాను జరుగతగిన సమయం. దైవబలం బాగున్నది. కోర్టు కచేరీలలో విజయం లభిస్తుంది. ఇతరులతో కలిసిచేయు పనులలో శ్రమ, కలహాలువచ్చినా త్వరలో సర్దుబాటు అవుతవి. మీ శ్రమకు తగినంత ఫలితం లభిస్తుంది. మీ ఉన్నతి గురించి మీ బంధుమిత్రులలో రకరకాల వార్తలు ప్రచారం కావటంవల్ల కొందరికి మీమీద అనవసరంగా ద్వేషభావం కలిగే అవకాశాలున్నవి. ఆ సందర్భంలో నిబ్బరంతో ఉండటంవల్ల చివరకు వారే పశ్చాత్తాప పడతారు. కుటుంబంలో శుభకార్యాలు నెరవేరుతవి. క్రొత్త కార్యక్రమాలలో ధనం పెట్టుబడి పెట్టవలసి వస్తుంది. 3, 4 లలో సంఘంలో గౌరవం, శుభ పుణ్య కార్యాలలో పాల్గొనటం శ్రమతో కార్యసిద్ధి.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

బాహ్య విషయాలలో గౌరవప్రదమైన కాలం. ఎంత డబ్బు వచ్చినా కర్పూరం మాదిరి కరిగిపోతూ ఉంటుంది. కుటుంబంలోనివారితో కలహాలు వస్తవి. మీరు విశ్రాంతిగా ఉండాలని ప్రయత్నిస్తు ఉంటారు. కాని అకస్మాత్తుగా క్రొత్త బాధ్యతలు పైన పెట్టుకోవలసి వస్తుంది. అధికారులతో పరిచయం లభిస్తుంది. మీమాటను పదిమంది గౌరవిస్తారు. వ్యవహార విషయాలలో మీ బుద్ధిబలంతో చిక్కులనుదాటి ముందుకు పోగలుగుతారు. వాహనాలుకొనే ప్రయత్నాలు సుముఖంగానే ఉంటవి కాని నిదానం కనిపిస్తుంది. బంధుమిత్రులకు వ్రాసే ఉత్తరాలవల్ల నిష్ఠూరాలు రాకుండా చూచుకోనండి. 1, 2 తేదులలో ప్రయాణాలు, క్రొత్తవిషయాలు తెలుసుకోనటం, వస్త్రాలంకారప్రాప్తి. ★



తెలుగునాట మల్లెతోట

ఇంటింటా పూలబాల వాసంత విలాసం

(వసంతఋతువు రాగానే కోకిలతో, హాయిగా మల్లెలతో తెలుగునాట కాలూనే వేళ అచ్చైన చైత్రయాత్రకు శోభనిచ్చే మల్లియలు తెలుగు కన్నియలు కావటం ఒక్కటే ఇక్కడ ఈ ప్రస్తావనకు కారణం)

మల్లెపూలకు తెలుగువాళ్ళకు విడదీయరాని స్నేహం. మల్లెపూవు తెలుగు కన్నె తోబుట్టువల్లే ఉంటుంది. తెలుగు కన్నె అరవిచ్చిన మల్లెపూవులా ఉంటుంది. అంతే కాదు. తెలుగువాళ్ళ సుందరాంగి! తెలుగు వాళ్ళకు, మల్లెపూలకు ఉన్న ఈ నేస్తంతో అనేకాలు కొనసాగే వారు వీరూ, వీరు వారూ అయినారు. అప్పట్నుంచీ అలాగే ఉన్నారు.

జానపదంలో జాణను పలకరిస్తే – "రవ్వ లాంటి దాన్ని – మల్లెపువ్వులాంటి చిన్నదాన్ని" అంటూ "నవ్వ లేంచేసుకోమంటావా" అంటుందే గాని 'మల్లెపువ్వు లేంచేసుకోను?' అని అనుకుంటుందేమో చూడండి. అవును! రవ్వలేమిటి? రంగు రంగు రాళ్ళు! మరి పువ్వులు? విరబూసిన పువ్వులు! శోభిల్లే సౌందర్యాలు! నిజానికి తావి అబ్బిన రత్నాలు!!

తెలుగువాళ్ళకు మల్లెపూవులేందే – మాపటి వేళ రాదు. మనసు పడదు. తెలవారదు. తెలుగు గోపిక లేం చేశారో చూశారా – 'నల్లనివాడు – పద్మనయనమ్ములవాడు' నాకేళ్ళకు కావాల్సి వచ్చి 'మల్లియలార – మీ పొదల మాటున మా కదుమ్ము చెప్పరో' అని దీనంగా అడిగారు మల్లెపొదను. ముద్దుగా అడగలేదు. మరి ఎంత నేర్పుగా పొదలను అలా అడిగారంటారు? ఆ గోపీమానస చోరుడి గోప్యం చూశారా! సరిగా – మల్లెపొదలోనే మట్టుగా గుట్టుగా పొంచివున్నాడు! ఆ పిల్లలకు మల్లెలంటే మోహమని గోపాలుడికి తెలుసు!

అచ్చ తెలుగు పల్లెపడుచు ఎంతో మోహావేశంలో 'మల్లెపూల తెప్పగట్టి – తెప్పమీద తేలిపోదాం పదరా' అని తన మనసులో మల్లెల కోలాటాన్ని కలబోసింది.

ఇది ఇలా ఉండగా తెలుగుతల్లి పూజలో ముందు 'మల్లెపూదండ', ఆతర్వాత 'మంగళారతులు' తెలుగుబాల సమర్పిస్తుంది.

అసలు మంచిజన్మ ఎత్తటానికి ఆ ముందు జన్మలో మంచిపూలతో అనుబంధం ఉండాలంటారు మన పెద్దలు. 'ఏమంచిపూవులన్ ప్రేమించినావో, మా పాప నిన్నిట్లు కడుపు గర్భమున' అని తేటగా అంటారు.

అది అవునో కాదో ఆ ఏడుకొండలవాడికే తెలుసు.

పల్లెటిల్లో అందరి మనసు 'మనసు మల్లెతోట' అని మెచ్చుకుంటుంది తెలుగు మనసు.

మల్లెపూలు తెలుగువారి ఉల్లం దోచిన బాణాలు. వివిధ సుందర మంజుల సుమా

వరశ

సీమసంగీతాలు పలికిస్తాయి. మల్లె ముగ్ధ బాలిక హృదయంలా ఉంటుంది. విచ్చిన మల్లెపూవు ప్రౌఢవారి మనోవికాసంలా ఉంటుంది. మల్లెలు పరంజ్యోతి పిల్లలని తెలుగు హృదయం భావిస్తుంది. మల్లెపువ్వు జ్యోతిర్మయుడైన పరమాత్ముని పువ్వు అని అభ్యూహిస్తుంది!

తెలుగువారి పెరటిలోను, తెలుగువారి తోటలోనూ కాసింత కనిపించేది మల్లెపూవే! మల్లెపొదలేని తెలుగు పెరటిళ్ళు విరళంగా ఉంటాయి. శ్రీప్రియులయింటి ముందు చెట్టు లాగ మల్లెపొద తెలుగుతనానికి ఒక సంకేతం. ఇక ఈ మల్లెపొదను పెరటిలో కాపాడుకుంటారు. తెలుగింటి మల్లెచెట్టు పాదు చేయవలసివుంది. అన్ని తెలుగువాళ్ళకు శోభాగార్హాలు. ప్రావిష్కారాలు. అంతే కాదు. అవి పండిన పెద్దలు వారికి అత్తరు. అందుకే 'పిల్లకచ్చి' బాదిజల్లించి గండు తుమ్మెదగా మల్లెపొదలను చుట్టి వేయకుండ కనిపెట్టి ఉంటాడు గృహపతి!

ఇక వివరించిన వేళ ఈ పువ్వులకీ మనకీ గల అనుబంధ ప్రబంధంలో ఎన్నెన్నో మధురఘట్టాలు. వసంతవేళ. ఆగామి గ్రీష్మకాలంలో సుందరసుందరీ చరణచారణ చక్రవర్తులైన తెలుగువారింట ఈ పూల విలాసం కని స్వామి శ్రీ విశ్వనాథ ఇలా వర్ణించారు.

"ప్రొద్దు గ్రుంకెడు వేళ ముగ్ధ కాంత ప్రశాంత
ప్రేమాతృప్త గుంఫితములగుచు

(64 వ పేజీ చూడండి)

అందంలో మకరందం

★

సరోజిని

ఒక్కొక్క చిత్రం మనకు నచ్చి ఆకట్టుతుంది. కొన్ని కొన్ని అందంగా ఆకర్షణీయంగా ఉంటై. కొన్ని చిత్రాలు చూచినప్పుడు మనస్సు ఏదో అనిర్వచనీయమయిన పవిత్రభావంతో అందాలను కూర్చిన కళల సంపుటిలో లీనమైపోతుంది. మైమరపు కలిగిస్తుంది. కొన్ని చిత్రాలు చూచి కేవలం పనితనాన్ని మాత్రమే మెచ్చుకుంటాం. స్థూలంగా చెప్పాలంటే రెండూ అందంగా ఉన్నాయనిపిస్తుంది. తరచి తరచి అడిగితే 'మొదటిదంటే ఈ చిత్రం కొంచెం అందంగా ఉన్నట్టుంది' అంటాం.

రెంటికి ఇదమిద్ధమని, విడదీయలేని-తేడా ఎక్కడో ఏమిటో ప్రతివారూ గమనించగలరు. అనుభవిస్తారు. ఆ విషయం మనకు మాత్రమే తెలుస్తుంది గాని-ఇది ఇదీ అని నోరు విప్పి చెప్పలేం.

అందంగావుంటే ప్రతీదీ ఆకర్షించవచ్చు. ఆకర్షించినదే ప్రతీదీ అందంగా వుండకపోవచ్చు. సురూపం - కురూపం రెండూ ఆకర్షిస్తయ్. ఆ ఆకర్షణవల్ల అసహ్యమూ కలగవచ్చు-ఆనందమూ కలుగవచ్చు.

సృష్టిలో ఇంత రూపవైవిధ్యం - ఇంత సామ్యసారూప్యత ఇమిడి-ఒదిగి - ఉండటం తలుచుకొంటే ఆశ్చర్యమే కలుగుతుంది. కొందరు కొంత కొంత కృత్రిమ సౌందర్యాన్ని తమలో పొదివికొంటారు. కొందరి అందం స్వతఃసిద్ధమయింది. కొందరు అందాన్ని కొని పెట్టుకొంటారు. అలంకరణ కొందరికి అందాన్నిస్తుంది. ఉన్న అందాన్ని అధికం చేస్తుంది. కొందరి కొందరి అలంకరణ అలంకరణగానే మిగిలిపోతుంది. తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదంలాగా స్వతస్సిద్ధమైన వ్యక్తి రూపముతో ఇమిడిపోక అలంకరణయొక్క అందం ప్రత్యేకించి విడివడిపోయి స్పష్టముగా గోచరిస్తుంది. ఇమిడివుంటేని ఇలాంటి అలంకరణయొక్క అందం మూలపు వ్యక్తియొక్క సౌందర్య విహీనత అధఃకరింపబడి కనిపిస్తుంది.

మనము రాధాకృష్ణుల రాసలీలలు-సీతారాముల పట్టాభిషేకము-వనవాసము మున్నగు సంఘటనలు పన్నిదేకములు చిత్రించబడ్డ అనేక చిత్రాలు చూస్తూంటాం. ఈ చిత్రాల్లో చిత్రించబడిన రాధను సీతను ఒకసారి పరిశీలించి చూద్దాం.

రాధ అందకత్తె. అందాలరాశి. ఆమె అలంకరణకూడా అందమైందే. పలివటు వయ్యారం - బృందావనీతరులతానికుంజములనుండి అలసల్లన వీచేటు పిల్లతెమ్మెరలకు అలవోకగా కదిలిపోయేట పాదాడు అలకలు శ్యామసుందరుని మధురమధుర వేణుగాన సుధాస్వాదనచే పారవశ్యమునొంది అరమోడ్పుపడిన కనులు. ఇవన్నీ చూడగానే అక్కడ-తలచుకొంటేనే ఒళ్ళు పులకరిస్తుంది.

ఒకవేళ చిత్రకారుడు తన చిత్రంలో రాధ మాధవుని పాదాలపై వాలి అపర ణావాలకు కుసుమాంజలి సమర్పించినట్లే గాన్ని చిత్రించాడనుకొందాం. ఆ చిత్రం చూసినప్పుడుకూడా రాధలోని భక్తిభావము కన్న ప్రేమభావమే మన మనస్సులను హత్తుకొంటుంది. రాధను తలచినంతనే ఆమె ప్రేమ స్వరూపిణిగానే దర్శనమిస్తుంది. "అహా కృష్ణుడెంత అదృష్టవంతుడోకదా" "అదృష్టమంటే రాధదే అదృష్టం" అని ఇలాంటి భావాలే అప్రయత్నంగా మన నోట వెలువడుతాయి.

సీతకూడా అందకత్తె. నారచీరలు కట్టి వనవాసం చేస్తూ అభరణాలేవీ ధరించకుండానే ఆమె అందంగా కనిపిస్తుంది. ఆ సౌందర్యమూర్తిని దర్శించినంతనే మనసులు పులకించవు. ఏదో ఒక పవిత్రభావం కలుగుతుంది.

పట్టు పోగ చీరకట్టి-వాలుజడ-జారుకొప్పుతో వున్న వయ్యారి రాధను చూచినప్పుడు కలిగిన ఆకర్షణ పులకింతలు రాగాలు యీ సీతను చూచినప్పుడు కలుగక పోవటానికి కారణం? రాధయొక్క అతిశయం, అలంకరణా-సీతయొక్క నిరాడంబరమూ కానేకాదు ఇందుకు కారణాలుకావు. ఈ భేదాలు వాటి వెనక దాగిన వ్యక్తి స్వరూపాలను ద్యోతకాలు. ఆ వెనక దాగిన మనిషి తీరు. అదే వ్యక్తి స్వచ్ఛ సౌందర్యం.

ఇద్దరి సౌందర్యాలమధ్య అంత అంతరం వుంది. రాధనుచూస్తే మైపులకరింతలు, సీతను చూస్తే తలవంచి నమస్కరించుటలు.

అయితే రాముని పట్టాభిషేక ఉత్సవంలో సీత భూషణాలు దాల్చవచ్చు. అప్పుడు కూడా సీతాదేవి అందం ఆ భూషణములకే భూషణమవుతుంది.

విశ్వకవి రవీంద్రుడు లోకతోట యిలా వ్రాశారు:-"తెల్లని చాందినీ పరచిన కొండ వంటిట్లో జనం క్రిక్కిరిసి కూర్చున్నారు. అలసమైన గాలి తాకుడుకు సైతం రెపరెపలాడే చీర-ఆ జారిట్టు చీరలోనుండి తొంగిచూస్తూ నాటే లేత అల్లిక పూవడా—మాపగులకు మాధవాంతి కళ్ళు కలిగించగల వయ్యారి నడకతో చెవులవరకు కాటుకతో దిద్దిన కనుబొమలతో-అధరాలను మెరిపించి లేని ఉద్దేశంతో గీలించిన లిప్‌స్టిక్ ముఖ్య చాటునపడిన సందుగనిలాగా ఆమె ముఖ కాంత వల్లనే వెల్లునిసిల్కు మేలిముసుగుతో ఒకామె వేశ్యావృత్తి వచ్చి-పద్మాసనం కాళ్ళు కలిగేలా ఒక్కసారి, టిప్పుగ ఆ మేలిముసుగు (పరదా) తీసివేసి అందరి వంకా తేరిపారచూసి నవ్వులవిందు చేసింది. ఆమెనుండి ఆ అలంకరణ మంతా విడిపడి పోయి-ఆమె వేరుగా ఆ కృత్రిమ సౌందర్యం వేరుగా కనిపించింది.

మల్లెపూలు

మల్లెలు మల్లెలు మల్లెలు
చల్లని తెలి మల్లెపూలు!
కొల్లలుగా పూచిన ఆ
తెల్లని, చల్లని మల్లెలు
ఓహోహో మల్లెలు!

అల్లి బిల్లి అల్లికతో
కొల్లలుగా మల్లెలతో
చల్లని నీడల నిచ్చే
మల్లెపందిరి దదిగో!
అదిగో మన పెరటిలోన
కన్నులకొక విందుపుగా
ఎన్నిపూలు పూచిందో!!

మల్లెలు మల్లెలు మల్లెలు!
జాబిల్లిని గేలిసేయు
తెలతెల్లని మల్లెపూలు!
పకాపకా నవ్వుతున్న
పరిమళ భరితాలు! పూలు!
వికసిత సితదళయుతాలు
ఓహోహో మల్లెపూలు!
చల్లని వెన్నెల రాత్రుల
కన్నెపిల్ల లొక్కటిగా
చిన్న చిన్న చేతులతో
కొసరి కొసరి కోయుగాను
మల్లెలు మల్లెలు మల్లెలు!
ఓహోహో మల్లెపూలు!

పి. ఎస్. గోపాల్

ఎప్పుడూ ఇంతే—26 శంకర్



అందంలో మకరందం

మరి కొంతసేపటికి ముహూర్తం సమాసన్నమైంది. వధువు మందగమనంతో కళ్యాణ వేదిక వద్దకు కొనితేబడింది. పారాణి పాదాలతో కాటుక కనులతో తిలకాల మోముతో మేలిబంగరు కోరావకులతో— తెల్లని కొత్తచీర మేలిముసుగు కరకంకణములు కిణాకిణమని రవళించగా అల్లన తొలగించి ప్రక్కంట పగనిచూచి—తాను వరుని చూడటం ఎవరేనా గమనించారేమో అన్నట్లు సిగ్గులు పూచిన జంకిన చూపులు ప్రసరించింది.

సూక్ష్మదృష్టితో ఆ నర్తకినీ, ఈ వధువునూ పరిశీలిస్తే సహస్రాంశములు తేడా కనపడుతుంది. అది వారి ప్రవర్తనలో, అలంకరణలో ప్రతి చిన్న కదలికలో గోచరమవుతుంది.'

రవీంద్రకవి ఈ రెండందాలనూ రెండు విధాలుగా పేర్కొన్నారు. మొదటిది గ్లామర్ (Glamour) రెండోది స్టైల్ (Style) ఆకర్షణ, అందము. ఆకర్షణకు అనుకరణ పై మెరుగులే ఎక్కువ. అందానికి దాని అందం దానిదే.

అందం తెచ్చిపెట్టుకొనేది కాదు. అలంకరణ ద్రవ్యాదులవల్ల అందంవచ్చి ముఖాన ప్రత్యక్షం కాదు. తా సంతంగా లేకపోయినా—ఇతరులకు తాను అందవిహీనంగా కనబడుతున్నానేమో అనే అసంతృప్తే ఈ పైపూతలకు మనోదౌర్బల్యం దారితీస్తుంది. “మన అందమేదో మనది. ఇతరుల ఆకర్షించాల్సిన అవసరం మనకేమిటి”—అని అనుకొనేవారు అందానికో ఆకర్షణ పైపూతకీ వెళ్ళరు. అందుకనే కొందరు—పెళ్ళయిన వాళ్ళని పలకరిస్తే— “ఇంకా మాకు దక్కేదేముందుకే నాకిప్పుడు— పలకరిస్తే పలకరించుకో — రాబోయేవారు రాకపోతారని ఏమైనా భయమా”—అని అంటూ ఉంటారు.

ఈ (ఆకర్షణ) అలంకరణ నిరర్థకమని కూడా చెప్పలేం. ఎందుకంటే ఈ అలంకరణని కళగా ఆరాధించేవారు ఉంటారు, భోగ్యంగా చూసుకొనే రసికులుంటారు. యుక్తప్రాయంలో ఉన్న నవదంపతులు రాత్రివేళ అలంకరించుకొనే తీరులో యీ రసికత అలంకరణ కనిపిస్తుంది.

ప్రౌఢ ప్రబంధిక తరువాత ఆమె జడ నిండా మల్లెలు ముడిచి తెల్లని పట్టుచీర కట్టి —కమ్మకస్తూరి తమ్ములం ఘుమఘుమలాడుతూ, గంధపు దర్పణం పేటులో తగా కట్టిపెట్టి ఆ తరువాత శీతవాసనల జిమ్మేలా—అలంకరించుకోవటం కూడ చూస్తూ ఉంటాం. ఇలాంటి అలంకరణలు మదిని రతిసుఖాల తేలింగటానికి—ప్రసన్నుని చేసుకోటానికి, సంతృప్తుని చేయుటకే గాని పరుల మెప్పుల కోసం కాదు. ఇలా అలంకరించుకొనేవారు అవి లలంకరించుకొంటారనే ఇతరులకు తెలియదు. తెలియనివ్వరు. ఆ అలంకరణ కూడ రాత్రి విరిసిన కలువయుం తెల్లవారేసరికి ముకుళితమైనట్లు మూసికొంటుంది.

మరికొందరు భోగులు ఎంతవేళ అలంకరించుకొని చేతిలో పుస్తకమో పువ్వు గుత్తమో పట్టుకొని ఉపవనవిహారాలు చేస్తుండటం కూడా మనం చూస్తుంటాం. ఇలాంటి విహారాలు, రసికగోష్ఠులు అక్కడక్కడా కావ్యాల్లో కనిపిస్తుంటాయి. ఈ కాలంలో అల్లాంటి గోష్ఠి, అలంకరణా— పోయి, ఎబ్బెట్టుగా కనిపించేలా కనబడ తయారై చేతిలో పుస్తకమో పువ్వు గుత్తమో పుచ్చుకొనే బదులు తోలు సంచీనో, లేక టాయిలెట్ సామాన్లతో నింపిన ప్లాస్టిక్ బేగ్ గానీ పుచ్చుకొని విలాసంగా త్రిప్పుకుంటూ ఎత్తుమడమల జోళ్ళు తొడుక్కొని ఇచ్ఛమై విహరించటంకూడ మనం చూడకపోలేదు.

ఏమైనప్పటికీ స్వాగ్రపరతతో, రసికత భోగము కళా అపించుకొనే సౌందర్యారాధన ప్రత్యేకంగా తెలుస్తూనే ఉంటుంది.

అది భరించలేని మనసు మకరందం వలె ఉండదు. తేనెని అలవాలమైన కుసుమపరిమళంలా ఉంటుంది. కష్టపడ్డ మంచులా ఉండక వసంతవచ్చిక పైబారిన మంచు తుంపరలవలె ఉంటుంది. అందులో వికసౌందర్యం గోచరం కాదు — మెంగలితను వలె — మల్లెతండువలె హృదయమై దర్శనమిస్తుంది. దాని రంగూ వాసనలు దట్టంగా వుండవు. నీరెండలా, దూరంనుంచి తేలి వచ్చిన పిల్లతెమ్మెరలా, సాధుపరిమళంలా సరళంగా ఉంటాయి. అదే అందం — అదే అలంకరణ.

ఆ అందానికి ఏదైనా అందొస్తుంది. వారు ఏది అలంకరించుకొన్నా అందంగానే ఉంటుంది. ఆభరణానికే అందం వారి అందం—అందుకే శకుంతల నారలు కట్టిచేతే నారచీరలక్కూడా భూషణత్వం వచ్చిందంటాడు కాళిదాసు. అందమైనవారు ఏది కడితే అందంగా ఉండదుకనుక!

కలికి-అలుక

ఆడవారికి అలుక సహజం. కాని తగిన సమయాలలో — ఆయుర్వేద మందులా వాడుకోవాలి. లేకపోతే వికటిస్తుంది. చాలా మంది సుగుణాలు సహనశీల హృదయులైనా, తమ భార్యలు పడే బాధలు గుర్తించలేరు. వారికున్న వాంఛలు గమనించలేరు. అప్పుడు స్త్రీకి అలుక అవసరము! "పురుషులు వంటి ... ఆమె పన్నెండేళ్ళ ... లించి ... గింగి ప్రతిమాలాడి విషయం తెల్పుకుని చివరికి ... మన్నించమని వేడుకుంటారుకూడా! కనుక స్త్రీకి అలుక ఒక ఆయుధం వంటిది. ... శాస్త్రాలు, ... భూషణాలు ... ఉపయోగిస్తారు! ఇక వారి ... త్యం ... ఉంటుంది ఆ పీటలో ఆమె ... "అలుక" మాత్రం ఎంతవరకు ఉపయోగించుకుంటున్నారు స్త్రీలు అనేది ప్రశ్న ?

మా ఆడబిడ్డ వుంది ... ఆమె మాట్లాడితే అలుగుతుంది. అన్నగారు చాలా మంచి వారు. చదువుకున్న వారు ... ఆమె తల వారు. ఆమె ... కోతిని తెమ్మంటే అందుకు ఆయన సిద్ధమే! ఇక ఆమెకు అతి ... శ్రద్ధం ... కూరలు ఒకటికి రెండు పర్యాయములు కడుగుతుంది. క్రిందపడితే వాటిని పారవేస్తుంది. ఇల్లు రెండు మూడు సారులు కడిగిస్తుంది. లోగిలిలోకి ... మొక్కారి! పాకీ మనిషి ... ఇంకోసారి! అడుక్కునే మనిషి ... మీద కాలు అన్చితే అక్కడ!......ఇలా ... ఆమె చాదస్తం ఎక్కువయింది. భర్త ఏమన్నా అంటే అలుగుతుంది. గంగ మునుగా. ఎక్కడ ... నుంచుకోవ్వేదుంది. ఎవరూ ఏమంటానికి వీలులేదు. ఆమె అంటే అన్నగారికి ఎంత ప్రాణమో! ... ఆమె ఏదికుంటో ఏది చెడో తెలియని స్థితికి వచ్చింది. మాత ... ఒక వాద్యం ప్రవేశించింది. ఒక సారి స్నానం చేస్తే ఆమెకు మక్కువ తీరదు. ఆ స్నానం కూడా గంటసేపు చేస్తుంది. మళ్ళీ అనుమాన ! మరొకసారి స్నానం చేయ ... వెళ్ళవచ్చి ఇంకో సారి స్నానం చేయటం.. దీంతో ఆమె ఆరోగ్యం పూర్తిగా చెడిపోయింది ఎవరితో ... నిలువక పోవటం... ... కత్తి ... జరిగింది అందుకు ఆయన ఎన్నో ... వాడించారు. దాంతో మరీ ... ఎక్కువయి, ఉన్నమతి కాస్త పోయింది. చివరికి అన్నగారికి పెద్ద సమస్యగా తయారయింది. పిదో దిగులుతో

అంటుంది, పాపపనులంటుంది, రోగాలంటుంది. అమ్మో విజయనగరంలో సాధువు ఎవరో వున్నారు. వెళ్ళాలంది. చేసే వ్యాపారం వదిలేసి ఆయనకూడా వెళ్ళి వందలకు వందలు తగలేసుకొన్నారు.

"మైత్రేయి"

అక్కడ కుదరలేదు. మళ్ళీ కంచిదగ్గర ఎవరో స్వామి ఉన్నారని ప్రయాణమయింది. అక్కడికి వెళ్ళారు. వెళ్ళకపోగా, అక్కడనుంచి రానంటుందట! పాపం, ఆయనకు పెద్ద ఇబ్బంది వచ్చిపడింది. మంచి వ్యాపార ... పోయింది..ఆమెతో పాటు అక్కడే వుంటున్నారు. ఆమెకు లేనిపోని కూడా లేకుండాపోయింది. ఇంకో స్వామి దర్శన మీయాలేదు అంటుందట. ఇట్లా ఆమె శృంగారమైన అలుకను ఆయుధంగా ఉపయోగించుకుని సంసారం నరకం చేసుకుంది. ఆమె ఇక మారదు, ఆయన మార్చలేరు. ఉభయులు ఆ శక్తిని పోగొట్టుకున్నారు వివా, వారికి ఆమె "కోరుకున్న అగ్ని!" ఆమె 'వంది' అంటే వారు వంది' అనవలసిందే!

ఇక మా తోడికోడలు శ్యామల వుంది. ఎప్పుడూ దానికి భర్తతో ప్రతిమాలించుకోవ... 'సారీ! అన్నం తినమని కూడా మరదిగారు చెప్పాల్సిందే! అసలు మగవారు కూడ స్త్రీలతో అంత చనువుగా వుండకూడదులే! స్త్రీ అప్పుడే నెత్తికెక్కుతుంది! మా ... గారు గడసరి. వినేవాం! ఆమెలో ఒక బలహీనత వుంది ఆమె అనుకున్నది తప్పనిసరిగా మనం కాదనకుంటే ఆమె ప్రసన్నంగా ఉంటుంది. ఎగురుతూ వుండా వుంటే చాలు! మనసుపోయింది! శ్యామల అలా కాదు వుండించి తీరుతుంది. పైగా రెట్టిస్తుంది.

(64-వ పేజీ చూడండి)



మూలలకు ముచ్చటైన డిజైన్లు.
టేబుల్ క్లాత్స్‌కి కర్టన్‌లకీ అందంగా ఉంటాయి.
సుహాసిని; రాజమండ్రి.

★ ఆదర్శాలు ఆచరణలు ★

(33-వ పేజీ తరువాయి)

చెప్పటానికి నాకు అవకాశం కాని, వ్యతిరేకించాలని ఉండేది కాదు అసలు. చిన్న విషయాలే మనిషి కెంత తల్లక్రిందులు చేస్తాయి అది అనుభవించిన వాళ్ళకే తెలియాలి ముఖ్యంగా పెళ్ళిదగ్గర వచ్చేసరికి చాలా బాధిస్తుంది ఆ వ్యవహారం, ఆడవాళ్ళు కూడా ఉద్యోగం చెయ్యడమే 'అందరూ చేస్తున్నారని' ఊహలాటపటం కాదు.

కాలేజీలో ఉండగా మేము ఆరుగురం చాలా స్నేహంగా ఉండేవాళ్ళం. ప్రతి సంవత్సరం పిక్‌నిక్‌కి ఎవరితోటకో వెళ్ళేవాళ్ళం. ఇప్పుడు పెళ్ళికాకుండా మిగిలింది ప్రమీల ఒక్కతే. సావిత్రి దగ్గరనుంచి ఈ ఉత్తరం వచ్చింది.

"మనమందరం కలిసి పిక్‌నిక్‌కి వెడుతుండేవాళ్ళం కదా. ఈయేడు కుటుంబాలతో వెడదాం. ఈసారి ఇంకా ఎక్కువ సరదాగా జరగాలి. కనకలత అన్ని ఏర్పాట్లు చేస్తోంది" అని.

సావిత్రి డాక్టరయింది. వాళ్ళాయన ప్లీడరు. కనకలత, ఆమె భర్త ఇద్దరూ కూడా కాలేజీ లెక్చరర్లు. సావిత్రి, కనకలత కూడా చాలా సరదాగా ఉంటారు. వాళ్ళకి నా సంగతి తెలియదు.

కాని ఇన్నాళ్ళకి మళ్ళీ వాళ్ళందరితో కలిసి సరదాగా గడపాలని నాకు చాలా కోరిక కలిగింది.

అన్నయ్యతో చెప్పాను. ఆయన స్పష్టంగా అన్నారు. "వాళ్ళంతా కొత్త నాకు మొహమాటంగా ఉంటుంది. నేను రాను." అని. నన్ను ఒక్కదాన్నే వెళ్ళమన్నారు.

మొదట నాకు వెళ్ళాలనిపించలేదు. గుబులు కలిగింది కాని తరవాత ఎందుకు వెళ్ళకూడదు? తప్పకుండా వెళ్ళాలి. ఉద్దేశాలు కేవలం మాత్రాన మనం చేసే-తప్పేముంది! ఎవరి అభిప్రాయాలు వాళ్ళు నెరవేర్చుకుంటూ అనురాగంతో ఉండలేమా. ఇది సాధించలేనా అని నాకు చాలా పట్టుదల కలిగింది. ఆయనదగ్గరకు వెళ్ళి,

"సరే నా స్నేహితురాళ్ళను చూసి చాలా రోజులయింది. నాకు వెళ్ళాలని ఉంది ఒక ముప్ఫై రూపాయలు మాత్రం మీరివ్వాలన్నాను." నాకోసం డబ్బు అడగటం అదే మొదటిసారి.

"నీకు తెలియనిదేముంది విమలా. నీ ఖర్చుకి అంత కావలసి వస్తే ఇంటి ఖర్చుకి వంద నాకిస్తావా మన ఖర్చులు ఎంత అవుతాయో నీకు. మీకంతా యాత్రలో పదిహేను రూపాయలు గుప్పెట్లో పెట్టాను పాతిక రూపాయలతో. ఇంకెక్కువ మిగులుతాయి?"

తలుచుకుంటే ఇవ్వలేరా! వద్దా కూడదా. నాకు చెప్పలేని అవమానం వచ్చింది. అడిగి లేదనిపించుకున్నానని. తగినా ఇటువంటి కేమైనా జరిగితే "మరి సంపాదన తక్కువనీ, నీ సరదాలకి నేను ఖర్చు పెట్టలేననీ" అంటూండేవారు.

నిజమే ఎక్కువ సంపాదన లేకపోవచ్చు. నేను తలకిమించిన కోర్కెలేమీ కోరలేదు. అంత అవివేకురాలను కానని నాకు తెలుసు. అంతమాత్రానికే చిన్న చిన్న సరదాలు తీర్చుకోకుండా ఎవరు ఉంటారు? కేవలం తినటం, కట్టుకోటమే జీవితం అంటే ఎవరికీ విసుగు పుట్టదు!

మీ అన్నయ్య గురించి చెడుగా చెప్తున్నానని నువ్వు అభిప్రాయ పడవద్దు. అనంతా! నువ్వు చదువుకున్న దానివి కనక ఈ పరిస్థితుల్ని అర్థం చేసుకోగలవని చెప్తున్నాను. తరవాత ఉద్యోగం కోసం ప్రయత్నించాను. ఇదివరకు చదువుకున్న ఊరిలో ఇది కాలేజీ ప్రిన్సిపాల్ తప్పకుండా ఉద్యోగం ఇస్తానంది.

మీ అన్నయ్య ఎక్కువేమీ మాట్లాడలేదు.

"నాకు ఆడవాళ్ళు ఉద్యోగం చెయ్యటం ఇష్టంలేదు కాని నీకు నా సంపాదన చాలకపోతే నీ సరదాలు తీర్చుకోవాలనే కోరిక ఉంటే ఉద్యోగం చేసుకో" అన్నారు. ఆ మాటలు విన్నాక ఉద్యోగం మానేద్దాం, అనిపించింది.

"ఆయన సంపాదనతో తృప్తి పడలేనా! అధికంగా దుస్తులెందుకు నగలెందుకు తృప్తిపడగలను, సామాన్యురాలిగా బ్రతకగలను కాని నేను సాధించింది ఏమిటి, ఇంత చదువుకుని. ఇన్ని అభిప్రాయాలు పెంచుకుని! అతని ఉద్దేశాలు వేరు, నా ఉద్దేశాలు వేరు. ప్రపంచమంతా నాగరికత వ్యాపించి చెందుతుంటే ఇంకా ఈ దాస్యభావాల క్రింద నలిగిపోయి బాధపడటమేమిటి? 'అత్తయ్య' వాడు ఏడుస్తున్నాడు. నీ బుద్ధి ఎక్కడికి వెళ్ళింది?" అన్నారు. దీన్ని భరించగలిగే శక్తి నాలో ఉండి కూడా నేనెందుకు బలహీనురాలిగా ఉండాలి!


అది ఒక ఆవేశం అనంతా!

ఆ రాత్రి నేను పడినబాధ వర్ణనాతీతం.

మీ అన్నయ్య నా ఉద్దేశాలలో కొంచెమైనా ఉత్సాహం చూపించిఉంటే నేను ఉద్యోగానికి ప్రయత్నం చేదాన్ని కాదేమో! ఆయనకి యిష్టంలేనిపని అని బాధ, ఏమైనా దీనిని సాధించాలని పట్టుదల, ఈ రెండిటిమధ్య ఎంత నలిగిపోయానో చెప్పలేను మాటలలో.

"విమల ఆడపిల్లల కాలేజీలో ఉద్యోగం చేస్తుందిట" అని మీ అమ్మగారు మామగారితో చెప్పారు.

"శేఖర్‌కి ఇష్టమైతే, నాకు చెప్పనక్కరలేద"న్నారు ఆయన. ఆయన ఇంటివిషయాలు



"నాన్నా, అమ్మ కాఫీలు భోజనానికి పిలుస్తోంది."
చిత్రం: వి. వి. సత్యమూర్తి, రామచంద్రపురం.

అంటే తప్పించుకోలేక, నా అమ్మకి చాలా కోపం వచ్చింది. ఇప్పటికీ కోపమే. అన్నయ్య ఉద్యోగం చేసి చెప్పి చాలా మాటలు తిట్టాడు.

"ఇంక నీకు నా లెక్క లేదు. నిన్ను నీవే పోషించుకోగలవని, "ఒక యాత్రకు పోయాలా అన్నా ఇస్తావా?" అని "బ్యాంక్ లో ఎంత నిలవ ఉందని".

ఆ మాటల్లోని పరిహాసాలకు గుండెల్లో గుచ్చుకుంటుంది. కాని అన్నింటికీ ముందు సహనమే అని నవ్వుతూ ఉంటాను. ఇప్పటికి పరిస్థితులు కొంత సర్దుకున్నాయి అనంతా. సరే. నా సరదాగా కనిపించే ప్రవృత్తి చూసే నాకు సమస్యే లేదనుకున్నారు. పరిస్థితులతో ఇంత పోరాడానని అనిపించదు కదూ!" అంది చిరునవ్వుతో.

అనంత కూడా నవ్వుతూ, "అసలు మన అలవాట్లే అన్నింటికీ మూలం, ఈ సృష్టి అంతా భగవంతుడి లీలా జనితం అన్నట్లు. చిన్నప్పటి నీ స్వభావాన్ని బట్టి నువ్వు అన్నీ సహించగలవని కలదానివనే అనిపించేది కాని, ఇట్లాగ పట్టుదలతో సాధించగల స్వభావం కలదానివని అనిపించేది కాదు. ఇప్పటికీ నాకది ఆశ్చర్యంగా ఉంటుంది. పెద్దవాళ్ళయాక ఎట్లా మారిపోతారా అని" అంది అనంత.

తరవాత ఒకగంట విమల అనంతకి బొట్టు పెట్టి చీర, రవికెలగుడ్డ, మిఠాయి ఇచ్చింది.

"మొన్న నేను దూరంగా ఉన్నా అన్నీ ఇచ్చి పేరంటం చేసి తీసుకువచ్చింది మళ్ళీ నువ్వు ఇవ్వాలా, వదినా?" అంది అనంత.

"నా ప్రియమైన స్నేహితురాలివి గానే అభిమానపాత్రురాలివి అయిన వదినగానో నేను ఇవ్వకూడదేమిటి? నా చేతులతో ఇస్తే నాకు తృప్తిగా వుంటుంది. పేరంటానికి రావాలని సరదా పడ్డాను కాని, పరీక్షలు ఉండటం వలన రాలేకపోయాను" అంది.

అనంత భర్త ఆనందరావ్ ని, అన్న శేఖర్ ని పోల్చి ఆలోచించింది. ఇద్దరి స్వభావాలలో స్థితిగతుల్లో చాలా భేదముంది. కాని తనకీ, వదినకీ ఒకలాంటి సమస్యే ఎదురయింది. వదిన ఉద్యోగం చేస్తోంది. తనకి చెయ్యాలని కోరిక వుంది. తనకు ఎంత ఇష్టం ఉంటే ఏంకాను తన అభిప్రాయాలు నెరవేర్చుకోలేదు. ఒక పద్ధతిగా నెలకి యాభై తనకివ్వమని అడిగితే తనభర్త ఇవ్వగలిగి ఉండికూడా ఇవ్వలేదు. ఎంత చులకనగా అనుకుంటారు! నాది, నీది అనే భావం తనకి ఇష్టంలేదట. పోనీ అడిగింది, కోరిక తీర్చాదామనే తలంపు ఆయనకెందుకు కలగకూడదు? మద్రాస్ వదిలి చేయించుకుని వేరుగా సినా ఉండాలి. ఉద్యోగం కూడా చెయ్యాలి. మంచి మాటలతో మరిపిస్తే అన్నీ సమ్మోస్తూ. ఎంత బల

★ ఆదర్శాలు ఆచరణలు ★

సంసారానికి చివరికి తనే లొంగిపోయిందే. విమలకి ఎంత పట్టుదల! భర్తమీద ప్రేమ ఉన్నప్పుడు నిగ్రహించుకుని, ఆశయాన్ని సాధించటం నిజంగా గొప్పతనమే" అనుకుంది.

అంతలో ఆడపిల్ల పుట్టింది. బారసాలకి ఆనందరావు, సుభద్రమ్మగారు వచ్చారు.

"మూడవ నెల రాగానే పిల్లని తీసుకుని రా. ఆడపిల్లయితే సరే, ఇంటికి లక్ష్మి" అంది ఆవిడ.

"అట్లా వున్నావేం?" అన్నాడు ఆనందరావు.

"ఎట్లా వున్నాను" అంది అనంత "ఏదో ముభావంగా వున్నట్లు, దూరమైపోయినట్లు అనిపిస్తోంది అనంతా" అన్నాడతను. అనంత ఏమీ జవాబివ్వలేకపోయింది.

మూడవ నెల రాగానే పంపించమని చెప్పి ఆనందరావు, సుభద్రమ్మ గారు వెళ్లారు.

"మీ కాలేజ్‌లో ఏమైనా ఖాళీలు ఉన్నాయా?" అని అడిగింది అనంత.

సాయంకాలం వరండాలో కూర్చున్నారు. వేసవి కాలం. అనంత కూతురికి పౌడర్ వేస్తోంది. కాఫీ కప్పు అందుకుంటున్న విమల తలెత్తి అనంతని చూస్తూ—

"ఏం, నీకు కూడా ఉద్యోగం చెయ్యాలని ఉందా? ఏదా నీకేం అవసరం అనంతా. ఈ మధ్యే కెమిస్ట్రీ డెమాన్‌స్ట్రేటర్ వెళ్ళిపోయింది. ఇంకా ఎవరూ రాలేదు ఆవిడ ఖాళీలోకి" అంది విమల.

ఆలోచనగా నవ్వుతూ— "నాకేమీ అవసరం లేదు కానీ, ఉద్యోగం చేస్తే ఎలా వుంటుందో చూడాలనిపిస్తుంది. కొన్నాళ్ళు చెయ్యాలని వుంటుంది" అంది అనంత.

"మీ అమ్మగారు మాత్రం నామీద కోప్పడతారు. నేనే నేర్పానంటారు. ఆమాట మాత్రం నామీదకు రానివ్వకు" అంది విమల నవ్వుతూ.

ఒక నెల్లో సాయంత్రం అనంత, విమల సినిమాకి వెళ్దామని తయారవుతున్నారు. అనంతకి పాపాయిని వదలి వెళ్ళటం కొత్త. తల్లికి మరీ మరీ చెప్పింది.

'నాకు తెలుసులే. మీ అమ్మల్ని పెంచింది నేను కాదూ. మీరేం ఆయాల చేతుల్లో పెరిగారనుకున్నావా? నువ్వు వచ్చేటప్పటికి పువ్వులా నిద్రపోతూంటుంది చూడు,' అంది తల్లి.

అప్పుడే కోడలికి సాయంత్రం డ్రెస్ వేసి ఆయాకి ఇస్తోంది విమల. తనకి తగిలే మాటలు వినటం విమలకి అలవాటే. జవాబివ్వదు ఎప్పుడూ. జవాబిచ్చినా నవ్వుతూ పరిహాసంలోకి కలుపుతుంది. కాని ఆ రోజు మాత్రం—

"పదే పదే నన్ను అంటే నాకూ కష్టంగానే ఉంటుంది. నా సహనానికి కూడా హద్దు ఉంటుంది. ఎంత సహించి అందరితో కలిసిమెలిసి తిరుగుదామన్నా చెప్పలేనంత బాధ ఛేదించుకు పోయేలా ఆ మాటలు. ఏమనలేక నవ్వుతాను నేను. అంతకంటే ఎక్కడికో దూరంగా పోయి ఒంటరిగా ఉండటం మంచిది!" అంది బాధాకోపంగా.

తల్లి అన్న మాటలకి అనంతకి కూడా కష్టంగా తోచింది. వదినలాంటివాళ్ళని అమ్మ మాటలతో నొప్పి బాధించటం చాలా అన్యాయం. వదిన ఓర్చుకుంటుందని, పట్టించుకోదని కాబోలు అమ్మకి చులకన." అనుకుంది అనంత. విమల ఆ మాటలు అని అక్కడనుంచి వెళ్ళిపోయింది. ఇంక ఆ రోజుకి సినిమా ప్రోగ్రామ్ ఆగిపోయినట్లే అనుకుంది అనంత.

పది నిముషాలలో విమల వచ్చి "పద అనంతా! సినిమాకి వెళ్దాం" అంది.

సినిమా ఇంకా మొదలుపెట్టలేదు

'మళ్ళీ ఇక ఈ రోజు రావేమో అనుకున్నాను" అంది అనంత.

విమల నవ్వు మొగంతో

"నాకోసం నిన్నొప్పించటం, నిరాశ పొందించటం ఇష్టం లేక అనంతా! వెళ్దామనుకున్నాం, ఎందుకు మానటం! ఇవేళ నాకు చాలా కష్టం తోచింది. అవి పెద్దవారు ఏదో అన్నా, నేను ఊరుకోవలసింది. నా అవమానాన్ని అనుభవించలేక పోయానే అని నాకిప్పుడు బాధగా ఉంది" అంది.

వదిన ఎంత మంచిది! అనుకుంది అనంత.

ఆ మరునాడు అనంత, తల్లి భోజనం చేస్తున్నారు విమల కాలేజీకి వెళ్ళింది.

సాధారణంగా భోజనం చేసేటప్పుడు తల్లీ కూతుళ్ళు పాతసంగతులు చెప్పుకోవటం, కుటుంబ వ్యవహారాలు చర్చించటం అలవాటు.

"ఇంత కష్టపడి పిల్లల్ని కని, కని పెంచుతాము. పెద్దవాళ్ళయాక వాళ్ళు మాటేనా వినరు. తల్లిదండ్రి అంటే పరాయివాళ్ళలాగే చూస్తారు. మగపిల్లల వరకు; భార్య వచ్చాక అదిష్టం ఎంత చెప్పినా. అంత ఈ కాలం ఆడపిల్లలు కూడా చదువుకుని ఉద్యోగాలని వచ్చి చెప్పినమాట వినడం మానేశారు" అంది కసుర్న మాటలకి విసుగుతున్నట్టు.

'అమ్మా కాలం పద్ధతులు మారిపోయాయి. ఎల్లకాలం ఒకలాగే ఉంటుందా? మీ చిన్నప్పుడు ఉన్నట్లుందా ఇప్పుడు. అట్లాగే మేం పెద్దవాళ్ళమయ్యేటప్పటికి ఇంకా మారిపోతాయి పద్ధతులు. అయినా ఇందులో నీకు నచ్చనిదేమిటమ్మా"

"అనేకాగా అనంత. పిల్లలమీద ఎన్నో ఆశలుంటాయి. వాళ్ళు మనకి సంపాదించి పెడతారని కాదు వాళ్ళని పెంచేది. పిల్లల దగ్గర నుంచి ప్రేమ, అభిమానం కొంతైనా. నలుగురు పిల్లలున్నా ఎవరూ దగ్గర లేరు. అక్కడ దూరదేశంలో ఉండి, ఎప్పుడో కాని రారు. అన్నయ్య మీ పెద్దవదిన పోరటం వల్లనే బదిలీ చేయించుకున్నాడు. ఇంక కావలసిన చిన్నకోడలు, వదిన ఇది. ఇంటి నుంచి చెప్పలు అక్కరలేదు. తన ఉద్యోగం, తన భర్త, తన పిల్లవాడు అంతే. అత్తగారని, ఇల్లని ఏమీ పట్టదు మొన్న జరిగిన సంగతి చూశావుగా. ఇంతకంటే ఎక్కడికేనా ఒంటరిగా ఉండటం మేలని అనేసిందా!"

విమలపట్ల అనంతకి చాలా సానుభూతి ఉంది. కాని తల్లి దగ్గర ఏమీ అనలేకపోయింది.

"చదువుకున్న వాళ్ళకి వాళ్ళ అభిప్రాయాలు వుంటాయి అమ్మా. మగ చదువుకున్న కోడల్ని చేసుకుంటేని. ఇంకా విమల లాంటిది నయమ్మా. మొన్న ఏదో ఆవేశంలో అంది కాని నిజంగా, మీ అందరికీ దూరంగా వెళ్ళాలని లేదు. ఈ రోజుల్లో సుందర అనేక మంది కూడా ఉద్యోగాలు చేస్తారు. ఆ పరిస్థితులు రాక తప్పదమ్మా. మీ లాంటి అత్తగార్లు సర్దుకుపోవాలి మరి!" అంది నవ్వుతూ.

"చదువుకుంటే మాత్రం అందరూ ఉద్యోగాలు చేస్తున్నారా? నువ్వు మీ అత్తగారి దగ్గర ఉండి చక్కగా కాపురం చెయ్యటం లేదూ. పోనీ చేసినా సరే, మాకు దూరంగా వెళ్ళాలని కోరుకోవటం మా మనసుకు ఎంత కష్టం కలిగిస్తుంది. వాళ్ళు మాకు సంపాదించి పెట్టనవసరం లేదు. మా బతుకులు గడిచిపోయేటందుకు లోటు లేకుండా మీ నాన్నగారు సంపాదించారు. మేము కోరుకునేది ఏమంటే ఇంటి నిండా పిల్లలు తిరగాలని, సుఖంలోనూ కష్టంలోనూ సానుభూతి చూపించేవాళ్ళుండాలని. అమ్మా [illegible]

భార్య: ఇప్పటికి మన అబ్బాయి మాట్లాడటం నేర్చుకొన్నాడండీ!

భర్త: నిజంగానా?

భార్య: అవునండీ! మేము 'జూ'కు వెళ్లాము. అక్కడ కోతిని చూసినప్పుడు మనబాబు "నాన్న" "నాన్న" అన్నాడండీ!

—[illegible]

సేవ చేసేటందుకు నర్సుకర్లూ వస్తారు, సౌకర్యాలు వసాయి కాని, తన వాళ్ళు దగ్గర ఉన్నారన్న ... ఉండదమ్మా. అనంతా" అంది తల్లి ... వుతున్న కళ్ళతో.

అనంత మనసు కరిగిపోయింది. గాంభీర్యం, ప్రేమఉట్టిపడుతూ ఇంట్లో మసలుతూ ఉండే అత్తగారు మనఃపథంలో కదలింది.

మూడవనెల రాగానే అనంత పడకానని ప్రయాణమయింది అత్తవారింటికి. తండ్రి తీసుకు వెళుతున్నాడు. పాపాయి నిద్రపోతుంటే తొడ మీద పడుకోబెట్టి తను కిటికీగుండా బయటికి చూస్తోంది.

"పాపాయిని చూసి అత్తగారు చాలా మురిసిపోతుంది. అది నాకు తెలుసు. కాని ఒకప్పుడు అవిడకి దూరంగా ఉండాలని నేనే అనుకున్నాను కొడుకు, కోడలు, మనవలు దగ్గర ఉండాలని అన్నప్పుడే బాధ కాదూ అవిడకీను" అనుకుంది. అనంతకి మనసులో అత్తగారి మీద అభిమానం గాఢంగా పొంగుకు వచ్చింది. రైలు వెళుతుంటే అనంత మనసులో అనేక విషయాలు సింహావలోకన మవుతున్నాయి.

"ప్రపంచం ఒక కొత్త నాగరికత వైపు నడుస్తోంది. మన దేశంలో స్త్రీ విద్యతోపాటు, ఆడవాళ్ళు ఉద్యోగం చెయటం, దానివలన సాంఘిక జీవితంలో అనేక మార్పులు వస్తాయి. అంటే పాశ్చాత్య నాగరికత ప్రపంచమంతటా క్రమ్మి మన దేశాన్ని కూడా ఆవరిస్తుంది. క్రమంగా మన సంప్రదాయాలు క్షీణిస్తాయి కాబోలు. కాని ఈ నాగరికత సామాన్య మానవుడికి అందించిన దేమిటి? వేషం, దర్పం, సౌఖ్యం మీద లాలస మాత్రం కలిగిస్తున్నాయి. జీవితానికి విలువలు తగ్గిపోయినాయనిపిస్తుంది. మంచితనానికి, నియమబద్ధమైన ప్రవర్తనకి విలువ పోయింది.


నేను ఆయన ఇష్టానికి వ్యతిరేకంగా ఉద్యోగం చెయ్య లేను. ఈ హృదయానికి తృప్తినిచ్చే ఆ అనురాగాన్ని కాదని పరిస్థితులతో పోరాడే శక్తి నాలో లేదు. కాను నేను బలహీనురాలిని కాబోలు! స్త్రీలలో ఉండే తని అంశమే నాన్ని అబలంగా చేస్తోంది.

పరిస్థితుల నెదిరించటం గొప్పతనమే కావొచ్చు కాని, అందుకు స్త్రీత్వమునకే మమతాపూరితమైన మృదుత్వ లక్షణం స్త్రీలలో వశించాలి.

అది నాలో వశించనివ్వను. నేను బలహీనురాలిగానే ఉంటాను. ఆ ఇంట్లో అందరూ ఆనందంగా నవ్వుకోవటమే నాకు కావాలి" అనుకుంది. అనంత ఇటు తిరిగేటప్పటికి నిద్రపోతున్న పాపాయి లేత పెదవులమీద చిరునవ్వు దోబూచులాడుతోంది.

★

రాబిన్ హుడ్



(గతసంచిక తరువాయి)

8

ప్రగలంత నా గుండె
పగిలిపోతున్నాది—
మనసులో నా బాధ
మాసిపోతున్నాది!!
మరపించి మురిపించి
మరచింది వరాలు—
మరపురాన్న హాయి
మనసు లేదనుకుంది!!
జాలితో నా గుండెలో
వెలుగు రిచ్చె కళిక—
ఆరిపోయా గాథ
తీరిపోతున్నాది!!

ఓరోజు తూర్పు తెలతెలవారే వేళ సన్నగా ఈ గీతం వినిపించింది. సంగీతం జాలిగా బాధగా ఉంది. ఉన్నా తీయగానే ఉంది. ఆ పాట వింటే గుండె కరిగిపోయింది రాబిన్ హుడ్!!

అదో విరహ గీతం. ఎవరిదో మగ కంఠం. షెర్వుడ్ అడవిలో ఎవరిదీ పాట! రాబిన్ కు భలే ఆశ్చర్యం వేసింది. వెంటనే వెళ్ళి ఆ పాడే దెవరో చూడాలని లేచి, లేడిలా లేచిందే పయనంగా పొదల చాటుగా ముందుకు వెళ్ళాడు. అలా పోగా పోగా అక్కడ ఒక రాతి తిన్నె, ఆ తిన్నెపైన ఓ పద్దెనిమిదేళ్ళ పడుచు వాడు, ఆ పక్కనే ఓ సెలయేరు కనిపించాయి. ఆ పడుచువాడి కంటనీరు. ఆకన్నీరు సెలయేటికి ఉపనది అయింది. ఆ సెలయేటిలాగానే మెల్లగా పాటకూడా సాగుతోంది. ఆ పడుచు వాడు ఎర్రటి చొక్కా తొడుక్కున్నాడు. ఊదారంగు లాగూ తొడిగాడు. నెత్తికి ఓ ముచ్చటైన మూడురంగుల టోపీ ఉంది.

శుభశ్రీ

అలా చూస్తుండగానే ఆ పడుచు వాడు మెల్లిగా లేచి దారివెంటనే నడవసాగాడు. పాట ఆపలేదు. రాబిన్ కు ఆ పాట ఎంతో జాలిగానూ తీయగానూ ఉంది.

ఇంతలో వెనకనించి లిటిల్ జాన్ రాబిన్ దగ్గరికి పరిగెట్టుకుంటూ వచ్చి 'బాస్, ఈ పడుచువాణ్ణి రోజూ నేను చూస్తున్నాను. ఈ ఏడుపాట నిజమూ, క్షేమమూ అని అంతుతేలక ఆలోచిస్తున్నా... కొంపతీసి షెరీఫ్ వేసిన ఎత్తు కాదుకదా...... మన గుట్టు పట్టుకునేందుకు ఈ తమాషా వేషం వేసి ఈ పడుచు పిడుగు రాలేదు కదా' అన్నాడు ఒక్కబిగిని.

రాబిన్ హుడ్ జాన్ మాటలు విన్నాడు. ఏం మాట్లాడలేదు. ఏదో కాసేపు ఆలోచించాడు. లిటిల్ జాన్ చెవిలో ఏదో ఊదాడు.

మరో నిమిషానికల్లా ఈ ఏడు అడుగుల ఓకు చెట్టా ఆ పడుచువాడి దారికడ్డంగా నిలబడింది! పాడే పాట ఆపేశాడు యువకుడు. నిమిష నిమిషానికి నిట్టూర్పుతో తలవంచుకుని నాలుగడుగులు ముందుకు వేశాడు.

"ఎవరు నువ్వు" గంభీరంగా అడిగాడు లిటిల్ జాన్.

జాలిగా చూశాడు పడుచువాడు. 'నే భగ్నప్రేమికుణ్ణి—రోమియోకు సోదరుణ్ణి' అని బదులు చెప్పాడు. లిటిల్ జాన్ ఏడడుగుల పొడుగునా నిట్టూర్పి జాలితో కరిగిపోయాడు.

కాని జాలి కనిపించకుండా—

'ఏయ్. నీ సంగతి తెలుసా. రాబిన్ హుడ్ ముఠాలో బందిపోటు దొంగని. ఎందుకయినా మంచిది. పర్సు దగ్గర పెట్టుకో ముందు' అన్నాడు.

'నా పర్సు నా దగ్గరే ఉంది. కాని నావాళ్ళే నాదగ్గర లేరు' బాధగా అని వాపురుమన్నాడు భగ్న ప్రేమికుడు!

ఇప్పుడు లిటిల్ జాన్ నిజంగా నీరైపోయి-ఆ పడుచువాణ్ణి దగ్గరికి తీసుకుని 'ఏమిటి నీ బాధ? ఏమిటా బాధ నాతో చెప్పవూ?' అని బుజ్జగిస్తూ అడిగాడు. ఇదంతా చూసిన రాబిన్ హుడ్. పొదల్లోంచి బయటికి వచ్చాడు. పడుచు వాణ్ణిచూసి జాలి పడ్డాడు. అతను

రాబిన్‌హుడ్ అని తెలియగానే ఇతను అదిరిపోయాడు. కాని జాలి పడ్డ రాబిన్‌ని చూసి ఆశ్చర్యపోయి 'నీదగ్గర కత్తులు కటార్లతో పాటు—జాలి, కన్నీరూ కూడా ఉన్నయ్యా నాయకా' అని అడిగాడు.

రాబిన్‌హుడ్ ఈ మాటకు ఉలిక్కిపడ్డాడు. "ఉంది మిత్రమా. నా నరాల్లో రక్తంతో పాటు జాలి దయకూడా ప్రవహిస్తాయి. దండైన గుండెకూడా ఉంది. అభాగ్యుల కథలు విని కార్చేందుకు కన్నీరూ—వాళ్ళ బాధలు తీర్చటానికి కావలసిన బలగం, బాధ్యతా ఉన్నాయి. అంతేకాదు. అసలు ఇప్పుడు నీ బాధ తెలుసుకుని నువ్వు ప్రేమించిన అమ్మాయిని నీ చేతుల్లో పెట్టాలనే తహతహకూడా మహాలావుగా ఉంది. సరే చెప్పు, ఇంతకూ నీ కథ' అన్నాడు రాబిన్.

"నేనొక అమ్మాయిని ప్రేమించాను" అంటూ అనగా అనగా కథలా మొదలెట్టాడు పడుచువాడు. "అక్కడే వరస—అస్సలు కథ - కానీ కా." అంటూ కులాసాగా నవ్వాడు రాబిన్‌హుడ్. కొద్దిగా సిగ్గుముంచుకొచ్చింది అబ్బాయికి. ఏం చెప్పలేకపోయాడు కాస్సేపు. "అయ్యో సంబడం— అంత సిగ్గెందుకు?—ఎవరా అమ్మాయి—ఏమా కథ?" అని అడిగాడు లిటిల్ జాన్.

"నా పేరు ఎలాన్-ఎ-డేల్. నేనో చిన్నదాన్ని - మనసిచ్చిన కన్నెదాన్ని ప్రేమించాను. ఇది ఏడేళ్ళ క్రిందటి సంగతి" అని ఏదో చెప్పబోతుండగా జాన్ అడ్డం తగిలి— 'అయితే అబ్బాయ్. నువ్వు పుట్టిన మొన్నాడే ఓ పిల్లదాన్ని చూసి పుట్టకముందే ప్రేమలో పడిపోయావా ఏం? పట్టుమని పద్దెనిమిదేళ్ళు లేవు' అని అదోరకంగా నవ్వాడు. "చెట్టల్లే పెరిగావ్ నువ్వూ... మరేం లాభం—ఒక్క పిట్టనైనా చేపట్టగలిగావా నీ జన్మలో" అని రాబిన్ జాన్ను ఎద్దేవా చేశాడు. 'చెట్టు పెరిగితేనేగా పిట్టవాలేది, చెబుతున్నా! భలేవాడివే మొత్తానికి' అంటూ మళ్ళీ జాన్ గుక్కతిప్పుకున్నాడు.

"ఊ—కానీ కానీ" అన్నారు మళ్ళీ వీరు ఇద్దరూ ఎలాన్-ఎ-డేల్ వైపు తిరిగి.

'మీ కంతా ఎగతాళిగా ఉంది. నే చెప్పను' అంటూనే బుజ్జగించగా బుజ్జగించగా మళ్ళీ చెప్పుకొచ్చాడు ఎలాన్-ఎ-డేల్. "ఏడేళ్ళనించీ మేం తనువులు వేరైనా మనసులొకటిగా, ఇళ్ళు దూరమైనా కళ్ళు కలుపుకుని ఆడిందాటగా పాడిందిపాటగా ఉంటున్నాం. నన్ను ఆమె ఎంతో గాఢంగా ప్రేమించింది. నేనూ ఆమెను ఎంతో ఇదిగా ప్రేమించాను" అంటూ గూడలు గట్టిగా నొక్కుకున్నాడు. 'సరిసరి—అటు తర్వాతేం జరిగిందీ' మళ్ళీ అడిగాడు లిటిల్ జాన్. వెంటనే ఎలాన్ కళ్ళు ఎర్రబడి, నీలాలతో నిండిపోయాయి. గొంతుపూడి నోటమాట పెగల్లేదు. అలాగే చెప్పాడు.

"ఇవాళ ఆమెతో నాకు పెళ్ళి జరగాల్సింది. ఇవాళ పొద్దున చర్చిలో మేం ఒక యింటివాళ్ళం కావలసింది. దేవుడు చిన్నచూపు చూశాడు. ఆ పిల్లతండ్రి ఓ మొండికాయ! పట్టినపట్టు వదిలితే ఒట్టు. డబ్బూదస్కం ఉందని ఓ ముసలాడు కళ్ళ



ఎలాన్-ఎ-డేల్ నీ అతని ప్రేయసినీ రాబిన్‌హుడ్ ఒకయింటివాళ్లను చేశాడు.

రాబిన్ హుడ్

ముసలాడికిచ్చి పెళ్ళిచెయ్యాలని ఈ ముహూర్తానికే ఏర్పాట్లు చేస్తున్నాడు. నా రాత రాలిపోయింది. ఒకసారి పోదామనుకున్న బతుకులు రెండై. గుండెలు మండిపోతున్నాయి. నేను గొప్పకి బీదైనా గుండెకు బీదను కాదు కదా. సిరి లేకపోయినా మగసిరి ఉంది కదా. ఈ అడవిలో ఓ చెట్టై పడున్నా బావుండేది అనిపించింది సరే వచ్చేశాను" అన్నాడు.

తలుక్కున రాబిన్, లిటిల్ జాన్ కంటకీ రెట్టుకుని అంతలోనే వీపుతట్టి 'భయంలేదు మిత్రమా! ఏడవకు. నేం ఉన్నాం. ఇంతకూ పెళ్ళిజరిగేది ఎక్కడ?' అని ఆదుర్దాగా అడిగారు.

'ఇటు డెర్బీషైర్ పోయేదారిలో—అయిదుమైళ్ళ పైచిల్లర దూరంలో—వెన్నెలవాగు పక్కా కొత్తచర్చిలో' అని ఆచూకీ చెప్పాడు ఎలాన్.

'సరే అయితే. బెంబేలుపడి బేలవుకాకు. గుండె నిబ్బరించుకో. నే ఉన్నాను. నువ్వు మనసారా ప్రేమించిన చక్కని చుక్కను నీపక్కకు తెస్తాను, వస్తాను' అంటూ రాబిన్ బయలుదేరాడు.

కొమ్ము బిగబట్టి కొమ్ముబూర మూడుసార్లు ఊదాడు. విల్లంబులతో వీరులు కొందరూ, అప్పుడే లేచి కళ్ళునలుపుకుంటూ నిక్షేపరాయుళ్ళు మరికొందరూ పాలోమని పరిగెత్తుకొచ్చారు.

అందులో ఒకణ్ణి పిలిచి రాబిన్—'ఎలాన్ మనకో నేస్తం' అని అప్పచెప్పాడు. మరో నిక్షేపరాయుణ్ణి పిల్చి 'ఇందుగో చూడ నేస్తం—మనకు

మనోవేగం' ఖుషీగా కులాసాగా హుషార్ చేయండి మీరంతా' అని, వాళ్ళను తర్వాత రమ్మని మరికొందర్ని వెంటతీసుకుని షెర్‌వుడ్ దాటి వెళ్ళిపోయాడు రాబిన్‌హుడ్. అతను ఒక మేళ గాడిలా వేషం ఫిరాయించాడు. భాష మరోలా మార్చాడు. వీరు, లందర్నీ వెన్నెల వాగు ఇసుక తిన్నెమీద ఉండమని ఎదురుగా చర్చిలో జరుగుతున్న పెళ్ళికి వెళ్ళాడు.

అక్కడ అంతా హడావిడిగా ఉంది. ఎవరో ముఖ్యులు రావాలి. అందుకని అంతా ఎదురు చూస్తున్నారు. అక్కడ పెళ్ళి జరిపించే బిషప్ ఒకడు ఉన్నాడు అతనితో తానొక మేళగాణ్ణని చెప్పాడు రాబిన్ 'సమయానికే వచ్చాన్, సమయానికే వచ్చాన్' అంటూ బిషప్ దక్కా పోయాడు.

తర్వాత భరోసాగా పెళ్ళివారంతా వచ్చారు. వయసు మళ్ళినా, పెళ్ళికొడుకు ఆభరణాలతో ఫెళ్ళుమంటున్నాడు. ఆ వెనక లేడిపిల్లలా ఓ పిల్ల. పూలతీవెలా సన్నగా, పూలతావిలా హాయిగా, పూలలా నిర్మలంగా వుంది. పెళ్ళికూతురయినా పెళ్ళికళ మాత్రం ఆమె మొహాన లేదు. ఆమె దిగులుగా ఉంది. తలవంచుకుంది. కారుమబ్బు కమ్మిన జాబిల్లిలా ఉంది.

రాబిన్‌హుడ్‌కి జాలి వేసింది. వెంటనే కోపం వచ్చింది. వాళ్ళను చర్చిలోకి తీసుకుపోయేముందు మేళాలు వాయించాలి. బిషప్ రాబిన్‌ని 'మేళం—మేళం' అన్నాడు.

'అరు—ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు' అని బిగ్గరగా అరిచాడు రాబిన్‌హుడ్. 'పదహారేళ్ళ బాలా కుమారికీ మూడుకాళ్ళ ముసలాడికీ పెళ్ళిచేస్తార్రా—వెర్రి' అని వెర్రిగా మొరాయించాడు.

అందరూ ఆశ్చర్యపోయి రాబిన్ వైపు చూశారు. పెళ్ళికూతురు ఆశగా చూసింది. బిషప్ వళ్లు మండిపోయింది.

'ఏయ్ మేళం—ఏమిటోయ్ నీ వాగుడు నోర్ముయ్' అని గర్జించాడు బిషప్.

'మేళంటమేళం—మీసమేళం'— అని పళ్లు పటపటలాడించి వాయిస్తా ఉండు' అని కొమ్ముబూర 'భం, భం,' అంటూ ఝుంగా ఊదేశాడు.

చూస్తూండగా బిషప్‌నోటికి తాళంపడి, నానా గందరగోళం అయిపోయి—దుమ్ము రేగిపోయింది. దుమారం కాస్సేపటికి చల్లారి, కొత్త పెళ్ళివారు తయారయ్యారు! కాస్సేపటికి ఎలాన్-ఎ-డేల్ కూడా వచ్చాడు. రాబిన్ దండుఅంతా పెళ్ళివారుగా, అదే చర్చిలో ఎలాన్-ఎ-డేల్‌కి అతని ప్రేయసికి ఫ్రయర్ టక్ పెళ్ళి జరిపించాడు. హాయిగా ప్రేమికులిద్దరూ ఒకింటివాళ్ళయినారు. ఆపక్కయిల్లూ షెర్‌వుడ్ అయింది. ఇంటికి అందరూ సందడిగా బయలు దేరి వెళ్ళిపోయారు.

(ఇంకావుంది)

ఉగాది

ఉగాది పండుగ వచ్చింది
ఊరికి కళకళ హెచ్చింది
వసంతఋతువు వచ్చింది.
వన్నెలు చిన్నెల దెచ్చింది.

చెట్టుచేమలు చిగురింప
పిట్టల కిలకిల లాడించ
కోయిల కూతల కూయించ
కోరిక మొలకల నెత్తించ.

క్రొత్త కోడలు వచ్చింది
క్రొత్తగ సారెను దెచ్చింది
అమ్మలక్కలు జేరాగ
అన్నిటి నెంతగ జూచారు.

నొసటను కుంకుమ బెట్టేరు
పడ్డెన పళ్లెము చేపట్టి
వరుసగ నారిలో తిరిగేరు.

పసుపు కుంకుమలు పంచేరు
వచ్చిన పండ్లను యిచ్చేరు

కొబ్బరి గిన్నెల పంచేరు
గొప్పగ సారెను యిచ్చేరు.

పశువుల కాపరి కృష్ణుండు
పాడిపంటలు వర్ధిల్లు
లగ్నం జూచును చంద్రుండు
లాభము గల్గును మన కెల్ల.

సన్నాయిమేళము వాయించి
పరిగ కంబువను పైవేసి
గంటలు మువ్వలు మ్రోగంగ
గంగిద్దు వీధికి వచ్చింది.

డూడూడూడూ బసవన్న
ఆడుము వీధిలో బసవన్న
ప్రతిగింజల బసవన్న
పండుగనాటి బసవన్న.

చైత్ర పాడ్యమి వచ్చింది
చరితకు ప్రాభవ మిచ్చింది
ఉగాది పండుగ వచ్చింది.
ఊరికి కళకళ హెచ్చింది.

తూమాటి కృష్ణమూర్తి.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బాలల సంఘం

ఉగాది రచనల పోటీఫలితాలు

నేను చేసిన మంచిపని

'ఎ' వర్గం మొదటి బహుమతి

రచన: పి. ప్రమీల. సభ్యత్వపు సంఖ్య 7952. కోట, నెల్లూరు జిల్లా

నేను మా హైస్కూలులో చదివే రోజుల్లో సుశీల అనే అమ్మాయి చదువుతూ వుండేది. ఆమెకు తండ్రి లేడు. తల్లి కష్టపడి సుశీలను చదివిస్తూ వుండేది. సుశీల మా వూరి ప్రక్కవూరినుంచి వచ్చి మా స్కూల్లో చదువుతూ వుండేది. రోజూ టిఫిన్ క్యారియర్‌తో భోజనం తీసుకొని వచ్చేది. ఒక్కొక్కసారి తెచ్చేదికాదు. ఎందుకలాగ తీసుకొని రాలేదని మేమడిగితే కడుపునొప్పిగా వున్నదని, అందువలన భోజనం చేయనని చెప్పేది. కాని నాకు మాత్రం సుశీలమీద అనుమానము కలిగేది. ఒక రోజు సుశీల ఒంటరిగా వుండగా అప్పుడప్పుడు భోజనం ఎందుకు తెచ్చుకోవడము లేదో చెప్పమని నేను ప్రతిమాలాను. అప్పుడా అమ్మాయి వారి ఇంటిలో జరుగుబాటు కష్టమని అందువల్ల అన్నము వండినరోజు తెచ్చుకొనేదని, లేని రోజు లేదని చెప్పింది. నాకు చాలా జాలి వేసింది. భోజనం లేకుండా స్కూలుకొచ్చి ఎలా చదువుతుందో అని ఆశ్చర్యం కలిగింది. వెంటనే నాకొక ఉపాయం తోచింది. ఆ రోజు మా క్లాసు బాలికలందరిని స్కూల్ వదిలిన తర్వాత ఉండమని చెప్పి గంట కొట్టిన తర్వాత అందరినీ వెయిటింగ్ రూముకు తీసికెళ్ళి సుశీల విషయం చెప్పాను. సోమవారం ఒకరింట్లో, మంగళవారం ఒకరింట్లో ఇలా ఒక్కొక్క రోజు ఒక్కొక్కరు భోజనం పెట్టాలని ప్రార్థించాను. నేను వారంలో ఒక రోజు భోజనం పెట్టే బాధ్యత తీసికొన్నాను. వారందరూ సహృదయులు కనుక ఒక్కొక్క రోజు ఒక్కొక్కరు భోజనం పెడతామని వాగ్దానం చేశారు. నేను చెప్పిన మాటలకు అంగీకరించినందుకు అందరికీ కృతజ్ఞత తెల్పి ఇంటికి పోవుటకు లేచాము. ఇంతలో హెడ్మిస్ట్రెస్ గదిలో ప్రవేశించటంతోనే అంతా లేచి భయంతో నిల్చున్నాము. వారు "బాలికలారా! నేను చాటునుండి మీ సంభాషణ విన్నాను. మీ వంటి బాలికలు ఈ స్కూలులో వుండటం నాకు చాలా సంతోషంగా వున్నది. మీ రెల్లప్పుడూ తోటివారి కిలాగే సహాయము చేస్తూ ఐకమత్యముతో మెలగండి" అని దీవించి వెళ్ళారు. మేమంతా సంతోషముతో ఇంటికి వెళ్ళాము. నేను చేసిన ఈ పని నాకు మంచి పనిగా తోచింది.



"ఉగాది పచ్చడి తిన్నావా"

ఫోటో: పి. కృష్ణకుమార్

నేను చేసిన మంచి పని

'ఎ' వర్గం

రెండవ బహుమతి రచన

గరిమెళ్ల ప్రభాకరశాస్త్రి;
సభ్యత్వపు సంఖ్య 7446.
పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా.

ఆ రోజు సోమవారం. నేను బడికి వెళ్లుటకు సిద్ధమై బయలుదేరితిని. నేను వెళ్లవలసిన ఇంకను మొదటి గంటకు టైము ఉండెను. నేను బడి ఆవరణములోనికి పోయి మా స్నేహితులతో ఏమో ముచ్చటలాడుచుంటిని. కొంత దూరములో రాముడు, రఘు, శేఖరు, మరికొంతమంది స్నేహితులు గుంపుగా కనబడిరి. నేను సంతోషముతో వారియొద్దకు బయలుదేరితిని. వారి మధ్య ఒక పిల్ల పరికిణి, జాకెట్టు వేసుకొని రెండు జడలతో అందమైన ముఖముతో నాకు కనబడెను. ఆ అబ్బాయిలు వారు ఏడ్పించుచుండిరి. ఆ పాప చాలా భయముతో నిలబడి యుండెను. నేను ఆ పాపను ఏడ్పించుటకు సంతోషముతో నా స్నేహితులయొద్దకు పోవలెననుకొంటిని. అది నా చెల్లాయి అయిన నే నేమి చేయుదునా యని ఆలోచన కలిగెను. పాప నాకు క్రొత్తదైనను నా చెల్లాయి వంటిదే! నేను ఆమెను రక్షించుటకు ముందరికి పోతిని. వారు చాలా మంది. వెంటనే నేను ఆ గుంపులోనికి దూరబడి "చెల్లాయి" అని చేతిని పట్టుకొంటిని. నా స్నేహితులు తెల్లబోయిరి. నేను త్వరగా క్లాసుకు తీసుకుపోతిని. ఎవరా పాప అని టీచరు అడుగగా నాకు తెలియదంటిని. పాప నవ్వుచు తన క్లాసులోనికి పోయెను. ఇప్పటికిని నాకు తెలియని ఆ పాప "అన్నాయీ" అని పిలచును.

* * *

'బి' వర్గం

రెండవ బహుమతి రచన

గాడిచెర్ల ఫణి. సభ్యత్వపు సంఖ్య 803. కాకినాడ.

"మానాన్నగారు"

నాన్నగారంటే నాకెంత యిష్టమో అంత భయముకూడా కలదు. నన్ను చిరుతిళ్లు కొనుక్కోనివ్వక నాకు టీఫను యింట్లోనే చేయిస్తారు.

ఆయన మనుష్యుల్ని మంచివృద్ధిలోనికి తీసుకురావాలని ప్రతిరోజూ బడిలో చెప్పిన పాఠములు యితరవిషయములు, పాఠముల ప్రశ్నలకు జవాబులు మొదలైనవి యింటి దగ్గర చెబుతారు. ప్రతిరోజూ సాయంత్రము బాగా చెమటపట్టేవరకు ఆడుకోమని రింగులు, బంతులు మొదలైనవి కొని యిచ్చారు.

నాన్నగారు మంచి సినిమా వచ్చినపుడు తీసుకువెళతారు. ఎప్పుడైన మావూళ్ళోకి సర్కసు వస్తే ముందుగా జంతువులన్నిటిని చూపించి అవి ఏవి దేశములలో ఎట్లా పెరుగునో చెపుతారు.

నాన్నగారికి విహారయాత్ర అంటే చాలా యిష్టము. మా అమ్మగారి వూరైన హైదరాబాదుకు వెళ్ళినపుడు అచ్చటగల చార్మినారు, గోల్కొండకోట మొదలైనవి చూపిస్తుంటారు.

అల్లాగే మా మేనత్తగారి వూరైన వరంపురం, మామ్మగారి వూరైన విశాఖపట్నం, రాజమండ్రి ప్రతీ సెలవులకు తీసుకువెళ్ళి అచ్చటగల దేముడిగుళ్లు, పురాతన కట్టడములు, మొదలైనవి చూపిస్తుంటారు.

వాటిని గురించి వివరముగా చెపుతారు. మా చుట్టుప్రక్కలగల పుణ్యక్షేత్రములు, చారిత్రప్రసిద్ధికెక్కిన ప్రదేశములకు తీసుకువెళ్ళి వాటి వివరాన్ని చెప్పి ఇంటికి వచ్చాక నా చేత అవన్నీ వ్రాయిస్తుంటారు.

నాన్నగారికి నా చదువంటే చాలా శ్రద్ధ. అందుచేతను బాగా చదువుతాను. ఆయన గొప్ప పురుషుల జీవితకథలు చెపుతూ నన్నుకూడా వారి అడుగుజాడలలో నడవమని ఆదేశిస్తూ ఉంటారు. నాకు పిల్లల పత్రికలన్నా, వారపత్రికలలో పడ్డ పిల్లల కథలన్నా చాలా యిష్టము. వాటిని పట్టి ఆదివారం మధ్యాహ్నం రేడియోవద్ద పిల్లల కార్యక్రమం వింటూ సాయంత్రందాకా చదువుకోనిస్తారు. వానిలో వచ్చే నాటకములు చిన్న చిన్న పిల్లలచేత వేయిస్తుంటారు. అందుకనే మా నాన్నగారంటే నాకు చాలా యిష్టము.

నాకు ఎక్కువ ఇష్టమైన వ్యక్తి

'బి' వర్గం మొదటి బహుమతి రచన

కె. వెంకట రవిమోహన్. సభ్యత్వపు సంఖ్య 8539.
ముప్పాళ్ళ, గుంటూరు జిల్లా.

మా అమ్మ

మా అమ్మ అంటే నాకు చాలా ఇష్టం. ఒకసారి నేను బడినుంచి పరిగెత్తుకొస్తూ పడితే పలక పగిలిపోయింది. నేను భయపడుతూ లోపలికెళ్లాను. అమ్మ ఏమంటుందో అని కళ్ల వెంట నీళ్లు వచ్చాయి. అమ్మ ఎందుకలా వున్నావంటే సంగతి చెప్పాను. "పోనీలే నాన్నా! పలక పగిలితే పగిలిందిలే - దెబ్బేమి తగల్లేదుగదా? అని సముదాయించింది. ఇంకోసారి నేను అన్నం ముందు మారాం చేసి అమ్మ ఎంత బ్రతిమాలినా అన్నం తినలేదు. అప్పుడు నాన్నగారికి కోపం ఎక్కువై "ఏమిరా! చెప్పినమాట వినవూ" అంటూ కోపంతో కొట్టడానికి వస్తే 'వింటాడు లెండి!' అని అమ్మ అడ్డువెళ్ళేటప్పటికి అమ్మకు తగిలింది దెబ్బ. 'ఈ అల్లరి వెధవను కొట్టబోతే పొరపాటున నీకు తగిలింది' అన్నారు నాన్నగారు అమ్మతో. అమ్మ మంచిది కాబట్టే నాన్నగారికికూడ బాధకలిగింది. నేను ఎంత అల్లరిచేసినా అమ్మ ఎప్పుడూ కొట్టదు. అల్లరి చేయకూడదని మెల్లిగా చెప్తుంటుంది. రాత్రి పడుకోబోయే ముందు దగ్గర పడుకోబెట్టుకొని చక్కటి కథలు చెబుతుంది. అసలు మా అమ్మను వదిలి నేను వుండలేను. రాజకుమారుల కథలు, రామాయణము, భారతము మొదలైనవి నాకు అర్థమయ్యేట్లుగా చెబుతుంది మా అమ్మ. ఎప్పుడూ నిజం చెప్పాలి. అబద్ధమాడితే దేముడు శిక్షిస్తాడని అంటుంది అమ్మ. గాంధీగారి గురించి చెప్పి ఏ జీవాన్ని హింసచేయకూడదు, మనలను బాధించేవారిని క్షమించాలి అని చెప్తుంది. నన్ను కన్నది మా అమ్మ. ఎన్నో కష్టాలుపడి పెంచింది మా అమ్మ. నాకు జ్వరం వచ్చినప్పుడు అమ్మ అన్నం తినకుండా నా మంచం దగ్గిరే వుండేది. అమ్మకు నేనంటే ప్రాణం.

* * *

రాజధాని కబుర్లు

(4-వ పేజీ తరువాయి)

అంగీకరిద్దాం. కాని - వివాహాది వ్యవస్థలకు వ్యక్తిపరంగా ఉన్న ప్రాముఖ్యతని విస్మరించి. జాతిభేదాల నిర్మూలనకు ఆ వ్యవస్థను సాధనంగా వినియోగించుకోడం సమంజసంగా కనపడదు.

'ముసల్మానులు పందిమాంసం తినరు; హిందువులు ఆవుమాంసం తినరు. శాకాహారికి మాంసమే ఇష్టంలేదు కాని సర్వమానవ సమానత్వ సాధనకొరకు అది ఇది తింటాను' అని నిర్ణయించుకోడంలో ఔచిత్యం కనబడదు.

ప్లేటో కాలంనాటి ప్రజాస్వామ్యంలో కాని నేడు స్విట్జర్లాండు వంటి దేశాలలో అమలులో ఉన్న ప్రజాస్వామ్యంలో కాని, శ్రీ గోరాకి విశ్వాసం ఉంటే అర్థం చేసుకోవచ్చు. పార్టీ వ్యవస్థ వంటి వ్యవస్థల ఉనికికి అభ్యంతరం చెప్పక, పక్షరహిత ప్రజాస్వామ్యం కావాలనడం అర్థం కాదు.

నేటి రాజకీయ పక్షాల నిర్వహణ తృప్తికరంగా లేదు. పార్టీవిప్పులు పాలిస్తున్నాయి అనలేను నేను. కాంగ్రెసేయులకు వ్యక్తిగతంగా అభిప్రాయాలున్నా తగదు; కమ్యూనిస్టులకు ఉండడానికి వీలే లేదు. సోషలిస్టులన్నీ తలచుకుంటే మనకే తోచవస్తుంది. ఈ పక్షాలన్నీ కలిసి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హతమారుస్తున్నాయి. కాని-గోరాగారికి అభిప్రాయం అమలులోనికి వస్తే జనమేకాని వ్యక్తులే ఉండరు.

అఖిల భారత తె. ర. మహాసభ

గతవారం ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షతన ఒక సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రాజధానీనగరంలో జరుగనున్న అ. భా. తెలుగు రచయితల మహాసభకు జరుగవలసిన సన్నాహాలలో ఒక చురుకుదనం ప్రవేశించింది.

వ్యక్తిగా కొందరు రచయితకు సమాజంలో స్థానం లేదు. అతని అభిప్రాయాలు అతనివి. అతని దృక్పథం అతనిది. రచయితల సమాజాలు కొన్ని సూత్రాలు నిర్ణయించి, ఆ సూత్రాలననుసరించి రచనలు సాగించమని కోరితే అది సాగనిపని.

కాని ఈ నాడు తెలుగు రచయితలు ఒక విచిత్రమైన పరిస్థితిలో ఉన్నారు. గతించినవాటిలో మేలిగా రచయితలు, వెనక్కి చూస్తూ ముందుకు నడుస్తున్నారు. నన్నయలో నేను నాలుగోవంతైనా ఉంటా-అనుకుంటేగాని తృప్తికలగదు వీరికి. మరికొందరు పాశ్చాత్యుల భావాలను, వారి గ్రంథాలలోని సన్నివేశాలను చీకటిలో దాచుకొని, తమవిగా ప్రకటించుకొంటున్నారు. సాహిత్యాల మేలు కలయిక సాధించే వ్యక్తులకు నేటి సమాజంలో ప్రచారం లేదు.

ఈ లోపాన్ని అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సవరిస్తుందనే ఆశ పూర్తిగా లేదు. కాని-పరిస్థితిని సాధ్యమైనంత లోతుగా పరిశీలించడానికి యత్నాలు జరగవచ్చు. దాదాపు ఎనభైమంది రచయితలకు ఆహ్వానాలు వెళ్ళాయి-ట! అధ్యక్షోపన్యాసాలు, ఆయా సాహితీ విభాగాలపై ప్రసంగాలు ముందే రాసి పంపుతున్నారట రచయితలు. ఆ ప్రసంగాలపై చర్చలు జరుగుతాయి. సభావేదికపైన, పత్రికలలోను ఈ ప్రసంగాలు వాదోపవాదాలకు దారితీస్తాయని ఆశిద్దాం.

ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘం ఏర్పడింది. కోశసంఘంలో పి.వి.జి. రాజా, చల్లపల్లి రాజా, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ప్రభృతులు ఉన్నారు.

రానున్న వారాల్లో పోనుపోను ప్రాముఖ్యతవహించే సంఘటన ఇది.

అనర్ఘ లేఖావళి

స్వామీ అనర్ఘానందులు ఇలా వ్రాస్తున్నారు:

"మేమీ వారం హిమాయత్ నగర ప్రాంతమున ఒక సందులో కాలిడవలెనని సంచరించుచుంటిమి. నగరపాలక సంఘము—నపాలక సంఘము అనవలయును గాబోలును—వారు స్థాపించిన దీపము లేలకో వెలుగకున్నవి. ఇది యా ప్రాంతముల పరిపాటియే యని దెలిసినది. మేము నడుచుచుండగా మురికి కాలవ కానరాకున్న కలుక్కొంపయందు మేము పొరపాటున త్రాగివచ్చిన త్రాగుబోతు డొకరుడు ఎదురైనాడు.

"సన్యాసులమగు మాకు ప్రాణికోటి యంతయు సమానమే. కోతి త్రాగివచ్చినను, ముల్లు గుచ్చుకున్నచో తీయుదుము. కాని—ఈ త్రాగుబోతు ఎదురైన వెంటనే బ్రతికియున్న బంగారమైన తినవచ్చునను సామెత పూర్వాశ్రమమున జరిగినది గుర్తుకొచ్చినది. ప్రక్కన దీపము వెలుగనిది, పృష్ఠభాగము వెనుక దాగితిమి.

"త్రాగుబోతులు చీకటిలో గూడ చూడగల్గుదురు గాబోలు, అతడు తిన్నగా మా దిశకే వచ్చెను. మేము కమండలువు ప్రక్కన పారవైచి, పరుగెత్తినాము. అతడు మమ్ము దరుముకొనివచ్చి, మా పాణి గ్రహణము జేసి, తాను హోలీలో కొనుకొల్పిన బొమ్మను ఎలదొంగిలించినావని కట్టడి చేసినాడు. మానుల ముఖంజేసి గావలయును—మా నోట మాట రాలేదు. కుమిగూడిన జనము మాకు ప్రణామము లాచరించి దండి ఘాతనమున నతని బుద్ధిమంతుని జేసినారు.

"పారవైచిన కమండలువును జేతబట్టుకొని. మేము త్వరితగతిని పోవుచుండగా దెలిసిన విషయములను బట్టి. త్రాగుబోతుల సల్లాపము లా ప్రాంతమున సామాన్యమే యని దెలిసినది. స్త్రీలకు, బాలురకు కూడా నక్కడ క్షేమము లేదని మా శిష్యులు తరువాత దెలిపినారు.

"నగరపాలక సంఘము—నపాలక సంఘము అనవలయును గాబోలును—అధికర్తలని మీద నమస్కరించుచున్నదా? నివాసస్థానముల మధ్యన కల్లు సారా దుకాణముల నెలకొల్పుటకు సెలవు ననుమతి నొసంగిరి? ఈ కళ్ళ భట శాఖ యేమి చేయుచున్నది? నీ 'రాజధాని కబుర్ల' యందు ప్రస్తావించుము. నీకు మా యాశీర్వచనములు."

పల్లె సుబ్బాచల వారులు స్వామీ అనర్ఘానంద స్వామి రాజధానినగరంలోని అవధాయకమైన విషయములనుగూర్చి రాసే లేఖలలో ఇది నాలుగోది. పూర్వాశ్రమంలో పత్రికా రచయితలైన స్వాములారు పూర్తిగా ఇంకా సన్యాసులు కాలేదని నిరూపించేరు! ★

సినిమా

దర్శకుని దృష్టిలో ఇతివృత్తం

ముందు వెనుకలు ఎన్నో ఆలోచించి ఈసారి నేను జానపదానికి "ట్రాక్" మార్చాను. చారిత్రిక, సాంఘిక చిత్రాలను నేను డైరెక్ట్ చేసివున్నందువల్ల కొందరు ఆప్తమిత్రులు జానపదం ఒకటి ప్రయత్నించరాదా అని సూచించారు. జానపదం నాకు కొత్తకావచ్చు. అయినా జానపదం తీయడం నా అంతస్సుకు తక్కువని నేనేమీ భావించలేదు. ఇంతవరకు జానపదం తీయలేదు కాబట్టి అదీ నిర్మించుదామనుకొన్నాను. రచయిత కలం ఎటువంటిదైనా దర్శకునికి కథావస్తువు అటువంటిది. కలం ఏది వ్రాయనున్నదో అది వానికటు దర్శకుడు ఇతివృత్తానికి సెల్యులాయిడ్‌లో శాశ్వతరూపం తీర్చిదిద్దవలసివస్తే ఆ కార్యాన్ని నిర్వహించకలగాలి. అది కళాకారుని విధి, ధర్మం. స్వేచ్ఛగా విహరించే ఆయన ఊహావిహంగానికి కాలం

బి. ఎన్. రెడ్డి

ఒకహద్దులో కాదు. కాలానికి అందనిదీ అతీతమైనదీ కళ. కథ ఆధునికమైనదైనా, పౌరాణికకాలం నాటిదైనా, జానపదం తరగతిదైనా కథ కథే.


నేను "జానపద చిత్రానికి దిగజారానని" కొందరు ఎందుకు విమర్శిస్తున్నారో అర్థం కావడం లేదు. కథ ఏదయినా మానవ ప్రకృతిపైనే ఆధారపడి వుంటుంది. చలనచిత్రరూప నిర్వహణంలో ఆ కథను ఒక్కొక్క కోణంగా మలుచుకొంటాము. ఆ కథలోని వాతావరణం "సెట్" వైతే పాత్రలకు నప్పిన మాటలు, బట్టలు వేస్తాము. కొన్ని కథాభాగాల, సహపాత్రల వెనకటిదయితే రాజుల దుస్తులు, రాణుల వేషభూషణములు తగిలిస్తాము. ఆయా వాతావరణం ఒకటి క్రియ, ప్రతిక్రియలు కట్టుతాము. అంతే మానవులన్నాక వారి ఊహాలూ ఉద్వేగాలూ, ఉద్రేకాలూ ఏ కాలంలో నయినా ఒక్కటే. అయితే కథను చలనచిత్రరూప నిర్వహణంలో ఒక్కొక్కరం ఒక్కొక్క 'ఫాసెట్' తీసుకొంటాము. సాంఘికమైనా, పౌరాణికమైనా, జానపదమైనా కథ కథే.

వీటిలో వేటికి వాటికి హద్దుపద్దులూ పరిమితులూ వున్నవి. నేను కత్తియుద్ధాలు చేయించడమేమిటని పలువురు ప్రశ్నించారు. జానపదాలలో కాక సాంఘికాలలో కత్తి పోరాటాలు ప్రవేశపెట్టగలమా? "రాజమకుటం" కథ అటువంటిది. కాలమూ, పాత్రలూ, వాటి చర్యలూ, ప్రతిచర్యలూ కత్తియుద్ధాలు అవసరం చేసినవి.

"మల్లీశ్వరి"లో తుంగభద్రా తీరంలోని

(62-వ పేజీ చూడండి)





చలనచిత్ర కళాకారులూ కళలను పోషించే ప్రేక్షకులూ ఒకరి భావాలు ఒకరు తెలియచేసుకోవడంవల్ల ఉభయతా సద్భావం ఏర్పడి, సత్సంప్రదాయాలు నిలబడి పరిశ్రమ వర్ధిల్లడానికి దోహదం జరుగుతుందన్న విశ్వాసంతో—

కళారాధకులకు ఆర్థిక విజయంకన్న నైతికమైన విజయం ఎక్కువ ఉత్సాహాన్ని ఇస్తుందన్న, కనీసం దానికి దీటైన గీటురాయిగా నిలబడుతుందన్న నమ్మకంతో —

ఉత్తమ ప్రమాణాలను ఎన్నిక చేసి సత్కరించడంవల్ల చలన చిత్ర సీమ అనుసరణీయమైన మంచి సరణి నిర్ణయించుకో గలదన్న అభిప్రాయంతో —

సినిమాలు తీసేవారి ఆశయాలకూ, చూసేవారి ఆశలకు సమన్వయం ఉండాలన్న సదాశయంతో —

1941 ఉగాది నాడు ఆంధ్ర వారపత్రిక ప్రప్రథమంగా ఉత్తమ చలన చిత్రాన్నీ, నటీనటులను, దర్శకుడిని ఎన్నిక చేయడానికి సినిమా బాలట్ నిర్వహించింది. ఆనాటి ఎన్నికలు అత్యంత సంరంభంతో ఘనంగా జరిగాయి. మాలపిల్ల ఉత్తమ చిత్రంగా కీ॥ శే॥ గూడవల్లి రామబ్రహ్మంగారు ఉత్తమ దర్శకుడుగా, కాంచనమాల, నాగయ్య ఉత్తమ నటీనటులుగా అప్పట్లో ఎన్నికయ్యారు.

తిరిగి ఈనాటికి, ఆ సత్సంప్రదాయాన్ని పునరుద్ధరించాలని ఆంధ్రపత్రిక సంకల్పించింది. వికారినామ సంవత్సరాదిరోజు (9-4-59) నుండి శార్వరినామ సంవత్సరారంభదినంవరకు (28-3-60) విడుదల అయిన తెలుగు చిత్రాలపై పాఠకుల అభిప్రాయాలు సేకరించడం ఈ బాలట్ లక్ష్యం. ఇందుకై ప్రత్యేకం ముద్రించిన బాలట్ కార్డులను సచిత్ర వారపత్రిక ఉగాది సంచిక (30-3-60)లో పొందుపరచి విడుదల చేస్తున్నాము. ఈ పైన పేర్కొన్న తేదీల లోపల విడుదల అయిన చిత్రాల (డబ్బింగు చిత్రాలు పోటీకి అర్హం కావు) జాబితాను, వాటిలో పాల్గొన్న కళాకారుల పేర్లను ఈ క్రింద పొందుపరచాము.

ఈ చిత్రాలలో అన్ని విధాలా మీకు నచ్చి ఉత్తమమని తోచిన చిత్రం పేరును (ఏదో ఒకటి) బాలట్ కార్డులోని "ఉత్తమ చిత్రం" అనే గడిలో స్పష్టంగా వ్రాయండి. అలాగే దర్శకత్వం చాలా బాగుందని తోచిన సందర్భాన్నిబట్టి ఉత్తమ దర్శకుడి పేరు, అతడిని మీరు ఎన్నుకోవడానికి కారణమైన చిత్రం పేరు కూడా ఆ గడిలో వ్రాయాలి. అలాగే ఉత్తమ నటీనటుల, ఉత్తమ ఉప పాత్రధారుల పేర్ల క్రింద కూడా ముఖ్యంగా ఏ చిత్రంలో వారి నటననుబట్టి ఈ నిర్ణయం చేశారో ఆ చిత్రం పేరు వ్రాయాలి. సంగీత దర్శకుడి ఎన్నికలో కూడా అతను మంచి సంగీతం ఇచ్చాడని మీకు అనిపింపచేసిన చిత్రం పేరు వ్రాయాలి. మరొక్క ముఖ్యవిషయం. ఈనాడు సాధారణంగా సినిమాకు కథ అనేది ఒకరు వ్రాసేదిగా ఉండటంలేదు. నలుగురైదుగురు నిర్ణయించిన కథాసంవిధానాన్ని తీసుకొని రచయితలు ఘట్టాలవారీగా మాటలూ పాటలూ వ్రాస్తున్నారు. అదీ, కొన్ని కొన్ని చిత్రాలకు ఇద్దరు ముగ్గురు రచయితలు కలసి పని చేస్తున్నారు.

ఈ కారణంగా రచనలో ఈ భాగాలన్నిటిని కలిపి కథ అనే పేరింగా ఏర్పాటు చేశాము. కాబట్టి 'ఉత్తమ కథ' అని ఉన్న గడిలో మీకు అన్నివిధాలా బాగున్నదనిపించిన కథ నిర్ణయించుకొని ఆ చిత్రం పేరు వ్రాస్తే చాలు. పై ప్రకారం ఎనిమిది గడుల లోను మీ అభిప్రాయాలు వ్రాసి పంపండి. పేర్లు సిరాతో స్పష్టముగా రాయాలి. కంపెనీల పేర్లు అక్కరలేదు. ఈ కార్డు పైన తిరిగి యే విధమైన కాగితాలు అంటించినా అవి పరిగణించబడవు.

కార్డు వెనకభాగంలో ఎడమవైపున మీ పూర్తి పేరు చిరునామా వ్రాసి, ఐదు నయాపైసల స్టాంపు మీరే అతికించి పోస్టు చేయండి. మా చిరునామా అచ్చు వేసివుంది. ఏప్రిల్ 10-వ తేదిలోపల ఈ కార్డులు మాకు చేరాలి. ఆతరవాత చేరేవాటిని తీసుకోము. వేరే కార్డులపై వ్రాసిపంపితే అవి చెల్లవు. మీ వారపత్రిక కాపీలో ఈ కార్డు లేకపోతే వెంటనే ఏజెంటును అడగండి.

పాఠక మహాశయులు మా యీ ఉద్యమాన్ని హర్షించి పూర్తిగా సహకరించి దీనిని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము. బాలట్ ఫలితాలు, ఇతర వివరాలు సాధ్యమైనంత త్వరలో ప్రకటిస్తాము.

9-4-59 నుండి 28-3-60 వరకు విడుదల అయిన తెలుగుచిత్రాలు

జయభేరి: శారదా ఫిలింస్. నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, నాగయ్య, గుమ్మడి, ఎస్. వి. రంగారావు, రేలంగి, రమణారెడ్డి, కె. తుంబరావు, పేకేటి, అంజలీదేవి, శాంతకుమారి, రాజసులోచన. సంగీత దర్శకత్వం: పెండ్యాల. దర్శకత్వం: పి. పుల్లయ్య.

జయ విజయ: విఠల్ ప్రొడక్షన్స్. నటీనటులు: కాంతారావు, రాజనాల, బాలకృష్ణ, రమణారెడ్డి. ఎం. వి. ఎస్. ఆచార్య, కృష్ణకుమారి, మీనాకుమారి. సంగీతం: రాజన్, నాగేందర్. దర్శకుడు విఠలాచార్య.

ఇల్లరికం: ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్. నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, సి. ఎస్. ఆర్., పేకేటి, అల్లు రామలింగయ్య, రామకోటి, కె. శే. ఆర్. నాగేశ్వరరావు; జమున, గిరిజ, హేమలత, లీలారాణి. సంగీతం: చలపతిరావు, దర్శకుడు తాతినేని ప్రకాశరావు.

వీరభాస్కరుడు: వరలక్ష్మీ ఫిలింస్. నటీనటులు: ఉదయకుమార్, రేలంగి, ఎస్. వరలక్ష్మి, కన్నాంబ, సూర్యకాంతం. సంగీతం. సాలూరి హనుమంతరావు. దర్శకుడు కె. బి. నాగభూషణం.

రేచుక్క పగటిచుక్క: స్వస్తిశ్రీ అండ్

ఉత్తమ చిత్రాల, తారల ఎన్నిక

...ప్రకాశ్. నటీనటులు: ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్, జానకి, కన్నాంబ, గిరిజ. సంగీతం టి. వి. రాజు. దర్శకుడు కె. కామేశ్వరరావు

కూతురు కాపురం: విశ్వశాంతి ప్రొడక్షన్స్. నటీనటులు: జగ్గయ్య, పేరుమాళ్ళు, కుటుంబరావు, జమున, రాజసులోచన, హేమలత. సంగీతం రమేష్ నాయుడు. దర్శకుడు శోభన్ రావు.

మాయింటి మహాలక్ష్మి: నవశక్తి ఫిలింస్. నటీనటులు: గుమ్మడి, హరనాథ్, రమణారెడ్డి, పేరుమాళ్లు, జమున, సూర్యకళ, అదోని లక్ష్మి. సంగీతం అశ్వత్థామ. దర్శకుడు జి. రామినీడు.

కృష్ణలీలలు: రాజ్యం పిక్చర్స్. నటీనటులు: ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, బాలకృష్ణ, వల్లరామమూర్తి, మాస్టర్ బాబు, లక్ష్మీరాజ్యం, శ్రీరంజని, సంధ్య, దేవిక. సంగీతం దక్షిణామూర్తి. దర్శకుడు జంపన.

శభాష్ రాముడు: శ్రీ ప్రొడక్షన్స్. నటీనటులు: ఎన్. టి. రామారావు, రమణమూర్తి, గుమ్మడి, రేలంగి, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, కె. వి. ఆర్. నాగేశ్వరరావు, దేవిక, రాజసులోచన, మాలిని. సంగీతం ఘంటసాల. దర్శకుడు సి. ఎస్. రావు.

సిపాయికూతురు: చందమామా ఫిలింస్. నటీనటులు: జమున, సూర్యకాంతం, గుమ్మడి, సత్యనారాయణ, నాగయ్య, రాజనాల, ఎ. వి. సుబ్బారావు, రమణారెడ్డి, బాలకృష్ణ, చేకటి. సంగీతం సుబ్రహ్మణ్యరాజా. దర్శకుడు పి. చెంగయ్య.

దైవబలం: పొన్నలూరి బ్రదర్స్. నటీనటులు: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, జయశ్రీ, మాలతి. సంగీతం ఎ. ఎం. రాజా. దర్శకుడు పి. వసంతకుమారరెడ్డి.

బాలనాగమ్మ: శ్రీ వెంకటరమణా ఫిలింస్. నటీనటులు: ఎస్. వి. రంగారావు, ఎన్. టి. రామారావు, రేలంగి, కుటుంబరావు, లంకసత్యం, అంజలీదేవి, రాజసులోచన, హేమలత. సంగీతం టి. వి. రాజు. దర్శకుడు వేదాంతం రాఘవయ్య.

వచ్చిన కోడలు నచ్చింది: సుధాకర్ ఫిలింస్. నటీనటులు: రామారావు, రేలంగి, సి. ఎస్. ఆర్, రాజనాల, జమున, కన్నాంబ. సంగీతం దక్షిణామూర్తి. దర్శకుడు [illegible]

భాగ్యదేవత: శ్రీ సారథి స్టూడియోస్. నటీనటులు: జగ్గయ్య, బాలయ్య, రేలంగి, పేరుమాళ్ళు, సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, నిర్మల. సంగీతం వేణు. దర్శకుడు తాపీ చాణక్య.

మనోరమ: భాస్కర్ ప్రొడక్షన్స్. నటీనటులు: బాలయ్య, హరనాథ్, రామకృష్ణ, రమణారెడ్డి, పేరుమాళ్ళు, కృష్ణకుమారి, అదోని లక్ష్మి, మాలతి, సూర్యకాంతం, మీనాకుమారి. సంగీతం రమేష్ నాయుడు. దర్శకుడు కమల్ ఘోష్.

బండరాముడు: మోహినీ ప్రొడక్షన్స్. నటీనటులు: రామారావు, గుమ్మడి, రేలంగి, రాజనాల, సావిత్రి, సూర్యకాంతం. సంగీతం పెండ్యాల. దర్శకుడు పి. పుల్లయ్య.

పెళ్ళిమీద పెళ్ళి: విశాల్ ప్రొడక్షన్స్. నటీనటులు: రమణమూర్తి, చలం, ఎ. వి. సుబ్బారావు జూనియర్, మిక్కిలినేని, పేరుమాళ్ళు, లంకసత్యం, కృష్ణకుమారి, మీనాకుమారి. సంగీతం రాజన్, నాగేంద్ర. దర్శకత్వం [illegible]

ఆలుమగలు: ఎం. ఎ. వి. పిక్చర్స్. నటీనటులు: జగ్గయ్య, రమణారెడ్డి, [illegible], బొడ్డపాటి, రామకోటి, జానకి, గిరిజ, ఛాయాదేవి. సంగీతం కె. వి. మహాదేవన్. దర్శకుడు కృష్ణారావు.

భక్త అంబరీష: శ్రీ రాజా ఫిలింస్. నటీనటులు: కాంతారావు, రంగారావు, రఘురామయ్య, మిక్కిలినేని, చంద్రశేఖర్, కుటుంబరావు, పద్మనాభం, పేరుమాళ్ళు, రామకోటి, శ్రీరంజని, శాంతకుమారి, లక్ష్మీకాంత, రమాదేవి, మీనాకుమారి. సంగీతం మల్లేశ్వరరావు. దర్శకుడు బోళ్ళ సుబ్బారావు

నమ్మిన బంటు: శంభూ ఫిలింస్. నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రేలంగి, కుటుంబరావు, లంకసత్యం, సుబ్రహ్మణ్యం. సంగీతం వేణు, రాజేశ్వరరావు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు

శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యం: పద్మశ్రీ ఫిలింస్. నటీనటులు: ఎన్. టి. రామారావు, గుమ్మడి, నాగయ్య, రమణారెడ్డి, బాలకృష్ణ, పద్మనాభం, [illegible], సావిత్రి, ఎస్. వరలక్ష్మి, శాంతకుమారి, బేబీ బాలసరస్వతి. సంగీతం పెండ్యాల. దర్శకుడు పి. పుల్లయ్య.

శాంతినివాసం: శ్రీ ప్రొడక్షన్స్. నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, కాంతారావు, నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, దేవిక, రాజ...

(62 వ పేజీ చూడండి)



వారిణీ వారి "కాళిదాసు" లో రంగారావు, నాగేశ్వరరావు.

మనతారలూ - స్టూడియోలూ

ఉగాది ప్రసాదం నాలుగు రుచుల కలయిక. చేదు వేపపూత కొత్త బెల్లం కొత్త చింతపండు కొత్త మావి, కొత్త సంవత్సరాన్ని కొత్త రుచులతో ఆరంభింపజేసే పని ఈ వారం చిత్రలోకంలో శ్రీమతి భానుమతి ధరిస్తున్న చేదుపాత్ర, శ్రీ రేలంగి చెప్పిన బెల్లంవంటి మాటలు, శ్రీమతి హేమలత లక్ష్మీపాత్రలో అనుభవించిన జీవితపు పులుపు, కొత్త "మావి"కై (నటునికై) శ్రీ ఎల్. వి. ప్రసాద్ వేసిన చిక్కుం సినిమా ఉగాదికి విచిత్రప్రసాదం. ఈ రుచుల సంగతి సందర్భాలు..........

భానుమతీ .. ఇద్దరు భామలూ....

తెలుగుసినిమా ప్రేక్షకులకు ఎరిగిన భానుమతి ద్విపాత్రాభినయం చేస్తున్నారు. మూడు భాషల చిత్రానికి దర్శకత్వము, కథ స్క్రీన్ ప్లే రచనాభారం వహించడమే కాక చండీ, చంపా భిన్నతత్వ (ద్వి) పాత్రాభినయం స్వంతంగానూ ధరించిన ఏకైక భారత తార "చండీరాణి" భానుమతి "కైదె అరసి" అనే తమిళ చిత్రంలో ఉన్మాదినిగాను, ఉపజ్ఞ కల రాకుమారిగాను నటిస్తున్నారు "ఓహో పావురమా" పాటతో తమిళ నాడులో "పావురమా భానుమతి"గా గణుతికెక్కిన ఈ గానకోకిల "కైదె అరసి"లో సుశ్రావ్య సంగీతపు పాటలు పాడుతారు. పాటకాల అవసరం లేకపోయినా సినిమాలలో రాణించవచ్చునని నిరూపించిన ఈ మొట్ట మొదటి తెలుగు వర్ణచిత్రం "గేవర్ట్" నాయకి స్వంత చిత్రం "బాటసారి"లో ప్రేమబాటా త్యాగబాటా ముగ్గ నలిగిన అభాగినిగా నటిస్తున్నారు. ఈ పాత్ర చిరకాల జీవితకు చేదు అవుతోంది. శరత్ బాబు "బడదీదీ" ఈ కథకు ఆధారం. శ్రీ నాగేశ్వరరావు నాయకుడు దర్శకులు శ్రీ పి. రామకృష్ణ.

ఇంటా బయటా లేని ఒక స్వతంత్రప్రవర్తన గల జమీందారు (నాగేశ్వరరావు) యింట జరుగుతుంది. జమీందారు భార్య శాంత (జానకి)కది విస్మయకరమౌతుంది. భర్త మనసు నృత్యంపై ఎందులకు మరలిందో ఆమెకు అంతుబట్టలేదు. నృత్యం ఏర్పాటు చేసిన మేనేజరు "సంజాయిషీ" అడుగుతుంది. జమీందారుకు మానసిక వ్యసనం కొంతయినా తప్పాలి కదా! అని పాట వేస్తాడు మేనేజర్. శాంతిలో అశాంతి చెలరేగింది.. ఈ ఘట్టాన్ని ఈమధ్య శోభన స్టూడియోలో చిత్రీకరించారు. "బాటసారి" చాలావరకు పూర్తి అయింది. మిగిలినది అంతా రెడీ కావచ్చు.



కవి సన్మానానికి పోయేముందు అలా హారతిపట్టిన కాంతం సన్మానం తిరిగివచ్చిన ఈ "గండభేరుండం" కవికి పాతే ...

రేలంగి హ్యూమర్ బాంబూ.. దశావతార పాత్రలూ....

గడపదాటి గదిలో కాలు పెట్టాను. భయపడ్డ వచ్చాను. అక్కడ ఏటి పురుగు లేదు. "...నాలుగంచాల చేటు" స్టూడియో నుంచి రెండు అక్షరాలు (నవ్వు) మాయా మాయా లేకుండా ఎందుకు దొంగిలించి! "పక్కింటి అమ్మాయి" సుబ్బారాయుడు, "చింతామణి" సుబ్బిశెట్టి, "తులాభారం" వసంతకుడు, "విప్రనారాయణ" శిష్యుడు, "పాతాళ భైరవి" తప్పు తప్పు రాజుగారి తమ్ముడు, "బ్రతుకు తెరువు" మద్రాసు మార్గదర్శి, "గుణసుందరి కథ" ఏం చేస్తావురా అన్నయ్యా వృద్ధుడు "ఇంటిగుట్టు" జంపలకపంబ, "ఇల్లరికం" జమాఅల్లుడు, "శాంతి నివాసం" ఎనిమిది గంటల నాటకం-ఇంకొక ప్రహసనమైన రంగుల బొమ్మలు గుమ్మాని కనుముగ్ధంగా ఉంటే ఎవరు నవ్వు ఆపుకోగలరు!

నాలుగుగోడలా 60-70 ఫోటోలు చిత్ర విచిత్రంగా అలంకరించి వున్నాయి. ఒక్కొక్క ఫోటో హాస్యపాత్ర చరిత్రలో ఒక్కొక్క మైలురాయి. "పెళ్ళి కానుక" పేరుచెక్కిన మరో మైలురాయి తెస్తూ తెస్తూ నన్ను చూసి ఆగారు. ఆయనే రేలంగి వెంకటరామయ్య.

నాలో నేను "నవ్వు నే! హా! గండభేరుండంగళ, అబద్ధాలు అండేకంపెనీలో అయినా



బి. ఎన్. ఎస్. వారి "రాణీ రత్నప్రభ"లో అంజలి.

క్వాలిటీ, యుటిలిటీ అండ్ ప్యూరిటీ అనే మూడింటి కమ్మర్ ఫుల్ టీ కో వ్వాపర్—బహూ పరాక్! బహూపరాక్!!" అన్నాను. ఈ రెండు తరహాల పాత్రల్ని ఈమధ్య "పెళ్ళికానుక"లో నిర్వహించారు. తేలికగా భోజనం చేసి ఈ సినిమాలో చూడని లేకపోతే వచ్చిన వినాయకుని చంద మాటుంది!!

పరస్పరాభి వందనం తర్వాత సంభాషణ రంగంలోకి దిగి...

"పక్కింటి అమ్మాయి"లో హీరోగా నటించారు. మళ్ళీ ఇప్పుడు 'మామకు తగ్గ అల్లుడు"లో హీరో అయినారు. ఈ రెండు పాత్రలలో ఏది గొప్పని ఏది గొప్పగా నటించేందుకు అవకాశమిచ్చింది—అని అడిగాను.

ఈ రెండు పాత్రలలోను చాలా వ్యత్యాసముందంటూ శ్రీ రేలంగి ఆ భేదాన్ని యిలా వివరించారు!

"పక్కింటి అమ్మాయి హీరోనా? వాడు జీరో కదండీ! జీరో! వాడుట్టడమ్మ, వాడొక్కడే అనాటి బ్రతికాడింది. "మామకు తగ్గ అల్లుడు" ముందు కొళ్ళకు బంధాలు వేసే వాడు అవలిసిన ప్రేమలు తొక్కిపెట్టే వాడు తిన్నయింటివాని వాసాలు లెక్కపెట్టేవాడు!! ఇట్లాంటి బలం వేసినా ... బొమ్మ సొంతం చూసుకోలా. నటించేవారికి ఏ పాత్ర అయినా ఒక్కటే. రెండింటిలో ఏది గొప్ప చెప్పాల్సింది మీ లాంటి ... వారూ, కనులిప్పి చూసేవారూను!"

సంభాషణలు సాఫీగా సాగేందుకు ప్రాతిపదిక వదలనకొన్నాను ఒక్క చక్కిలిగింత పెట్టదామనుకొని...

"గిరిజ, సూర్యకాంతం, రాజసులోచన ఇటువంటి వయసు వ్యత్యాసంకల తారల ప్రక్క తిరగవలసి వస్తే! ఎవరితో నటన మీకు మిక్కిలి ఆనందకరంగా వుంద"న్నాను.

ఆ వారు వారు నిర్వహించే పాత్రలపైన ఆధారపడి వుంటుందన్నారు. నన్ను సూర్యకాంతమ్మగారు "బావా! బావా!" అని పిలిస్తే జనం ఏమనుకొంటారో బావగారూ! అందుకని వారితో తలపడే పద్మ పిల్ల పాత్రలైతే గిరిజ నయం. వయసులోను, యవ్వనంలోను నా పాత్రకు ధీటుగా హాస్యరసాన్ని ముప్పానిది అనుకోవాలంటే ఆ సూర్యకాంతమ్మను ఎవరు మించగలరు బాబూ అన్నారు—రెండు చేతులు కొంచెం ఎత్తి దెబ్బ తప్పుకోబోతున్న పోజు చేసి వలివలిపలుకూ వరదపాల వాట్యాలూ చెంగు చెంగున ఎగిరేస్తూ నా పక్క వుంటే పాత్ర అయితే రాజసులోచనమ్మ రాణీ కదండీ అన్నారు రబ్బరు బంతి మరుకు ఠవం చూపిస్తూ!

"ఆహా! అలాగా! ఏమి వ్యత్యాసముంది మీరు మీతోటి పాత్రలకయితే వయసుబట్టి తారలు మారాలా? మీరయితే విద్యార్థి పాత్ర కయినా వృద్ధుని పాత్రకయినా సరేనంటూ అంతే సరే అంటారా?" అని సవాలు చేశాను.

నాకు పాత్రలు ఇచ్చినంత వరకు, నాకవి నచ్చినంతవరకు, విమర్శకులు మెచ్చినంత వరకు, ప్రేక్షక జనం తట్టినంతవరకు, మన గిరాకీ హెచ్చినంతవరకు ఈ బండి ఇలా సాగిపోవలసిందే నని అన్నారు. ఏ తరం వారితో నైనా పోటాపోటీగా నటించడం ఎలా తరం? అని ద్వంద్వార్థ ప్రశ్నాస్త్రం వేశాను.

నాతో ముందుకు రాకండి! అని చెప్పిం అన్నింటి తోలులోను దాదాపు ఒకే విధంగా నటిస్తూ, ఎక్కడకు ఎంతలాంచి ... చూస్తూ. దాదాపు ఒకే విధంగా సంభాషణలు చెబుతూ వున్నా మీరు ధరించే పాత్రలలో

"గిలిగింత"

సినిమాలో అవకాశానికి అర్రులు చాస్తున్న వ్యక్తి: సార్! నా సంగతేం చేశారు?

డైరక్టర్: అబ్బాయీ మా యీ పిక్చర్ పూర్తయి రెండవ పిక్చర్ ప్రారంభించేసరికి ఇటువంటి ఉగాదులు మరి రెండు దాటుతాయి అంతవరకు ఓపిక వుంటే నాలుగో ఉగాదినాడు కనిపించు.

వ్యక్తి: చిత్తం. ఉదయమా, సాయంకాలమా??



అశ్వరాజ్ వారి “దీపావళి”లో గుమ్మడి, రామారావు.

మన తారలూ

ఏ పాత్రకి పాత్ర ఒక కొత్తదనం వర్ధిల్లిరిసుంది? ఎక్కడవుంది కిటుకు? అని అడిగాను

కాళిదాసు కవిత్వంలో—పైత్యం కొంత—ఇంకొంత కవిత్వం చేర్చుతాను. నా భూమిక, దాని వాతావరణం, ప్రేక్షకులు నా నుంచి ఏమి ఎక్స్‌పెక్ట్ చేస్తారు, ఆ సమయంలో డైలాగ్ ఎలా చెప్పాలి? ఇవన్నీ ఆలోచించి సాధనం చేసుకొని కవి, దర్శకులూ పెట్టిన మెరుగులకు స్వయంగా ఒకటి అరా, వారి అనుమతిపై, చేర్చుతానని చెప్పారు హాస్యానికి పర్యాయపదమే (రేలంగి) నామధేయంగా కలవారు; హాస్య పాత్ర నిర్వహణలో భిన్నత్వం చూపలప్రయత్నలూ అయిన హాస్యనటులు

“పాపు కోగు”, “దొంగరాముడు”, “పెద్ద మనుషులు”, “సంతానం” “పెంకి పెళ్ళాం”, “సంసారం”, “బ్రతుకు తెరువు”, “చింతామణి”, “నా జాలు మారాయి” “మాంగొటి” “తోడికోడళ్ళు” వంటి చిత్రాలలో విభిన్నమైన పాత్రలను ధరించారు. “జాలుమారాయి”లో వంటి హాస్యభరిత గుణపాత్రలు యిప్పుడు ధరించటం లేదేమి? మీకు ఇష్టం లేదా? మీ వహపాత్రను పేరొందిన తారలతొ కొత్త వారిని ప్రోత్సహించే ఉద్దేశం లేదా? అని అడిగాను

చాలామంది ప్రేక్షకులు గుణపాత్రలు ధరించవలసిందని ఉత్తరాలు వ్రాశారని, అందువల్ల కొంచెం తగ్గానని, కొద్ది రోజుల క్రితమే “పెత్తందారి” అనే తెలుగు చిత్రంలో నాటకీయ గుణపాత్ర స్వీకరించానని చెప్పారు. కొత్త తారను ప్రోత్సహించడం తమకు చాలా ఇష్టమని ‘మరకతం’లో పెద్ద పేరు లేని నటితో నటించేందుకు వింతు వ్యాధయూతో అంగీకరించానని ఆ కాలం వ్యాపారయుద్ధా సౌతపరాలకు ఉత్సాహం సవిచ్చిన వ్యక్తిస్నుత్రూ గుర్తుడింగారు

వాలన ఫోనిక్‌తో ఎరవ్వతని “అమ్మా ఇక ఆపు” అని చెప్పారు మాస్టర్ వేంకటరామయ్య అలా స్టూడియోనుంచి అన్ హాటీగా కటుకుచ్చి, కాకినాడ యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ నాటకాలలో స్త్రీ పాత్రలను వాసిగా నిర్వహించారు. కృష్ణ తులాభారంపై తన సినిమా భవిష్యత్తును వేసి, ఆ పిమ్మట నెలకు ౧౦ రూపాయల జీతానికి ఒక చెంప చిల్లర పాత్రలు ధరిస్తూ, మరొక చెంప ప్రొడక్షన్ అసిస్టెంట్‌గా కాస్టింగ్ అసిస్టెంట్‌గా పనిచేశారు. నేడు 41 వ ఏట కూడా, దాదాపు ప్రతి కొత్త సినిమా ప్రకటనలోనూ ఆయన పేరు చోటుచేసుకుంటుంది “హాస్య పాత్రలకు ఇంతటి గౌరవాన్ని దక్షిణ భారతంలో ప్రప్రథమంగా సాధించిన “ఏకలవ్యుడూ ఎన్. ఎస్. కృష్ణన్” అన్నారు. వినోదప్రధాన భూమికలకు వన్నె తెచ్చిన వాడియార్ కాస్టింగ్ దాని కేయాలన్నా రేలంగికి గౌరవం—తప్పా, తప్పా—భక్తి మెండు

“భక్త ప్రహ్లాద” చిత్రపు వరసింహారావుతో (రత్తి మార్కు కందా మార్కుతో) ప్రారంభమైన హాస్యప్రతిభ అందరి చిత్రభాగాలు కొన్నింటిని చేర్చి “హాస్య చరిత్ర స్వర్ణయుగం” పేరు ఒక చిత్రం రూపొందిస్తారా? అమెరికాలో సైజ “టోనీ” అవార్డులు వంటివి మీ శక్తి భారత్‌లో నిర్వాహిస్తారా? ఆ

ప్రశ్నించగా ఇదే తన ఆశయం అన్నారు. అది కూడా నెరవేరితే ఈ వేంకటరమణకు అంతకు మించిన గొప్ప ఉగాది వుండబోదన్నారు.


నవగ్రహాల మధ్య నలిగిన హేమలత

సినిమాలు ఎటువంటి కథలు అయినా వీటిలోని కొన్ని పాత్రలను, వాటిని ధరించినవారిని ఓ పట్టాన మరచిపోలేము. "బంగారుపాప" కోటయ్య చెల్లెలు, "రోజులుమారాయి" నాయకి, "శ్రీ లక్ష్మమ్మకథ" ఆడబిడ్డ, "సంసారం" ముక్కోపి కోడలు వసుధ, "షావుకారు" రజక జవరాలు - ఇటువంటి పాత్రలు తలచుకొన్నప్పుడు నటి ఓ భూమికకు జీవంపోస్తుందా! ఒక పాత్ర ఒక నటికి తగినట్లుంటుందా అన్న సందేహం కలుగుతుంది. "బంగారుపాప" కోటయ్య చెల్లెలుగా నాడు ప్రశంసనీయంగా నటించిన హేమలత నేడు "తల్లి - బిడ్డ" లో ధరిస్తున్న లక్ష్మి భూమిక కూడా ఇటువంటి సందేహంలో మనలను పరిమితం చేసివేస్తుంది.

లక్ష్మి గుణగుణాలలో నిప్పువంటిది. కాని ఆమెను చుట్టూచేరినవి నవగ్రహాలు. అవి మాత్రం ఆమెను అగ్నిపరీక్ష పెట్టినవి. నిప్పునుంచి వచ్చిన బంగారంలా లక్ష్మి బైటపడింది. లక్ష్మికి లక్ష్మి తప్ప అన్నీ వున్నాయి. పేదరికంలో పుట్టిన మగబిడ్డకు మాత్రం పేరు ధనంగా యున్నది. విధివ్రాత ప్రకారం అంతా జరుగుతుందనుకొంటుంది.

ఆమెభర్త వెంకన్న జమీందారుగారి యింటి నౌకరు. "కూలికొడుకు కూలి" "నౌకరు కొడుకు నౌకరేనా" అవుతాడని మనస్తాపం చెందాడు. తనకుమారుడు కలెక్టరు కావడానికి ఖర్చు ప్రయోగానికైనా వెనుదీయని తండ్రి అతడు. ఈ ధ్యేయంతో తమబిడ్డను లాగి సంతానంలేని జమీందారుకు ఎవరిబిడ్డో అని ఇస్తాడు. ఆ బిడ్డను జమీందారు పెంచుతాడు. తీరా జమీందారుకు సంతానం (మగబిడ్డ) కలిగితే కళ్ళుతెరుస్తాడు. ఆ ప్రమాదం నుంచి ఆ మగపాపను లక్ష్మి రక్షించి పరారీ అవుతుంది. ఆ పాప మెడలో విలువైన ఆభరణం వుంటుంది. ఆభరణంతో సహా పాపను ఎవరో ఎత్తుకొని పోయినట్లు కేసు దాఖలవుతుంది.

ఈ పాప పెద్దవాడై, పోలీసు అధికారై, ఈ ఆభరణం అపహరించిన నేరానికి తల్లి లక్ష్మిని బంధిస్తాడు. ఇంతలో ఒక హత్య జరుగుతుంది. ఆ నేరంతో సంబంధం వున్నదనే ఉద్దేశంతో అసలు జమీందారుని (అసలు కన్నతండ్రిని) బంధించుతాడు. జమీందారు పెంచిన లక్ష్మి అసలు కొడుకు నేరస్థుడై అన్న ఉద్దేశంతో అఘమేఘాల మీద అన్వేషణ ప్రారంభిస్తాడు. కన్నకొడుకుకు ఉరి తప్పించేందుకు సాక్ష్యమిస్తూ గుండెలు శక్తిగల గిలాకొట్టుకొన్న చేప లక్ష్మి.



రోనావారి "తల్లి-బిడ్డ"లో తల్లిప్రేమకు పరీక్ష అనదగిన లక్ష్మిపాత్రను నిర్వహిస్తున్న హేమలత.

అసలు హంతకుడు ఎవరు? వెంకన్న గుట్టు బయటపడుతుందా? అధికారిగా ఒక కొడుకు, దోషిగా మరొక కుమారుడు ప్రత్యక్షంగా ఎదురైనప్పుడు పర్యవసానమేమిటి? లక్ష్మి సుగుణము, మాతృప్రేమ ఈ సమస్యలను పరిష్కరించివేస్తుంది. ఇటువంటి లక్ష్మిపాత్రను హేమలత చక్కగా నిర్వహిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ప్రేక్షకులకు రషెస్ చూపించారు. రోనా ఫిల్మ్సువారి ఈ చిత్రంలో క్లయిమాక్సు ముందు ఘట్టాలు ఈమధ్య చిత్రీకరించారు. అధికారి ప్రేమించిన గీత యింటి సెట్టుపై షూటింగ్ జరగబోతున్నది. కృష్ణకుమారి, హేమలత, లింగమూర్తి, నాగయ్య, బాలయ్య, హరనాథ్, పేకేటి ముఖ్యపాత్రలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతదర్శకుడు, కొన్ని తెలుగు, తమిళ చిత్రాల నిర్మాత శ్రీ కె. ఎస్. శ్రీనివాసరావు దర్శకుడు. కథ, యిత, నిర్మాత శ్రీ యడవల్లి లక్ష్మీనారాయణ. ఛాయాగ్రహణదర్శకుడు శ్రీ కె. ఎస్. ప్రసాద్.

జీవితపు పులుపు చూపిన లక్ష్మివంటి పాత్ర సినిమాభాగోగాలకు ఒక ముఖ్యమైన మెట్టు అని శ్రీమతి హేమలత భావిస్తున్నారు.

"రామారావుల" కోసం ప్రసాద్ అన్వేషణ

"మనదేశం" రామారావు "షావుకారు" జానకి వంటి వారలను వెండితెరకు పరిచయం చేసిన నాటి గొప్పనటుడు, నేటి మేటి దర్శకుడు శ్రీ ఎల్. వి. ప్రసాద్ ఉగాదికి ఒక శుభవార్త చెవిని పడవేశారు.

"నిత్య కళ్యాణం పచ్చ తోరణం" లో సోదరద్వయం (చలం, రామకృష్ణ) పాత్రలకు తగిన యువనటులకు శ్రీ ప్రసాద్ అవకాశమివ్వ [illegible] చిత్ర [illegible]

(మిగతా ప్రక్కపేజీలో)

దర్శకుని దృష్టిలో...

(55-వ పేజీ తరువాయి)

దృశ్యాలు మరపురానివి అవి 'రాజముకుటం" లో లేవేమని మరికొందరు అడిగారు. తిరిగి వారిని కథనంలోని వ్యత్యాసం గమనించ వలసిందని కోరుతున్నాను. "రాజముకుటం" యాక్షన్ పిక్చర్. శృంగారంపాలు తక్కువ. వీనుకుకూ బియ్యానికీ ఒకే మంత్రమా!

కథ కాలం సంగతి అలా వుంచగా ఈ కాలంలో చిత్ర నిర్మాణం సాగిసవదను నేది ఎవరెస్టు శిఖరారోహణ అంతటి కష్టమైన పని. సినిమారంగ వాతావరణం అలా వున్నది. అలవ్యంగా చిత్రాలు తీస్తారనే "ప్రతీతి" పొందిన నేను "రాజముకుటం" తెలుగు, తమిళ చిత్రాలు రెండింటినీ నూట ఇరవై కాల్ షీటులో ముందు గానే చేంత త్వరగా రథం సాగిపోయిందో ఊహించ వచ్చు. అదర్శంతో చిత్రం తీయదలచిన వారికి ఈ రోజుల్లో అనేక అడుగడుగునా ఎగు రయ్యేది అవరోధమే. ఫలానా పాత్రకు ఫలానా ఆర్టిస్టును తీసుకోవాలని కొందరు ప్రశ్నించవచ్చు. ఆ ఆర్టిస్టును సంపాదించుకోవడం ఎంతకష్టమో అయినా సరే ఆమె ఎన్ని కాల్ షీట్లకు రాగలుగు తారో, అసలు వారు ఉన్న పాత్రలను ఉన్న పాత్రంగా ఆమోదిస్తారో లేదో ఈ సమస్యలు గమనించవలసి వుంటుంది. నిర్మాత గాని, దర్శకుడు గాని ప్రతి చిత్రానికీ ఎదుర్కొనే సమస్యలే యివి.

రెండు తెరవెనుక ఇన్ని సమస్యలున్నాయి ఇది తెలుసా? అది తెలుసా? వారు పాత్రకి సరిపోరే! అని ఎత్తిపొడవక, చూపించిన దాంట్లో లోపమేమిటో కనిపెట్టి చూపి చేసుకుని చేయూత నిచ్చి సమస్య పరిష్కారానికి దోహదం చేస్తే ప్రేక్షకులకు, దర్శకులకు మంచిది. సాంఘికమూ, చారిత్రకమూ, పౌరాణికమూ, జానపదమూ ఒక్కొక్క అభిరుచిగల వారికి నచ్చవచ్చు. అభిమానుల కంటికి కూడా అవన్నీ సమమే కావాలి. దర్శకుని బట్టి చిత్రం విలువ కట్టవద్దు. చిత్రం బట్టి దర్శకుని 'వర' కట్టండి. దానికి, నా చిత్రాలకే కాక ప్రతి దృశ్యకావ్యానికి ఈ సూత్రం వర్తిస్తుంది. ★

సినిమా బాలట్

(57-వ పేజీ తరువాయి)

కులోచన, కృష్ణకుమారి, సూర్యకాంతం, సురభి బాలసరస్వతి. సంగీతం ఘంటసాల. దర్శకుడు పి. ఎస్ రావు.

రేణుకాదేవి మాహాత్మ్యం: ప్రకాశ్ ప్రొడక్షన్స్ నటీనటులు: సుమ్మకే. జగ్గయ్య, మిక్కిలినేని, రమణారెడ్డి జి. వరలక్ష్మి, అంజలి లక్ష్మి. సంగీతం మల్లేశ్వరరావు. దర్శకుడు కె. ఎస్. ప్రకాశరావు.

శ్రీకృష్ణరాయబారం: చంద్రికా ఫిలింస్. నటీనటులు: సుమ్మడి, కాంతారావు రాజనాల. రఘురామయ్య, సూరిబాబు అద్దంకి. నాదేళ్ళ రామయ్య. కె వి ఎస్. శర్మ, బలం నరసింహరావు, సంధ్య, హేమలత సంగీతం అశ్వత్థామ. దర్శకుడు ఎస్. జగన్నాథ్.

రాజముకుటం: వాహినీ పిక్చర్స్ నటీనటులు: నాగేశ్వరరావు సుమ్మడి, పద్మనాభం, రాజనాల శివరావు, శంకర, రాజసులో

ఫ్రాన్సులో యిచ్చిన ముద్దు హాలీవుడ్ చేరిన వైనం

సమయానికి తారలు కాల్ షీట్లకు లభ్యం కాకపోవడమనేది హాలీవుడ్ లోనూ సర్వసాధారణమే. "కింగ్స్ గో ఫోర్త్" (Kings o Forth) అనే చిత్రంలో శ్రీ ఫ్రాంక్ సినటారా, కుమారి నటాలి వుడ్ నటిస్తున్నారు చిత్రంలో కొంతభాగం ఫ్రాన్సులోను మరికొంత హాలీవుడ్ లోను షూట్ చేస్తున్నారు. ఒకసారి ఫ్రాన్సులో షూటింగ్ జరుగుతున్నప్పుడు ఒక ముద్దు దృశ్యం అక్కడి బ్యాక్ గ్రౌండ్ తో తీయవలసి వచ్చింది సినటారా ఫ్రాన్సులో వున్నాడుకాని వుడ్ హాలీవుడ్ లోనే వుంది. అంతటి వుడ్ రూపం కల ఒక వనితను దర్శకుడు డెల్మర్ డేవ్స్ తీసుకొనివచ్చి, సినిటారా, ఆమే ముద్దిచ్చిన దృశ్యం తీశారు. అప్పుడు కెమెరాకు ఎదుట సినటారాముఖం వెనుక 'నకిలీ వుడ్' వున్నారు తర్వాత కొన్ని నెలలకు వుడ్ లభ్యంకాగా ఆ ముద్దు దృశ్యం రెండవ భాగం హాలీవుడ్ లో తీశారు ఈసారి కెమెరా ఎదుట అసలు వుడ్, వెనుక సినటారా వున్నారు. ఫ్రాన్సులో ప్రారంభమైన చుంబనం హాలీవుడ్ లో అంతమైనది

నవ, కళ్యాణం. సంగీతం వేణు. దర్శకుడు బి. ఎన్. రెడ్డి.

కులదైవం: శ్రీ సారథీ స్టూడియోస్. నటీనటులు: సుమ్మకే, జగ్గయ్య. కృష్ణారావు, చలం. పేకేటి, పెకమూర్తి, రేలంగి, సుట్టుంబ రావు. అంజలీదేవి, కృష్ణకుమారి, గిరిజ, అడాని లక్ష్మి, సూర్యకాంతం, విజయలక్ష్మి. సంగీతం వేణు. దర్శకుడు కబీర్ దాస్.

సీత్యక్కల్యాణం పచ్చతోరణం: రవుతూ పిక్చర్స్ నటీనటులు: చలం, సి.ఎస్.ఆర్., సుమ్మడి రామకృష్ణ, రమణారెడ్డి, కె. వి. ఎస్. శర్మ, కల్లా రామమూర్తి, అలు రామలింగయ్య పేకేటి, కృష్ణకుమారి. రాజశ్రీ, సంధ్య, హేమలత, సూర్యకాంతం, సీత, సంగీతం పెండ్యాల. దర్శకుడు ఎస్. ఆర్. పిన్నిశెట్టి.

సహస్ర శిరశ్ఛేద అపూర్వ చింతామణి: మోహన్ ఆర్ట్ ఫిల్మ్స్. నటీనటులు: సుమ్మడి, కాంతారావు కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, పేకేటి. దేవిక, గిరిజ. బి. ఎస్. సరోజ. ఛాయాదేవి. రాజశ్రీ, కమల కుమారి. సంగీతం దక్షిణామూర్తి, దర్శకుడు ఎస్ డి. లాల్

కాళిదాసు: సారథీ ప్రొడక్షన్స్. నటీనటులు: ఎ. నాగేశ్వరరావు, ఎస్.వి. రంగారావు, సి ఎస్ ఆర్ రేలంగి, లింగమూర్తి, సూరిబాబు, కె వి. ఎస్. శర్మ సీతారాం, శ్రీరంజని రాజసులోచన, సంధ్య వాసంతి, కుదలకుమారి. సంగీతం పెండ్యాల, దర్శకుడు కమలాకర కామేశ్వరరావు. ★

మన తారలూ -

(61-వ పేజీ తరువాయి)

తమిళంలో ఆయన పురస్కరించుకుని బోతు న్నారు జూన్ ప్రాంతాల సెట్స్ పై సందడి ప్రారంభమౌతుంది. తమిళం ధారాళంగా మాట్లాడకలిగి, ఆ పాత్రలకు పూర్తి న్యాయం చెయ్యగలవారెవ్వరైనా తమ తర్ఫున ఎంతవరకు న్యాయాన్ని జయిస్తుందో పరిశీలించుకో వచ్చు.

కొత్త సంవత్సరంలో కొత్తవారికి కొత్త దోవ చూపసాహసించిన సంగతిని శ్రీ ప్రసాద్ సంతసంతో వ్యక్తంచేస్తూ తమిళం కథను యింకా తుదిసారి నిర్ణయించ లేదన్నారు.

"తెలుగులో అంతా తయారైవుంది కదా? ఇంకా ఆలోచన ఏమిటి?" అని ప్రశ్నించాను.

తమిళచిత్రం కాబట్టి తమిళరంగాన్ని తమిళ ప్రేక్షకులను, ఇతర అంశాలనూ దృష్టిలో పెట్టుకొని.అవసరమయ్యే పత్తులంగా అక్కడక్కడ మార్పులూ కూర్పులూ చెయ్యవచ్చునన్నారు-"గృహప్రవేశం' తో సినిమా పర్శ్వ గృహంలో విజయప్రవేశం చేసిన ఎల్. వి.

తమిళచిత్రం ఒకగాడిలో పడ్డాక హింది బండిని కదిలిస్తామన్నారు.

ఇందుకోటాకి "ఆలం ఆరా"లో ఎక్స్‌ట్రా పాత్రధరించి, "స్త్రీ"అనే హింది చిత్రానికి ఛాయాగ్రహణ దర్శకత్వం వహించి, "శారద", "ఛోటిబహెన్" వంటి జూబ్లీ హిందీచిత్రాలను డైరెక్టు చేసిన శ్రీ అక్కినేని లక్ష్మీ వరప్రసాదరావు నటులనుబట్టి పాత్రలను కాక పాత్రలనుబట్టి నటులను సృష్టించాలనే పట్టుదలతో ప్రయోగిస్తున్నారు.

—బొమ్మకంటిసుబ్బారావు

21-వ నుడికట్టుకు జవాబులు

	క	ట	కం		ల	త్తు	క	
	పి		టె		వం		మ	
క	ల						లం	క
[illegible]		నా	మం		ఫ	ష్టు		ప్ప
[illegible]			జీ		లా			దా
[illegible]	త		ర	స	న		పా	ళ్లు
	టం	రా		రి		కా	శి	
క		కా	రా	గా	ర	ము		పా
రూ	ప	సి				డు	ము	వు

ఉత్తరాలు

(2-వ పేజీ తరువాయి)

వాదాలు.

"రాంబాబు న్యూఢిల్లీ.

"తెలుగువెలుగులు" శీర్షికలో ఒక్క రాజకీయ ప్రముఖులనుగూర్చే ఎప్పుడూ వ్రాస్తారని నేననుకుంటున్నాను. 'పత్రిక' కొనగానే "తెలుగువెలుగు"లో కొత్తవెలుగు కనిపించింది. ప్రముఖ సినీనటుడు శ్రీ చిత్తూరు నాగయ్యగారి బొమ్మచూచి నేనెంతో ఆనందించాను. వీరినిగురించి వ్రాసినవ్యాసం కంటె వీరి 'కార్టూను' నను బాగా ఆకర్షించింది.

వి. ఆర్. శేఖర్, చేబ్రోలు.

* * *

'తెలుగు వెలుగు' శీర్షిక పేజీలో చిత్తూరు నాగయ్యగారికి చోటు 'ఇరుకు' అవుతుందని ఇంతకుముందు అభిప్రాయపడ్డాను. నాగయ్యగారిని గురించి చక్కగా వ్రాశారు. మీకు నా ధన్యవాదాలు.

చక్రవర్తి పి. యస్. వేణుగోపాల్,
అనంతపురం.

న్యూఢిల్లీ లేఖ

6-8-60 ఆంధ్రపత్రికలో స్వర్గీయ కె శీనివాసార్పి శ్రీ శ్రీకృష్ణ వ్రాసినవాక్యాలు చాల గర్వించతగినవిగా ఉన్నవి. శక్తియున్న ఏ మానవుడు ఆయన దేశమును మరువలేడు. సర్దార్జీ నిష్కళంక దేశభక్తుకు స్మారక చిహ్నములు లేకపోవుగాక. శ్రీకృష్ణ అన్నట్లు "ఈ దేశచరిత్రపై ఆయన వేసిన ముద్రకు ఏ స్మారక చిహ్నము అక్కరలేదు. ఆయనచేసిన పనే ఆయనస్మారక చిహ్నం" అనుమాటలే సర్దార్జీకి మహోన్నతమైన స్మారక చిహ్నములు.

మం॥ మురళీకృష్ణ, టి. బి. జాము.

రాబిన్‌హుడ్

"మీరు ప్రచురిస్తున్న 'రాబిన్‌హుడ్' సీరియల్ చాలా బాగుంది. ప్రతివారము పత్రికకోసము ఎదురుచూస్తున్నాము.

ఎ. విజయకుమార్ కరుణాకర్, ఏలూరు.

ఆంధ్ర సచిత్రవారపత్రికలో ప్రచురింపబడుచున్న సీరియల్ కథ "రాబిన్‌హుడ్" చాల బాగుంది. సులభశైలిలో కథ చదివినంతసేపు మేను మైమరచునట్లు రసవంతముగా వ్రాశారు. "రాబిన్‌హుడ్" కథను ఆంధ్రపత్రికద్వారా పరిచయము చేసినందులకు పత్రికకు, రచయితకు నా ధన్యవాదములు.

కొనకళ్ళ రామారావు, చింతలపూడి.

ఏరాయైతేనేం

16-8-60 పత్రిక రాగానే "రాజధాని కబుర్లు" తీసిచూసా. మా స్వగ్రామం "తాడేపల్లి?" అనేపేరు సాక్షాత్కరించింది. ఏమిటాని చూ స్తినిగదా! ఇంకేముంది?.. అనుకున్నంత పనీచేసారు. ఎప్పుడో అప్పుడు మా "అభాగ్యవంతమైన" ప్రస్తావన తెస్తారని మా స్నేహితులము ప్రస్తావించుకున్నాం... ఇప్పటికి సుమారు సంవత్సరమునుండీ పని ఏమీ జరుగటంలేదు. స్తంభాలు మాత్రము లేచాయి.

ప్రాంతీయమంత్రులున్నారేగానిఇలాంటి అభాగ్యపురంతెనలు వారి దృక్పథంలోకి ఎలావస్తాయి చెప్పండి....

చామర్తి సుబ్రహ్మణ్యం, అలమూరు.

అన్వేషణ

సుమారు కొన్నిమాసములనుండి సీరియల్‌గా ప్రచురింపబడుతూ 28-8-60 సంచికలో సమాప్తమయిన "అన్వేషణ" పాఠకులకు పూర్తిసంతోషము నిచ్చింది. ఇటువంటి కథలు ఆంధ్రభాషలో చాల అరుదు. ఈనవల ప్రచురణకు తోడ్పడిన సంపాదకులకును, ఇటువంటి ఉత్తమ నవలను రచించిన పోతుకూచి సాంబశివరావుగారికి నా ధన్యవాదములు.

వి. రామకృష్ణన్, చిత్తూరు.

ఉత్తరాలు

మీ వారపత్రికలో అన్నిటికంటే, ఉత్తరాల శీర్షిక మమ్మల్నిందరినీ చాలా ఆకర్షిస్తోంది. బహుజనుల అభిప్రాయాలు చదివి ఆనందపడుతున్నాం. ఇదికాక, రసభరితమైన కథలతో వారవారం వెలిగిపోతోంది. స్త్రీలకు వనితాలోకంద్వారా తెలియని ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి. ప్రతి ఆంధ్ర స్త్రీ, పురుషులకు పరిపూర్ణానందాన్నిస్తూ వరవాం ఉత్తేజపరుస్తున్న మీ సచిత్ర వారపత్రికకు జోహార్లు. కార్టూన్ పోటీ ఫలితాలు ఏమీ బాగాలేవు.

శాస్త్రరాచార్యుల సుబ్రహ్మణ్యం, హోసపేట

వనితాలోకం

శ్రీమతి శాంతిశ్రీ శ్రీమతిగారు వ్రాసిన "కనుపాపల్లా సాకితే కలకల్లాడే పాపలు" అన్న వ్యాసం చాలా బాగుంది. చాలమంది తమపిల్లలను గారాము చెయ్యడంవల్ల వాళ్లకు మారాము అలవాటవుతుంది. మరీ ముద్దుగా చూస్తే ముద్దులొలొకరన్న సంగతి మనకు తెలిసిందే. "గారాము గజ్జెలకేడిస్తే, విత్త నుద్దులకేడ్చే"స్థితి రానివ్వకుండా మొదట్లోనే పిల్లల్ని సరియైన మార్గంలో నడిపిస్తే తరువాత భారమైన ఈ భారతదేశాన్ని మోయ్యడానికి 'సెంటర్ పోల్'లా కాకపోయినా 'సైడ్ పోల్స్'లాగైనా పనిచేస్తారు.

కొప్పుల హేమాద్రి, గొల్లప్రోలు.

పెద్దలున్నారు జాగ్రత్త!

28-8-60 ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన "సరళ సలహా" చక్కగా నున్నది. "అవివాహితులైన యువతీ యువకులకు అమూల్యమైన సలహా". తప్పక పాటించదగినదే నుంచిది. కాని పెద్దలున్నారు! వారుకూడ దాని ప్రాధాన్యతను గుర్తిస్తారని తలంచుచున్నాను.

మునర్ల కృష్ణ, బెజవాడ.

గళ్ళనుకట్టు

ఈ క్రింద ఇచ్చిన ఆధారాలు చదివి, బ్రాకెట్ లో ఇచ్చిన సంఖ్యలనుబట్టి అన్ని అక్షరాలున్న సరైన మాటను ఒక కాగితంపై వ్రాసుకోండి. తరవాత బ్రాకెట్లో ఇచ్చిన ఆయా సంఖ్యలున్న గడులలో ఆ మాటలోని అక్షరాలు వేయండి. ఈ విధంగా అన్ని గడులు పూర్తిచేస్తే విరాటపర్వంలో అర్జునుడు ఉత్తరునితో సంభాషించినప్పటి ఒకవాక్యం వస్తుంది.

	1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30	
31	32	33	34	35	36	37	38
39	40	41	42	43	44	45	46
47	48	49	50	51	52	53	54
55	56	57	58	59	60	61	

ఆధారాలు

1 గొల్లభామ (42, 24 8)

2. కదురు (1, 47 48)

3. పుచ్చకాయకి ముందు ఉంటుందా? (11, 14)

4. ఇతిహాస ప్రసిద్ధమైన విల్లు (15, 8, 16, 34)

5. జతని క్రమంగా వాడుకోగా (46, 26)

6. నువ్వు వినయంగా చెప్పినా చెవిలో వదేసుకోను! (18, 59, 21)

7. పరాక్రమంలో కష్టం ఉండదా! (50, 32)

8. కాలుని హస్తంగా మార్చండి చూద్దాం! (28 2)

9. రెండక్షరాల పువ్వు ఎటుతిప్పినా ఒకటే (10, 58)

10. అడవిలోని జంతు (37, 6, 19, 57, 52)

11. తన కొసకుని లేదు! (60 39, 27)

12 గంగ నదికింకొక పేరు (36, 17, 22, 29)

13 గడకు కుదిరే పాటివాడు (9, 12)

14 సరికొత్త దురద (45, 40)

15 భుజించనని మరొక విధంగా వ్రాయాలి. (43, 28, 49 56)

16 వాల్గి ఉడికారమిచ్చి ఒళ్లు విరుచు అనచ్చు (4, 20)

17. రాక్షసుడే గాని కొంత దానగుణము వాడు (38 53 5 61)

18 నైఋతి వైపు గమనములో వేదాంతం (44, 55 51, 18)

19 ప్రహసనము నాట్యశాస్త్రంలో ఉత్సాహము (31, 33 54)

20. అడివాసలో నింద (41, 16)

21. కవిత్రయంలో ఒకరు (25, 7, 30)

మల్లెతోట

(40-వ పేజీ తరువాయి)

రేయి వడ్డన వేళ ప్రియురాలి చాకేక్కు
వైని ముద్దులు కుల్కు బంతి యగుచు
ఉరము విశామధుర సంభ్రాంతి గంధ
గృహీత
ప్రేయసీ ధమ్మిల్ల మృదువులగుచు
మగువాటి పొద్దున ముందువాలో నిద్ర
లేతములై యిల్లు పాలింపగుచు
మగలు రెండుజాముల వేళ మందపాత్ర
వాగ్వైపే కలియాడు పూబంతులగుచు
నిఋతిదిగ్వాయు పతి వసంత ఋతు
శోభ
లీను మాలాంధ్రుడు మల్లెపూలెపుడు మెసగ"

అది మల్లెపూల జాతకం. అంతే కాదు.

"అది ప్రీమాధుర్యనధి శరస్సునాంశుభా
స్వప్నసోపార విలాసమ్ములగుచు
కవ బంధ విచిత్రకేళీ ప్రశస్తి
వాంకలా పూర్ణోదయమ్ములగుచు
కృష్ణపదాగ్రధి కి సుగృహీతా ముక్త
మాల్యదాత్త ప్రౌఢ మధువులగుచు
అని తిరలక్ష్మి వర్ణాతి శయ్యా హేతు
వై పాండురంగ మహాత్ములగుచు
దీనదవములు మెఱుగులు దిద్దుకొన్న
ప్రియులు ప్రియులు కూడి మను చరిత
లగుచు
తెలుగు రసిక లోకముల కందిచ్చె వసువు
లత్తుకొని మల్లెపూల్ క్రొత్త క్రొత్త
రుచులు."

ఈ క్రొత్త క్రొత్త రుచులు చవిచూస్తూ జీవితంలో మధుర మధు మానుభూతులు పొందుతూ, అనుభవం పైన పేరాసతో, రసపిపాసిగా, రసికుడుగా, చివరకు రసజ్ఞుడుగా కవిగా మారి, 'కవిః కాలస్య కారణం' అనిపిస్తున్నాడు తెలుగువాడు. ఆ మల్లెపూలే తెలుగు వాల మనస్సులో మల్లెలు.

మనసు మల్లెలు. తెలుగు నేల వనమల్లెతోట. మల్లెపూవు తెలుగు పూవు!! ★

కలికి-అలుక

(43-వ పేజీ తరువాయి)


దానితో ఆవిడగారు నిష్ఠగా మారుతు శ్యామాగారికి అలుకపాన్పు స్వీకరిం పాపం! మరి నాగరికి కాని నీవంతి పని! కృతిమించితే రాగంకా! స్త్రీ జ్ఞానిగా మసలుకోవాలిగాని, మనస్సులో ఇంకొంచం మరో రాగం! కృష్ణుడు మగవారు మంచివారైనా పోటం వద్దు అప్పుడు కలకమే ప్రా

ఎదైనా పురుషులు గ్రహించేటు చక అలిగి సున్నితంగా వారిని ఆకర్షించి ప్రేమను పొందటంలోనే వుంది. పురుషులకు మొత్తని తనంలోని కరుకుపా ఎంత అవసరమో స్త్రీకి సుకోమలత్వం కేతృత్వం అంత అవసరం. స్త్రీకి పోను కోగా అలుక సాయకం అవుత కాని సరళ వలపా ప్రకారం "మితం" "మతం" కావాలి.

Printed and Published for NageswaraRao Estates Private) Ltd,. by S. Radha Krishna at
The Andhra Patrika Press 6 & 7. Thambu Chetty Street, Madras-1, Editor S. Sambhu Prasad.

తిరిగి ఆశ్చర్యముగా పూర్తి స్వస్థత చేకూరుతుంది!





పిల్ ఫర్ - ప్రూఫ్ మూతతోను. క్రొత్త ఎఱ్ఱ లేబిల్ తోను యిప్పుడు సరఫరా చేయబడు చున్నది.

ఇప్పుడు వాడుకలో లేని ఎఱ్ఱరాపర్

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచ
ములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు
అందరూ కూడా ఆరోగ్యము నిచ్చుటలో సాటిలేనిదని
పేరొందుటచే విడువక వాడుచున్నారు.
వాటర్ బరీస్ కాంపౌండ్‌లో ముఖ్యమైన పోషక
పదార్థములు కలసియుండుటచే సౌఖ్యప్రదమగు
జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవస
రమైన అదనపు శక్తిని చేకూర్చును
వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశ
ములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును.
వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు
దీనిని సిఫారసు చేయుచున్నారు.

ఆరోగ్యమునకు హితమైన

వాటర్ బరీస్ కాంపౌండ్

వాడుడు

Regd No. M. 4479 Andhra Patrika Illustrated Weekly.